سَيَقُوْلُ السُّفَهَآءُ مِنَ النَّاسِ مَا وَلّٰىهُمْ عَنْ قِبْلَتِهِمُ الَّتِىْ كَانُوْا عَلَيْهَا ؕ قُلْ لِّلّٰهِ الْمَشْرِقُ وَالْمَغْرِبُ ؕ يَهْدِىْ مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿142﴾

(142) మూర్ఖులు ఇలా అంటారు : "పూర్వం ఏ ఖిబ్లా వైపునకు తిరిగి వారు నమాజు చేసేవారో, దాని నుండి ఇంత అకస్మాత్తుగా మరలటానికి కారణం?" ఓ ప్రవక్తా! వారితో ఇలా అను : "తూర్పు పడమరలు అన్నీ అల్లాహ్‌వే. అల్లాహ్ తాను కోరిన వారికి రుజుమార్గం చూపుతాడు."

وَكَذٰلِكَ جَعَلْنٰكُمْ اُمَّةً وَّسَطًا لِّتَكُوْنُوْا شُهَدَآءَ عَلَى النَّاسِ وَيَكُوْنَ الرَّسُوْلُ عَلَيْكُمْ شَهِيْدًا ؕ وَمَا جَعَلْنَا الْقِبْلَةَ الَّتِىْ كُنْتَ عَلَيْهَآ اِلَّا لِنَعْلَمَ مَنْ يَّتَّبِعُ الرَّسُوْلَ مِمَّنْ يَّنْقَلِبُ عَلٰى عَقِبَيْهِ ؕ وَاِنْ كَانَتْ لَكَبِيْرَةً اِلَّا عَلَى الَّذِيْنَ هَدَى اللّٰهُ ؕ وَمَا كَانَ اللّٰهُ لِيُضِيْعَ اِيْمَانَكُمْ ؕ اِنَّ اللّٰهَ بِالنَّاسِ لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿143﴾

(143) ఈ విధంగా మేము మిమ్మల్ని ఒక "న్యాయశీల సమాజం"గా చేసాము. ఇకపై మీరు సమస్త మానవాళిపై సాక్షులుగా ఉంటారు. ప్రవక్త మీపై సాక్షిగా ఉంటాడు. ఎవరు ప్రవక్తను అనుసరిస్తారో, ఎవరు వెనుతిరిగి పోతారో పరీక్షించాలనే మేము పూర్వం మీరు మీ ముఖాన్ని ఏ దిక్కు వైపునకు తిప్పేవారో ఆ దిక్కునే మీ ఖిబ్లాగా నిర్ణయించాము. ఇది నిజంగా ఎంతో కఠినమైన విషయం! కాని అల్లాహ్ సన్మార్గ భాగ్యం కలుగజేసిన వారికి ఇది ఏమాత్రం కష్టతరం కాలేదు. ఈ మీ విశ్వాసాన్ని అల్లాహ్ ఏమాత్రం వృధా కానివ్వడు. నిశ్చయంగా మానవుల పట్ల అల్లాహ్ ఎంతో కరుణ, వాత్సల్యం కలిగి ఉన్నాడు.

قَدْ نَرٰى تَقَلُّبَ وَجْهِكَ فِى السَّمَآءِ ۚ فَلَنُوَلِّيَنَّكَ قِبْلَةً تَرْضٰىهَا ۖ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ؕ وَحَيْثُ مَا كُنْتُمْ فَوَلُّوْا وُجُوْهَكُمْ شَطْرَهٗ ؕ وَاِنَّ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ لَيَعْلَمُوْنَ اَنَّهُ الْحَقُّ مِنْ رَّبِّهِمْ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿144﴾

(144) ప్రవక్తా! నీవు మాటిమాటికీ నీ ముఖాన్ని ఆకాశం వైపునకు ఎత్తటం మేము గమనిస్తూనే ఉన్నాము. నీకు అత్యంత ప్రీతికరమైన ఖిబ్లా వైపునకే ఇప్పుడు మేము నిన్ను త్రిప్పుతున్నాము. కాబట్టి వెంటనే నీ ముఖాన్ని మస్జిదె హరామ్ వైపునకు త్రిప్పు. ఇకపై మీరెక్కడున్నా సరే, ముఖాన్ని ఆ వైపునకు పెట్టి నమాజు చదవండి. వారి ప్రభువే ఈ ఆదేశం ఇచ్చాడనీ, అది సత్యం అనీ గ్రంథ ప్రజలకు బాగా తెలుసు. వారు ఏమి చేస్తున్నారో అల్లాహ్ దానిని గమనించకుండా ఉండటం లేదు.

وَلَىِٕنْ اَتَيْتَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ بِكُلِّ اٰيَةٍ مَّا
تَبِعُوْا قِبْلَتَكَ ۚ وَمَآ اَنْتَ بِتَابِعٍ قِبْلَتَهُمْ ۚ وَمَا
بَعْضُهُمْ بِتَابِعٍ قِبْلَةَ بَعْضٍ ؕ وَلَىِٕنِ اتَّبَعْتَ
اَهْوَآءَهُمْ مِّنْۢ بَعْدِ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ اِنَّكَ اِذًا
لَّمِنَ الظّٰلِمِيْنَ ﴿142﴾

(145) గ్రంథ ప్రజలకు నీవు ఏ ఆధారం చూపినా, వారు నీ ఖిబ్లాను అనుసరించడం జరగదు. వారి ఖిబ్లాను అనుసరించడం నీకూ సాధ్యపడదు. వారిలోని ఏ వర్గం వారు కూడా మరొకరి ఖిబ్లాను అనుసరించటానికి సిద్ధంగా లేరు. నీవు ఈ జ్ఞానం పొందిన తరువాత కూడా, ఒకవేళ నీవు వారి కోరికలను అనుసరిస్తే, నిశ్చయంగా దుర్మార్గులలో చేరిపోతావు.

اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَعْرِفُوْنَهٗ كَمَا يَعْرِفُوْنَ
اَبْنَآءَهُمْ ؕ وَاِنَّ فَرِيْقًا مِّنْهُمْ لَيَكْتُمُوْنَ الْحَقَّ
وَهُمْ يَعْلَمُوْنَ ﴿143﴾

(146) మేము ఎవరికి గ్రంథం ప్రసాదించామో వారు తమ సంతానాన్ని ఏ విధంగా గుర్తిస్తారో అదేవిధంగా (ఖిబ్లాగా నిర్ణయింపబడిన) ఈ స్థానాన్ని గుర్తిస్తారు. కాని వారిలోని ఒక వర్గం బుద్ధిపూర్వకంగా సత్యాన్ని కప్పిపుచ్చుతోంది.

اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ﴿144﴾

(147) నిస్సందేహంగా ఇది మీ ప్రభువు నుండి వచ్చిన సత్యం. కనుక దీని విషయంలో మీరు ఏమాత్రం సందేహంలో పడకండి.

మహాప్రవక్త (స) మక్కా నుండి హిజ్రత్ చేసి వచ్చిన తరువాత మొదట్లో 16 లేదా 17 నెలల వరకు బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజ్ చేసేవారు. అయితే మహాప్రవక్త మనసులో మాత్రం కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజ్ చేయాలనే కోరిక ఉండేది. ఎందుకంటే ఇది ఇబ్రాహీమ్ (అ) గారి ఖిబ్లాగా ఉండింది. దీని గురించి మహాప్రవక్త (స) దుఆ కూడా చేస్తుండేవారు. అనేకసార్లు ఆకాశం వైపు దృష్టి మరల్చేవారు. చివరికి అల్లాహ్తఆలా ఖిబ్లాని మార్చే ఆదేశాన్ని అవతరింపజేసాడు. అంటే ఇప్పుడు ముస్లింలందరూ కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజు చేసుకొమ్మని అనుమతి ఇచ్చాడు.

అల్లాహ్ ఆజ్ఞాపాలన చేయటం విశ్వాసి యొక్క కర్తవ్యం. ఎందుకంటే మనమంతా అల్లాహ్ దాసులం. ప్రభువు ఆజ్ఞను పాలించటమే దాసుల కర్తవ్యం. ఒక మస్జిద్లో ముస్లిములు బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజు చేస్తూ రుకూ స్థితిలో ఉన్నారు.

ఇంతలో ఖిబ్లా మార్చినట్లు ఆదేశం అందింది. వెంటనే ముస్లిములు కాబతుల్లాహ్ వైపు తిరిగారు. తమ ముఖాన్ని కాబతుల్లాహ్ వైపు త్రిప్పుకున్నారు. అందువల్ల అ మస్జిద్కి "మస్జిదె ఖిబ్లతైన్" (రెండు ఖిబ్లాల మస్జిద్) అంటారు. అంటే ఇందులో ఒక నమాజు రెండు ఖిబ్లాల వైపు తిరిగి చేయబడింది. ఇంకా ఇలాంటి సంఘటనే మస్జిదె ఖుబాలో కూడా జరిగింది. ఈ ఆయతుల్లో "సిరాతె ముస్తఖీమ్" గురించి ప్రస్తావించబడింది. ఖిబ్లాలు రెండు ఉండేవి. ఒకటి : బైతుల్ మఖ్దిస్, రెండు : కాబతుల్లాహ్. మొదటి ఖిబ్లాని రద్దుచేసి కాబతుల్లాహ్ని ఖిబ్లాగా మార్చారు. దీనిద్వారా తెలిసిందేమిటంటే ఒక జాతికి ఒక ప్రధాన కేంద్రం ఉండాలి. దీనిద్వారానే ఆ జాతి దృఢంగా శక్తిమంతంగా తయారవుతుంది. ముస్లిమ్ జాతికి అనేకమంది నాయకుల కన్నా ఒకే ఒక్క నాయకుడు

| | |
|---|---|
| (148) ప్రతి ఒక్కరికి ఒక దిక్కు ఉన్నది. దాని వైపునకు అతడు తిరుగుతాడు. కనుక మీరు మంచి పనులలో మిన్నగా ఉండటానికి ప్రయత్నించండి. మీరంతా ఎక్కడున్నాసరే అల్లాహ్ మిమ్మల్ని సమీకరిస్తాడు. ఆయన శక్తికి అతీతమైనది ఏదీ లేదు. | وَلِكُلٍّ وِّجْهَةٌ هُوَ مُوَلِّيهَا فَاسْتَبِقُوا الْخَيْرٰتِ ۗ اَيْنَ مَا تَكُوْنُوْا يَاْتِ بِكُمُ اللّٰهُ جَمِيْعًا ۭ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿148﴾ |
| (149) మీరు ఎటు ప్రయాణం చేసినా, మీ ముఖాన్ని (నమాజు సమయంలో), మస్‌జిదె హరామ్ వైపునకు త్రిప్పండి. ఎందుకంటే ఇది మీ ప్రభువు చేసిన న్యాయమైన నిర్ణయం. మీ కార్యాల పట్ల అల్లాహ్ అజాగ్రత్తగా లేడు. | وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ۭ وَاِنَّهٗ لَلْحَقُّ مِنْ رَّبِّكَ ۭ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿149﴾ |
| (150) మీరు ఎటు ప్రయాణం చేసినా, మీ ముఖాన్ని మస్‌జిదె హరామ్ వైపునకే త్రిప్పండి. మీరు ఎక్కడున్నాసరే, దాని వైపునకే తిరిగి నమాజ్ చెయ్యండి. దీనివల్ల మీకు వ్యతిరేకంగా వాదించటానికి ప్రజలకు అవకాశం లభించదు. కాని వారిలో దుర్మార్గులైన వారి నోరు ఎట్టి పరిస్థితులలోనూ ఊరుకోదు. అందుకని వారికి భయపడకండి. నాకు భయపడండి. ఇంకా నేను మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేస్తాను. మీరు నా ఈ ఆజ్ఞాపాలన ద్వారా సాఫల్య మార్గం పొందే అవకాశం ఉంది. | وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ۭ وَحَيْثُ مَا كُنْتُمْ فَوَلُّوْا وُجُوْهَكُمْ شَطْرَهٗ ۙ لِئَلَّا يَكُوْنَ لِلنَّاسِ عَلَيْكُمْ حُجَّةٌ ۤ ۙ اِلَّا الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ ۤ فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِيْ ۤ وَلِاُتِمَّ نِعْمَتِيْ عَلَيْكُمْ وَلَعَلَّكُمْ تَهْتَدُوْنَ ﴿150﴾ |

కావాలి. అనేక జమాఅత్‌లుగా విడిపోవటం కంటే ఒకే జమాఅత్‌గా ఉండటం చాలా అవసరం. ఒకే జీవన సంవిధానం ఉండాలి. అది కేవలం ఖుర్‌ఆన్ మరియు హదీస్ విధానం మాత్రమే అయి ఉండాలి.

ముస్లిములు గొప్ప శక్తిమంతమైన జాతిగా మారాలనుకుంటే ముస్లిములంతా కలసి ఒక వ్యక్తిని తమ నాయకునిగా ఎన్నుకోవాలి. సిరాతె ముస్తఖీమ్ అంటే జాతి మొత్తం ఒకే త్రాటిపైకి రావటం. ఈనాడు ముస్లిములు వెనుకబడిన జాతిగా, బలహీనులై ఉన్నారు. ఎందుకంటే వారికి కేంద్రం లేదు. ఏ ఒక్క నాయకుడి అనుసరణలో కూడా వారు లేరు. వారికి ఒక విధానం గాని, ఒక చట్టం గాని లేదు.

**వివరణ :**

వెనుకటి ఆయత్‌లలో కాబతుల్లాహ్‌ని ఖిబ్లాగా మార్చటంపై అభ్యంతరాలు తెలిపేవారిని అజ్ఞానులుగా, అవివేకులుగా పేర్కొనటం జరిగింది. మరియు ఈ ఆయతుల్లో గ్రంథం కలవారు ప్రత్యేకించి యూదులు అనుమానం, సందేహం వల్ల ఈ (ఖిబ్లా) గురించి వ్యతిరేకించటం లేదని, ఇంకా ఏ ఇతర ఆధారాలు, సాక్ష్యాలు లేవని కాబతుల్లాహ్‌ని

كَمَآ اَرۡسَلۡنَا فِيۡكُمۡ رَسُوۡلًا مِّنۡكُمۡ يَتۡلُوۡا عَلَيۡكُمۡ
اٰيٰتِنَا وَيُزَكِّيۡكُمۡ وَيُعَلِّمُكُمُ الۡكِتٰبَ وَالۡحِكۡمَةَ
وَيُعَلِّمُكُمۡ مَّا لَمۡ تَكُوۡنُوۡا تَعۡلَمُوۡنَ ؕ﴿151﴾

(151) ఆ ప్రకారంగానే మేము మీలో ఒకరిని ప్రవక్తగా మీ మధ్యకు పంపాము. అతను మీకు మా వాక్యాలను వినిపిస్తాడు. మీ జీవితాలను తీర్చిదిద్దుతాడు. మీకు గ్రంథాన్నీ, దివ్య జ్ఞానాన్నీ బోధిస్తాడు. మీకు తెలియని ఎన్నో విషయాలు నేర్పుతాడు.

فَاذۡكُرُوۡنِىۡٓ اَذۡكُرۡكُمۡ وَاشۡكُرُوۡا لِىۡ
وَلَا تَكۡفُرُوۡنِ ع﴿152﴾ ع 18 5 2

(152) కనుక మీరు నన్ను స్మరించండి. నేను మిమ్మల్ని గుర్తుంచుకుంటాను. నాకు కృతజ్ఞతలు తెలుపండి, కృతఘ్నులు కాకండి.

يٰٓاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اسۡتَعِيۡنُوۡا بِالصَّبۡرِ وَالصَّلٰوةِ ؕ
اِنَّ اللّٰهَ مَعَ الصّٰبِرِيۡنَ ﴿153﴾

(153) విశ్వాసులారా! సహనం ద్వారా, నమాజు ద్వారా సహాయం అర్థించండి. నిస్సందేహంగా సహనం కలవారికి అల్లాహ్ తోడుగా ఉంటాడు.

وَلَا تَقُوۡلُوۡا لِمَنۡ يُّقۡتَلُ فِىۡ سَبِيۡلِ اللّٰهِ اَمۡوَاتٌ ؕ بَلۡ
اَحۡيَآءٌ وَّلٰـكِنۡ لَّا تَشۡعُرُوۡنَ ﴿154﴾

(154) అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని 'మృతులు' అని అనకండి. వాస్తవానికి వారు సజీవులు. కానీ మీరు గ్రహించలేరు.

وَلَنَبۡلُوَنَّكُمۡ بِشَىۡءٍ مِّنَ الۡخَـوۡفِ وَالۡجُـوۡعِ وَنَقۡصٍ
مِّنَ الۡاَمۡوَالِ وَالۡاَنۡفُسِ وَالثَّمَرٰتِؕ وَبَشِّرِ
الصّٰبِرِيۡنَۙ ﴿155﴾

(155) భయాందోళనలకు, ఆకలిదప్పికలకు, ధన, ప్రాణ, ఆహారాల నష్టానికి గురిచేసి మేము మిమ్మల్ని తప్పకుండా పరీక్షిస్తాము. (ఓ ప్రవక్తా!) ఓర్పు వహించేవారికి శుభవార్త తెలుపు.

వ్యతిరేకించటం లేదని కేవలం వాళ్ళు పక్షపాతం, ఈర్ష్య, శత్రుత్వం వల్ల కాబతుల్లాహ్‌ని ఖిబ్లాగా స్వీకరించటం లేదని పేర్కొనబడింది.

తౌరాత్ మరియు ఇంజీల్‌లలో ముహమ్మద్ చివరి ప్రవక్త అవుతారని మరియు వారి ఖిబ్లా కాబతుల్లాహ్ అవుతుందని వివరంగా వ్రాయబడి ఉంది. ప్రవక్తలందరి ఖిబ్లా కాబతుల్లాహ్ అవుతుందని వివరంగా వ్రాయబడి ఉంది. ప్రవక్తలందరి ఖిబ్లా మొదట్నుంచి కాబతుల్లాహ్‌యే ఉండేది. అయితే బైతుల్ మఖ్దిస్‌ని సులైమాన్ (అ) నిర్మించారు. అప్పటి నుండి దాన్ని ఖిబ్లాగా ఎన్నుకోవటం జరిగింది. రసూలుల్లాహ్ కాలంలో అల్లాహ్‌తఆలా మరల కాబతుల్లాహ్‌ని ఖిబ్లాగా విధించాడు. అందువల్ల ప్రపంచంలో విశ్వాసులందరూ నమాజు సమయంలో కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజు చేయాలి. విశ్వాసులు దైవభీతితో అల్లాహ్ ఆజ్ఞాపాలన చేస్తారు. అల్లాహ్ ఆజ్ఞల్ని ధిక్కరించేవారు విశ్వాసులు కాలేరు. యూదుల విద్వాంసులు సత్యాన్ని కప్పిపుచ్చేవారు. మన ప్రవక్త గురించి సవివరంగా – "ముహమ్మద్" చివరి ప్రవక్త అవుతారని, కాబతుల్లాహ్ ఆయన ఖిబ్లాగా ఉంటుందని చెప్పబడింది. ఒక తండ్రి, తన పిల్లల్ని ఎలా గుర్తుపడతాడో అలాగే ఈ విషయం వారికి తెలుసు.

| | |
|---|---|
| (156) ఈ పరిస్థితులలో మనఃస్థైర్యంతో ఉండేవారు, కష్టకాలం దాపురించినప్పుడు "మేమంతా అల్లాహ్‌కే చెందినవారము, అల్లాహ్ వైపునకే మరలిపోవలసిన వారము" అని అనే | الَّذِيْنَ اِذَآ اَصَابَتْهُمْ مُّصِيْبَةٌ ۙ قَالُوْٓا اِنَّا لِلّٰهِ وَاِنَّآ اِلَيْهِ رٰجِعُوْنَ ۭ ﴿156﴾ |
| (157) వారిపై వారి ప్రభువు తన అపూర్వ అనుగ్రహాలను కురిపిస్తాడు. ఆయన కారుణ్య ఛాయలు వారికి ఆశ్రయమిస్తాయి. వారే రుజు మార్గగాములు. | اُولٰۗىِٕكَ عَلَيْهِمْ صَلَوٰتٌ مِّنْ رَّبِّهِمْ وَرَحْمَةٌ ۣ وَاُولٰۗىِٕكَ هُمُ الْمُهْتَدُوْنَ ﴿157﴾ |
| (158) సఫా, మర్వాలు అల్లాహ్ యొక్క చిహ్నాల లోనివి. కనుక కాబా గృహానికి హజ్ కొరకు లేక ఉమ్‌రహ్ కొరకు పోయేవారు ఈ రెండు కొండల మధ్య ప్రదక్షిణ చేస్తే అది ఎంతమాత్రం దోషం కాదు. స్వచ్ఛందంగా, హృదయపూర్వకంగా ఎవరైనా ఏదైనా సత్కార్యం చేస్తే అది అల్లాహ్‌కు తెలుస్తుంది. ఆయన తప్పకుండా దానిని ఆదరిస్తాడు. | اِنَّ الصَّفَا وَالْمَرْوَةَ مِنْ شَعَاۗىِٕرِ اللّٰهِ ۚ فَمَنْ حَجَّ الْبَيْتَ اَوِ اعْتَمَرَ فَلَا جُنَاحَ عَلَيْهِ اَنْ يَّطَّوَّفَ بِهِمَا ۭ وَمَنْ تَطَوَّعَ خَيْرًا ۙ فَاِنَّ اللّٰهَ شَاكِرٌ عَلِيْمٌ ﴿158﴾ |
| (159) మేము అవతరింపజేసిన స్పష్టమైన జ్ఞాన బోధనలు, ధర్మోపదేశాలు వాస్తవానికి మానవులందరి మార్గదర్శకత్వం కోసం అని మేము గ్రంథంలో విశదం చేసిన తరువాత కూడా వాటిని దాచే వారిని అల్లాహ్ తప్పకుండా శపిస్తాడు. ఇంకా శపించేవారంతా వారిని శపిస్తారు. | اِنَّ الَّذِيْنَ يَكْتُمُوْنَ مَآ اَنْزَلْنَا مِنَ الْبَيِّنٰتِ وَالْهُدٰى مِنْۢ بَعْدِ مَا بَيَّنّٰهُ لِلنَّاسِ فِي الْكِتٰبِ ۙ اُولٰۗىِٕكَ يَلْعَنُهُمُ اللّٰهُ وَيَلْعَنُهُمُ اللّٰعِنُوْنَ ۙ ﴿159﴾ |
| (160) కాని ఎవరు పశ్చాత్తాపంతో తమ ఈ వైఖరిని మార్చుకుంటారో, తమ నడవడికను సంస్కరించు కుంటారో, ఇంకా గోప్యంగా ఉంచుతూ వచ్చిన దానిని ప్రకటిస్తారో, వారిని నేను అమితంగా మన్నించేవాణ్ణి, అధికంగా కరుణించేవాణ్ణి. | اِلَّا الَّذِيْنَ تَابُوْا وَاَصْلَحُوْا وَبَيَّنُوْا فَاُولٰۗىِٕكَ اَتُوْبُ عَلَيْهِمْ ۚ وَاَنَا التَّوَّابُ الرَّحِيْمُ ﴿160﴾ |

మదీనాలో 16 లేదా 17 నెలల వరకు ముస్లింలు బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజు చేసేవారు. అది చూసి యూదులు ముస్లింలు మనవారే అని అనుకున్నారు. ఎందుకంటే తమ ఖిబ్లా వైపు తిరిగి నమాజ్ చేస్తున్నారు. కాని ఎప్పుడైతే రసూలుల్లాహ్ అల్లాహ్ ఆజ్ఞ అయిన వెంటనే కాబతుల్లా వైపు తిరిగి నమాజు చదవసాగారో వెంటనే యూదులు శత్రువులైపోయారు. ఇటు మక్కావాసులు ముస్లింలు మక్కా వదలి మదీనా వెళ్లిపోయారని, బైతుల్ మఖ్దిస్

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَمَاتُوْا وَهُمْ كُفَّارٌ اُولٰٓئِكَ
عَلَيْهِمْ لَعْنَةُ اللّٰهِ وَالْمَلٰٓئِكَةِ وَالنَّاسِ
اَجْمَعِيْنَ ﴿161﴾
خٰلِدِيْنَ فِيْهَا ۚ لَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ
يُنْظَرُوْنَ ﴿162﴾
وَاِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ الرَّحْمٰنُ
الرَّحِيْمُ ﴿163﴾ ع 19 11 3
اِنَّ فِىْ خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاخْتِلَافِ الَّيْلِ
وَالنَّهَارِ وَالْفُلْكِ الَّتِىْ تَجْرِىْ فِى الْبَحْرِ بِمَا يَنْفَعُ
النَّاسَ وَمَآ اَنْزَلَ اللّٰهُ مِنَ السَّمَآءِ مِنْ مَّآءٍ
فَاَحْيَا بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا وَبَثَّ فِيْهَا مِنْ كُلِّ
دَآبَّةٍ ۪ وَّتَصْرِيْفِ الرِّيٰحِ وَالسَّحَابِ الْمُسَخَّرِ بَيْنَ
السَّمَآءِ وَالْاَرْضِ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ﴿164﴾

(161) అవిశ్వాస వైఖరిని అవలంబించి, అవిశ్వాసులుగానే మరణించిన వారిని అల్లాహ్, ఆయన దూతలు, ఇంకా మానవులందరూ శపిస్తారు.

(162) ఆ శాపగ్రస్త స్థితిలోనే వారు సదా ఉంటారు. వారి శిక్షను తగ్గించటం గానీ, వారికి మళ్ళీ ఏ వ్యవధీ ఇవ్వటం గానీ జరగదు.

(163) మీ అందరి ఆరాధ్య దైవం ఒక్కడే. ఆ కరుణామయుడు, ఆ కృపాశీలుడు తప్ప మరొక ఆరాధ్యుడు లేడు.

(164) (ఈ సత్యం గ్రహించడానికి ఏవైనా, చిహ్నాలు, ఆధారాలు అవసరం అయితే) వివేకం ఉన్నవారికి భూమ్యాకాశాల నిర్మాణంలో, రేయింబవళ్ళు ఒకదాని వెంట ఒకటి చేసే నిరంతరమైన పయనంలో, ప్రజాబాహుళ్యానికి ఉపయోగపడే వస్తువులు మోసుకుంటూ నదులలో, సముద్రాలలో సంచరించే ఓడలలో, ఆకాశం నుండి అల్లాహ్ కురిపించే వర్షపు నీటిలో తద్వారా ఆయన మాతృభూమికి ప్రాణం పోయటంలో, భువిలో వివిధ ప్రాణులను వర్థిల్లజేయటంలో, వాయువుల సంచారంలో, భూమ్యాకాశాల మధ్య అల్లాహ్ ఆదేశాలకు కట్టుబడి ఉన్న మేఘమాలికలలో అసంఖ్యాకమైన సూచనలు కానవస్తాయి.

వైపు తిరిగి నమాజు చేస్తున్నారని, వాళ్ళతో మనకేం పని అనే ఉద్దేశంతో శతృత్వాన్ని కొంతవరకు మరచిపోయారు. కాని ఎప్పుడైతే అవిశ్వాసులు కాబతుల్లా ముస్లింల ఖిబ్లా అయ్యిందని, ముస్లింలు కాబతుల్లాని తమ ఖిబ్లాగా నమ్ముతున్నారని విన్నారో ఏదో ఒక రోజు ముస్లింలు కాబతుల్లాని ఆక్రమించుకుంటారని ఇంకా విగ్రహాలను కాబా నుండి తొలగిస్తారని, ముస్లింలు శక్తిమంతులుగా మారే ముందే వారిని నాశనం చేయాలని నిశ్చయించుకున్నారు.

ఖిబ్లా మార్పిడి ఆదేశం వచ్చిన రెండు నెలల తరువాత "బదర్" యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో అల్లాహ్ ముస్లింలకు సహాయం చేసాడు.

ముస్లింలు అల్లాహ్ దయవలన ఈ యుద్ధంలో గెలిచారు. "జంగె బదర్"కి రెండు నెలల ముందే అల్లాహ్‌తఆలా ముస్లింలకు జరుగబోయే సంఘటనల గురించి, ముస్లింలకు రానున్న కష్టాల గురించి అవిశ్వాసులు ముస్లింలపై దాడి చేస్తారని, శతృవులు ముస్లిముల్ని బాయ్‌కాట్ చేస్తారని, ఆకలి దప్పుల పరిస్థితులు, నిరుద్యోగం వంటి సమస్యలు

ఏర్పడతాయని యుద్ధం సంభవిస్తే ధన, ప్రాణ నష్టం సంభవిస్తాయని తెలియజేశాడు. ఇలాంటి కష్ట పరిస్థితుల్లో ముస్లింలు ఏం చేయాలి? ఎలా ప్రవర్తించాలి? అనే దానికి అల్లాహ్ తఆలా ఇలాంటి పరిస్థితుల్లో సహనం వహించాలని, ఓర్పుతో కష్టాలను ఎదుర్కోవాలని అధికంగా నమాజ్‌లు (ఫరజ్, సున్నత్, నఫిల్ మరియు తహజ్జుద్‌లు) చేయాలని ఆదేశించాడు. సహనం, ఓర్పు ద్వారా కష్టాలను ఎదుర్కోవాలి. ఎందుకంటే కష్టాలు, ఆపదలు, పరీక్షలు ఇవన్నీ శక్తికి లోబడి మాత్రమే వస్తాయి. శక్తికి మించి అల్లాహ్ పరీక్షించడు. నమాజ్ ద్వారా అల్లాహ్ ప్రసన్నత, సహాయం లభిస్తుంది. వాటివల్ల మనము శత్రువుని ఓడించవచ్చు. ఈనాడు ముస్లింలపై అన్ని వైపుల నుంచి శతృవులు దాడి చేస్తున్నారు. ముస్లింల ధన, మాన, ప్రాణాలకు భద్రత లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ముస్లింలు సహనం, ఓర్పు మరియు నమాజుల ద్వారా కష్టాలను ఎదుర్కొంటే కష్టాలు దూరమవుతాయి. కాని ముస్లింలు సహనం, నమాజ్‌లను వదలి రోదించటం, తమ బాధలను వ్యక్తం చేయడంలో నిమగ్నులైపోయారు. ఇది సరైన పద్ధతి కాదు. దీనివల్ల ముస్లిముల సమస్యలు పరిష్కరించబడవు.

వెనుకటి ఆయతుల్లో ముస్లిములు అన్ని వైపుల నుంచి కష్టాల్లో ఇరుక్కున్నప్పుడు సహనం వహించాలని, అధికంగా నమాజ్ చేయాలని, ఇన్‌షా అల్లాహ్ కష్టాలన్నీ అల్లాహ్ దయవల్ల తొలగిపోతాయనీ వివరించబడింది. ఇంకా ఈ ఆయతుల్లో మన వద్ద ఖుర్ఆన్ రూపంలో ఉన్న అల్లాహ్ సందేశం మానవాళికంతటికి తెలియజేయాలనీ, ప్రపంచమంతా ఖుర్ఆన్ సందేశాన్ని తెలుసుకోవాలని బోధించబడింది. ఖుర్ఆన్ సందేశాన్ని కప్పిపుచ్చటం అంటే ప్రజలకు అందజెయ్యకపోవడం మహా పాపం. ఇది ఎంత పెద్ద పాపం అంటే ఇలాంటి వారికి అల్లాహ్ శాపం తగులుతుంది. ఇంకా అల్లాహ్ శాపం ఎవరికి తగులుతుందో వారు నరకంలో ప్రవేశింపబడతారు. అందువల్ల ఖుర్ఆన్ సందేశ ప్రచారం చేయడం తప్పనిసరి విధి. యూదులు, క్రైస్తవులు, బైబిల్ మరియు తౌరాత్‌ల సందేశాన్ని కప్పిపుచ్చారు. అందువల్లే వారికి అల్లాహ్ శాపం తగిలింది. ఖుర్ఆన్ గ్రంథంలో అల్లాహ్‌తఆలా బోధించిన వాటిని కప్పిపుచ్చడం ఎంత పెద్ద పాపం అంటే అల్లాహ్‌తో పాటు శపించేవారు కూడా శపిస్తారు.

హదీసులో ఇలా ఉంది, "మన్‌సుయిల అన్ ఇల్‌మిన్ ఫకతమహుల్ జమ్ము యౌమల్ ఖియామతి లిజామిన్ మిన్ నారిన్." (సహీహ్ తిర్మిజీ – హ.నె. 2573)

"ఎవరైనా ప్రశ్నిస్తే దానికి సమాధానం తెలిసి కూడా చెప్పకపోయినా దానిని కప్పిపుచ్చినా తీర్పుదినం నాడు అతని నోటికి అగ్ని కళ్ళెం వేయబడుతుంది."

ఈనాడు మనం ఖుర్ఆన్ సందేశం ప్రచారాన్ని, వ్యాప్తిని విస్మరిస్తున్నాము. ఖుర్ఆన్ సందేశం ఏమిటో ముస్లిములకే తెలియదు. మరి ముస్లిమేతరులకు ఎలా తెలుస్తుంది?

రసూలుల్లాహ్ మరియు ఆయన అనుచరులు ఖుర్ఆన్ సందేశ ప్రచారంలో చాలా కష్టపడ్డారు. దాని ఫలితం వారికే లభించింది. ఇంకా అతి పెద్ద భూభాగంలో దేవుని ఏకత్వం వ్యాప్తి చెందింది. ఈజిప్ట్‌లో కేవలం 12 వేలమంది ముస్లింలు ప్రవేశించారు. వారు ఖుర్ఆన్ సందేశ ప్రచారంలో తమ వంతు పూర్తి ప్రయత్నం చేసారు. అల్‌హమ్‌దులిల్లాహ్ కొన్ని సంవత్సరాలలోనే ఈజిప్ట్ అంతా ముస్లిములయ్యారు. కోట్లాదిమంది విగ్రహారాధన మాని అల్లాహ్‌ని ఆరాధించసాగారు. కాని ఇండియాలో 20 కోట్ల మంది ముస్లిములు ఉన్నారు. అందరు కలసికట్టుగా ఖుర్ఆన్ సందేశ ప్రచారం చేస్తే ఇంకా ఏకత్వాన్ని వ్యాపింపజేస్తే ఇప్పటివరకు విగ్రహారాధన మాయమై ఉండేది. అందరూ అల్లాహ్‌ని ఆరాధించేవారు. కాని మనం ఖుర్ఆన్ సందేశం (ప్రచారం) వైపు దృష్టి సారించలేదు.

وَمِنَ النَّاسِ مَنْ يَّتَّخِذُ مِنْ دُوْنِ اللّٰهِ اَنْدَادًا
يُّحِبُّوْنَهُمْ كَحُبِّ اللّٰهِ ؕ وَالَّذِيْنَ اٰمَنُوْٓا اَشَدُّ حُبًّا
لِّلّٰهِ ؕ وَلَوْ يَرَى الَّذِيْنَ ظَلَمُوْٓا اِذْ يَرَوْنَ الْعَذَابَ ۙ
اَنَّ الْقُوَّةَ لِلّٰهِ جَمِيْعًا ۙ وَّاَنَّ اللّٰهَ شَدِيْدُ
الْعَذَابِ ﴿165﴾

(165) అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆయనకు సమానులుగా, ప్రత్యర్థులుగా భావించి, అల్లాహ్ పట్ల ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమించేవారు కూడా ఉన్నారు. కాని విశ్వాసులు అన్నింటికంటే అధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు. సర్వశక్తులూ, అల్లాహ్ గుప్పెట్లో ఉన్నాయని, ఇంకా శిక్షించటంలో కూడ ఆయన చాలా కఠినుడనీ ఈ దుర్మార్గులకు ముమ్ముందు ఘోరశిక్షను ప్రత్యక్షంగా చూసిన తరువాత బోధపడే బదులు, ఇప్పుడే బోధపడితే ఎంత బాగుంటుంది?

اِذْ تَبَرَّاَ الَّذِيْنَ اتُّبِعُوْا مِنَ الَّذِيْنَ اتَّبَعُوْا وَرَاَوُا
الْعَذَابَ وَتَقَطَّعَتْ بِهِمُ الْاَسْبَابُ ﴿166﴾

(166) అల్లాహ్ వారిని శిక్షించే సమయాన వారు ప్రపంచంలో ఏ నాయకుల, ఏ మార్గదర్శకుల అడుగుజాడలలో నడిచేవారో ఆ నాయకులు, ఆ మార్గదర్శకులు తమ అనుచరులతో ఏమాత్రం సంబంధం లేని వారిగా ప్రవర్తిస్తారు.

وَقَالَ الَّذِيْنَ اتَّبَعُوْا لَوْ اَنَّ لَنَا كَرَّةً فَنَتَبَرَّاَ
مِنْهُمْ كَمَا تَبَرَّءُوْا مِنَّا ؕ كَذٰلِكَ يُرِيْهِمُ اللّٰهُ
اَعْمَالَهُمْ حَسَرٰتٍ عَلَيْهِمْ ؕ وَمَا هُمْ بِخٰرِجِيْنَ
مِنَ النَّارِ ﴿167﴾ ع 20 4 4

(167) అప్పుడు అనుచరులు ఇలా అంటారు, "మాకు (ప్రపంచానికి తిరిగిపోయే) మరొక అవకాశం లభిస్తే, వారు ఈ రోజు మమ్మల్ని విస్మరిస్తున్నట్లే మేమూ వారిని విస్మరిస్తాము" ఈ విధంగా ప్రపంచంలో వారు చేసిన కర్మలను అల్లాహ్ వారి ముందు ఉంచుతాడు. వారు అప్పుడు నిస్పృహతో, తీవ్ర అవమాన భారంతో కృంగిపో తారు. అయినప్పటికీ నరకాగ్ని నుండి బయట పడటం వారికి సాధ్యం కాదు.

వెనుకటి ఆయతుల్లో "ఎవరైతే అల్లాహ్ సూచనలను, అల్లాహ్ సందేశాన్ని ధిక్కరిస్తారో వారికోసం తీర్పుదినం నాడు వ్యధాభరితమైన శిక్ష ఉందని" వివరించబడింది. ఈ ఆయతుల్లో దైవం ఒక్కడే అని మరియు ఆయనే ఆరాధనకు అర్హుడని, ఈ విషయం ఆధారాల ద్వారా రుజువు చేయబడిందని ఏకత్వం ఆధారాల ద్వారా నిరూపించబడిందని, బహుదైవారాధన ఆధారాల ద్వారా నిరూపించబడలేదని వివరించబడింది. ఈ సందేశం అవిశ్వాసులకు వింతగా అనిపించింది. వారు ఇలా అన్నారు, "అజ్అలల్ – ఆలిహత – ఇలాహన్ వాహిదన్ – ఇన్నహాజష్షయ్ ఉన్ – ఇజాబున్" (పేజి–5) ఏమిటీ, ఈయనగారు ఇన్ని ఆరాధ్యులకు బదులు ఒకే ఆరాధ్యున్ని నిలబెట్టాడా, ఇది చాలా వింతగా ఉందే? అల్లాహ్‌తఆలా ఏకత్వాన్ని నిరూపించడానికి (7) ఆధారాలు ఇచ్చాడు. ఇవి వేరే ఏ ఆయత్‌లో లేవు.

| | |
|---|---|
| (168) ప్రజలారా! భూమిలోని ధర్మసమ్మతమైన, పరిశుభ్రమైన వాటినన్నింటినీ మీరు తినండి. షైతాను అడుగుజాడలను అనుసరించకండి. వాడు మీకు బద్ధశత్రువు. | يَٰٓأَيُّهَا ٱلنَّاسُ كُلُوا۟ مِمَّا فِى ٱلْأَرْضِ حَلَٰلًا طَيِّبًا وَلَا تَتَّبِعُوا۟ خُطُوَٰتِ ٱلشَّيْطَٰنِ ۚ إِنَّهُۥ لَكُمْ عَدُوٌّ مُّبِينٌ ﴿168﴾ |

1. భూమ్యాకాశాలను అల్లాహ్ సృష్టించాడు. భూమ్యాకాశాల వల్ల మానవులకు అనేక లాభాలు ఉన్నాయి. – మరి మానవులను ఎవరు సృష్టించారు? వారిని కూడా అల్లాహ్‌యే సృష్టించాడు. ఇతర ఏ వలీ కాని, ఏ విగ్రహం కాని సృష్టించలేదు.

2. పగలు రాత్రిని అల్లాహ్ సృష్టించాడు. ఒకవేళ ఎల్లప్పుడు రాత్రి ఉంటే చీకట్లో జీవితం గడపడం దుర్భరమైపోతుంది. పగలు రాత్రుల వల్ల మనకు ఎన్నో లాభాలు ఉన్నాయి. వాటిని కూడా అల్లాహ్‌యే సృష్టించాడు. ఏ వలీకాని, ఏ విగ్రహం కాని సృష్టించలేదు.

3. సముద్రాలలో పడవలు, నౌకలు ప్రయాణించటం, వాటి ద్వారా మానవులు, వారి సామగ్రి ఒకచోట నుండి వేరే చోటికి చేరడం, ఈ ఏర్పాట్లన్ని అల్లాహ్‌యే చేసాడు. ఇది ఇతర వలీ లేదా విగ్రహం వల్ల కానేకాదు.

4. వర్షం కురవటం, నేల సస్యశ్యామలంగా ఉండటానికి, పంటలు పండటానికి ఎంతో అవసరం. వర్షం వల్ల మానవులకు అనేక లాభాలు ఉన్నాయి. వర్షాన్ని కురిపించేది అల్లాహ్ మాత్రమే. ఏ వలీ కాని విగ్రహంగానీ కానే కాదు.

5. ఎన్నో రకాల జంతువులను అల్లాహ్ సృష్టించాడు. వాటి ద్వారా మనం వ్యవసాయం చేస్తున్నాము. సామాను మోయటానికి యుద్ధంలో మరియు ఆహారంగా తినటానికి పనికి వస్తున్నాయి. వాటి చర్మాలు, వెంట్రుకలు వగైరాల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. వీటిని సృష్టించింది అల్లాహ్‌యే, ఏ వలీ కాని విగ్రహం కాని కాదు.

6. గాలి మానవ జీవితానికి ఎంతో అవసరం. ఒక్క నిముషం కూడా గాలి లేకుండా మనం సజీవంగా ఉండలేము. గాలిని కూడా అల్లాహ్‌యే సృష్టించాడు. ఏ వలీగాని, ఏ విగ్రహం కాని సృష్టించలేదు.

7. మేఘాలు నీటి టాంకుల వంటివి. వీటి ద్వారా మానవులకు నీరు లభిస్తుంది. నీరు లేకుండా మానవుడు జీవించలేడు. మేఘాలను ఎవరు సృష్టించాడు? ఏ వలీ కాని ఏ విగ్రహం కాని కాదు. అల్లాహ్ మనల్ని సృష్టించాడు. ఇంకా మన అవసరాల కొరకు ఏర్పాట్లన్నీ అల్లాహ్‌యే చేస్తున్నాడు. అందువల్ల మనం అల్లాహ్‌నే పూజించాలి. అల్లాహ్‌ని కాదని ఇతరుల్ని మనం ఎందుకు పూజించాలి?

వారు మనల్ని సృష్టించనూ లేదు. మనకొరకు ఏ ఏర్పాట్లు చేయనూ లేదు. అందువల్ల ఏ వలీని కాని, ఏ విగ్రహాన్ని కాని పూజించడం చాలా తప్పు. మహా పాపం, ఇది అల్లాహ్‌కు సాటి కల్పించడం అవుతుంది. సజ్దా చేయడం, రుకూ చేయడం, తవాఫ్ చేయడం, మ్రొక్కుబడులు, జంతువును బలి ఇవ్వటం ఇవన్నీ ఆరాధనలే. వీటన్నిటినీ అల్లాహ్ కొరకే చేయాలి. ఈ కార్యాల్ని ఏ వలీ కొరకైనా లేదా ఏ విగ్రహం కొరకైనా చేస్తే అది అల్లాహ్‌కు సాటి కల్పించడం అవుతుంది. ఔలియా అల్లాహ్‌ల ఎడల గౌరవభావంతో ఉండండి. కాని అల్లాహ్‌కే ప్రార్థన చేయాలి. ప్రార్థనలో ఇతరులెవరినీ అల్లాహ్‌కు సాటి కల్పించకూడదు. విశ్వాసులు, ముస్లిములు అందరికన్నా అధికంగా అల్లాహ్‌ను ప్రేమిస్తారు. కాని బహుదైవారాధకులు అల్లాహ్ కన్నా అధికంగా ఇతరుల్ని ప్రేమిస్తారు.

إِنَّمَا يَأْمُرُكُمْ بِالسُّوْٓءِ وَالْفَحْشَآءِ وَاَنْ تَقُوْلُوْا
عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿169﴾

(169) వాడు మిమ్మల్ని దుర్మార్గాన్ని, అశ్లీలాన్ని చేయండి అని, ఇంకా అల్లాహ్ గురించి ఏ విషయములైతే మీకు తెలియవో వాటిని చెప్పండి అని మిమ్మల్ని ఆజ్ఞాపిస్తాడు.

وَاِذَا قِيْلَ لَهُمُ اتَّبِعُوْا مَآ اَنْزَلَ اللّٰهُ قَالُوْا بَلْ
نَتَّبِعُ مَآ اَلْفَيْنَا عَلَيْهِ اٰبَآءَنَا ؕ اَوَلَوْ كَانَ اٰبَآؤُهُمْ
لَا يَعْقِلُوْنَ شَيْـًٔا وَّلَا يَهْتَدُوْنَ ﴿170﴾

(170) అల్లాహ్ అవతరింపజేసిన ఆదేశాలను అనుసరించండి అని వారితో అన్నప్పుడు, వారు మా తాతముత్తాతలు అవలంబిస్తుండగా చూచిన పద్ధతినే మేము అవలంబిస్తున్నాము అని సమాధానం చెబుతారు. వారి పూర్వీకులు జ్ఞానం లేనివారైనప్పటికీ, సన్మార్గం పొందని వారైనప్పటికీ, వారు వారినే అనుసరిస్తారా?

وَمَثَلُ الَّذِيْنَ كَفَرُوْا كَمَثَلِ الَّذِىْ يَنْعِقُ بِمَا لَا
يَسْمَعُ اِلَّا دُعَآءً وَّنِدَآءً ؕ صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا
يَعْقِلُوْنَ ﴿171﴾

(171) అల్లాహ్ మార్గాన్ని తిరస్కరించే వారి పోలిక ఇలా ఉంది. పశువుల కాపరి పశువులను కేక వేస్తున్నాడు. కాని అవి ఆ కేకలు, అరుపుల ధ్వనిని తప్ప దేనినీ వినలేవు. వారు చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు. కనుక ఏ విషయమూ వారి బుర్రకెక్కదు.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا
رَزَقْنٰكُمْ وَاشْكُرُوْا لِلّٰهِ اِنْ كُنْتُمْ اِيَّاهُ
تَعْبُدُوْنَ ﴿172﴾

(172) విశ్వసించిన ప్రజలారా! మేము మీకు ప్రసాదించిన పరిశుభ్రమైన వస్తువులను నిస్సంకోచంగా తినండి – మీరు నిజంగానే అల్లాహ్ ఆరాధకులు అయితే అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపండి.

اِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ
الْخِنْزِيْرِ وَمَآ اُهِلَّ بِهٖ لِغَيْرِ اللّٰهِ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ
بَاغٍ وَّلَا عَادٍ فَلَآ اِثْمَ عَلَيْهِ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ
رَّحِيْمٌ ﴿173﴾

(173) అల్లాహ్ నిషేధించినవి ఇవి మాత్రమే : మరణించిన వాటిని తినకండి. రక్తాన్ని, పంది మాంసాన్ని ముట్టకండి. ఇంకా అల్లాహ్‌కు కాక ఇతరులకు సమర్పించబడిన దానిని తినకండి. కాని ఎవరైనా గత్యంతరంలేక వాటిలోని ఏ పదార్థాన్నయినా తింటే అది పాపం కాదు. అయితే నిషేధాజ్ఞను ఉల్లంఘించే ఉద్దేశ్యం ఉండకూడదు. ఇంకా అవసరానికి మించి తినకూడదు. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను.

| | |
|---|---|
| (174) వాస్తవమేమిటంటే, అల్లాహ్ తన గ్రంథంలో ప్రవచించిన ఆజ్ఞలను దాచేవారు, వాటిని స్వల్ప ప్రాపంచిక ప్రయోజనాల కొరకు విక్రయించేవారూ, నిశ్చయంగా తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. తీర్పుదినంనాడు అల్లాహ్ వారిని ఏమాత్రం పలుకరించడు. పరిశుద్ధపరచడు. వారికి వ్యధాభరితమైన శిక్ష కలదు. | اِنَّ الَّذِيْنَ يَكْتُمُوْنَ مَآ اَنْزَلَ اللّٰهُ مِنَ الْكِتٰبِ وَيَشْتَرُوْنَ بِهٖ ثَمَنًا قَلِيْلًا ۙ اُولٰٓئِكَ مَا يَاْكُلُوْنَ فِىْ بُطُوْنِهِمْ اِلَّا النَّارَ وَلَا يُكَلِّمُهُمُ اللّٰهُ يَوْمَ الْقِيٰمَةِ وَلَا يُزَكِّيْهِمْ ۖ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿174﴾ |
| (175) సన్మార్గానికి బదులు వక్రమార్గాన్నీ, క్షమాభిక్షకు బదులు ఘోరశిక్షనూ కొనుక్కున్న వారు వీరు. వీరు నరక శిక్షను ఎంతవరకు భరిస్తారో!? | اُولٰٓئِكَ الَّذِيْنَ اشْتَرَوُا الضَّلٰلَةَ بِالْهُدٰى وَالْعَذَابَ بِالْمَغْفِرَةِ ۚ فَمَآ اَصْبَرَهُمْ عَلَى النَّارِ ﴿175﴾ |
| (176) ఇదంతా ఎందుకు సంభవించిందంటే అల్లాహ్ సత్యంతో కూడుకున్న గ్రంథాన్ని అవతరింపచేశాడు. అయితే ఈ గ్రంథంలో విభేదాలు కల్పించినవారు తమ మంకుతనంలో  పడి అసలు సత్యం నుండే చాలా దూరం వెళ్ళిపోయారు. | ذٰلِكَ بِاَنَّ اللّٰهَ نَزَّلَ الْكِتٰبَ بِالْحَقِّ ۗ وَاِنَّ الَّذِيْنَ اخْتَلَفُوْا فِى الْكِتٰبِ لَفِىْ شِقَاقٍۢ بَعِيْدٍ ۧ ﴿176﴾ ع 21 9 5 |

వెనుకటి ఆయతుల్లో కేవలం అల్లాహ్‌ను ఆరాధించడమే సరైనదని బోధించబడింది. ఎందుకంటే అల్లాహ్ మనల్ని సృష్టించాడు. మరియు ఆయనే మన అక్కరలను తీరుస్తున్నాడు. ఆయనే మనకు సహాయం చేస్తున్నాడు. ఆయనే మన సమస్యల్ని పరిష్కరిస్తున్నాడు. మరి ఇతరులను ఎందుకు పూజించాలి? ఎందువల్ల పూజించాలి? ఈ ఆయతుల్లో హలాల్ (ధర్మసమ్మతమైన) వస్తువులను మాత్రమే తినాలని, నిషిద్ధ వస్తువులను తినకూడదని ఇంకా అల్లాహ్‌కే కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఉండమని వివరించబడింది.

166. అల్లాహ్‌తఆలా ఇలా విశదపరిచాడు, “నేను నా దాసులను ఏకత్వం (తౌహీద్) పై సృష్టించాను. కాని షైతానులు వారిని రుజుమార్గం నుండి మళ్ళించారు. ఇంకా ఏ పదార్థాలనైతే నేను వారి కోసం ధర్మ సమ్మతమైనవిగా చేసానో వాటిని షైతానులు వారిపై నిషిద్ధపరిచారు.” (సహీహ్ ముస్లిం – హ.నెం. 5109)

170. ఈనాడు కూడా బిద్అతీలకు బిద్అత్‌లతో ఇస్లాంకు ఎటువంటి సంబంధం లేదని బోధిస్తే వారు తప్పకుండా ఈ ఆచారాలు మా తాత ముత్తాతల నుండి వస్తున్నవి అని సమాధానమిస్తారు. అంటే వారి తాత ముత్తాతలు రుజుమార్గానికి దూరంగా, మార్గభ్రష్టులుగా ఉండేవారని అనడంలో సందేహం లేదు. ఉదాహరణకు కొందరు తల్లిదండ్రులు రాళ్ళను పూజిస్తారు. కొందరు సూర్యుణ్ణి, మరికొందరు ఏసుక్రీస్తును, మరికొందరు సమాధులకు సజ్దా చేస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రుల, తాత ముత్తాతల పద్ధతి ఎలా సరైనదిగా ఉంటుంది?

171. తప్పొ, ఒప్పొ అని ఆలోచించకుండా తమ తల్లిదండ్రులను అనుసరించే ఇలాంటి అవిశ్వాసుల ఉపమానం ఆ జంతువుల్లా ఉంది, కాపరి వాటిని పిలుస్తున్నాడు. అవి పిలుపును వింటున్నాయి. కాని ఎందుకు పిలుస్తున్నాడో అర్థం చేసుకోలేకపోతున్నాయి. ఇదేవిధంగా, అంధులై అనుసరించే వారు చెవిటివారే, సత్యసందేశాన్ని వినరు, వారు మూగవారే. సత్య సందేశం వారి నోటినుండి వెలువడదు. మరియు వారు అంధులు, ఎందుకంటే వారు సత్యాన్ని

لَيْسَ الْبِرَّ اَنْ تُوَلُّوْا وُجُوْهَكُمْ قِبَلَ الْمَشْرِقِ
وَالْمَغْرِبِ وَلٰكِنَّ الْبِرَّ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ
الْاٰخِرِ وَالْمَلٰٓئِكَةِ وَالْكِتٰبِ وَالنَّبِيّٖنَ ۚ وَاٰتَى
الْمَالَ عَلٰى حُبِّهٖ ذَوِى الْقُرْبٰى وَالْيَتٰمٰى
وَالْمَسٰكِيْنَ وَابْنَ السَّبِيْلِ ۙ وَالسَّآئِلِيْنَ وَفِى
الرِّقَابِ ۚ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَ ۚ
وَالْمُوْفُوْنَ بِعَهْدِهِمْ اِذَا عٰهَدُوْا ۚ وَالصّٰبِرِيْنَ فِى
الْبَاْسَآءِ وَالضَّرَّآءِ وَحِيْنَ الْبَاْسِ ؕ اُولٰٓئِكَ
الَّذِيْنَ صَدَقُوْا ؕ وَاُولٰٓئِكَ هُمُ الْمُتَّقُوْنَ ﴿177﴾

(177) సత్కార్యం అంటే మీరు మీ ముఖాలను తూర్పు పడమరలకు త్రిప్పటం కాదు. సత్కార్యం అంటే మనిషి అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ, దైవ దూతలనూ, అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్నీ, ఆయన ప్రవక్తలనూ హృదయపూర్వకంగా విశ్వసించటం. ఇంకా అల్లాహ్ పట్ల ప్రేమతో తాము ఎక్కువగా ఇష్టపడే ధనాన్ని బంధువుల కొరకు, అనాథల కొరకు, నిరుపేదల కొరకు, బాటసారుల కొరకు, సహాయం చెయ్యండి అని అర్థించేవారి కొరకు, ఖైదీలను విడుదల చెయ్యటానికి వ్యయపరచటం. ఇంకా నమాజును స్థాపించటం, జకాత్ ఇస్తూ ఉండటం, వాగ్దానం చేస్తే దానిని పాలించటం, కష్టకాలంలో, లేమిలో, సత్యానికీ అసత్యానికీ మధ్య జరిగే పోరాటంలో స్థైర్యం చూపేవారూ – వీరే వాస్తవంగా సత్యసంధులు, అల్లాహ్ ఎడల భయభక్తులు కలవారు వీరే.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الْقِصَاصُ فِى
الْقَتْلٰى ؕ اَلْحُرُّ بِالْحُرِّ وَالْعَبْدُ بِالْعَبْدِ وَالْاُنْثٰى
بِالْاُنْثٰى ؕ فَمَنْ عُفِىَ لَهٗ مِنْ اَخِيْهِ شَىْءٌ فَاتِّبَاعٌ ۢ
بِالْمَعْرُوْفِ وَاَدَآءٌ اِلَيْهِ بِاِحْسَانٍ ؕ ذٰلِكَ
تَخْفِيْفٌ مِّنْ رَّبِّكُمْ وَرَحْمَةٌ ؕ فَمَنِ اعْتَدٰى بَعْدَ
ذٰلِكَ فَلَهٗ عَذَابٌ اَلِيْمٌ ﴿178﴾

(178) విశ్వసించిన ప్రజలారా! హత్యా వ్యవహారాలలో మీ కొరకు ప్రతీకార న్యాయం విధించబడింది. హత్యచేసిన వ్యక్తి స్వతంత్రుడయితే, ఆ స్వతంత్రుణ్ణే శిక్షించాలి. బానిస అయితే ఆ బానిసనే వధించాలి. స్త్రీ అయితే ఆ స్త్రీనే చంపాలి. ఒకవేళ హతుని సోదరుడు హంతకుణ్ణి కనికరించదలిస్తే, న్యాయ సమ్మతంగా రక్తశుల్క నిర్ణయం జరగాలి. హంతకుడు రక్తధనాన్ని ఉత్తమ రీతిలో అతనికి చెల్లించాలి. ఇది మీ ప్రభువు నుండి మీకు లభించే సౌకర్యం, కారుణ్యం. దీని తరువాత కూడ ఈ హద్దులను అతిక్రమించేవారు ఘోరశిక్షకు గురిఅవుతారు.

చూడరు. మరియు వారు బుద్ధిహీనులు. ఎందుకంటే వారి వద్ద రవ్వంత బుద్ధి కూడా లేదు. వారు దేవుడు మరియు దాసుని మధ్య ఉన్న వ్యత్యాసం గమనించలేదు. వారు దేవుణ్ని పూజిస్తున్నారు. దాసుల్ని పూజిస్తున్నారు. – దేవుణ్ని పూజించడం, దాసుని పూజించడం రెండు సమానమే అని భావిస్తున్నారు. వారు దేవుని ఏకత్వానికి బహు దైవారాధనకు,

| | |
|---|---|
| (179) బుద్ధిజ్ఞానం కల ఓ మానవులారా! ఈ ప్రతీకార న్యాయం మీ సమాజానికి ఊపిరి. ఈ శాసనోల్లంఘనానికి మీరు దూరంగా ఉంటారని ఆశించబడుతోంది. | وَلَكُمْ فِي الْقِصَاصِ حَيٰوةٌ يّٰٓاُولِي الْاَلْبَابِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿179﴾ |
| (180) మీలో ఎవరికైనా మరణకాలం సమీపించి, వారు ఆస్తిపాస్తులు కలవారైతే, తమ తల్లిదండ్రులకు, బంధువులకు న్యాయసమ్మతంగా పంచిపెడుతూ మరణ శాసనం విధిగా వ్రాయాలి. ఇది అల్లాహ్ పట్ల భయభక్తులు కలవారి విధ్యుక్త ధర్మం. | كُتِبَ عَلَيْكُمْ اِذَا حَضَرَ اَحَدَكُمُ الْمَوْتُ اِنْ تَرَكَ خَيْرًا ۖۚ الْوَصِيَّةُ لِلْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ بِالْمَعْرُوْفِ ۚ حَقًّا عَلَى الْمُتَّقِيْنَ ۭ﴿180﴾ |
| (181) మరణ శాసనం విన్నవారు, తరువాత ఒకవేళ దాన్ని మార్చితే, దాని పాపమంతా ఆ మార్చిన వారిదే. అల్లాహ్ అంతా వింటాడు. ఆయనకు అన్నీ తెలుసు. | فَمَنْۢ بَدَّلَهٗ بَعْدَمَا سَمِعَهٗ فَاِنَّمَآ اِثْمُهٗ عَلَى الَّذِيْنَ يُبَدِّلُوْنَهٗ ۭ اِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ۭ﴿181﴾ |
| (182) కాని మరణ శాసనం చేసిన వ్యక్తి, పొరపాటు వల్లనో, దురుద్దేశ్యంతోనో అన్యాయం చేశాడనే అనుమానం ఎవరికైనా కలిగితే, వారు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారందరి మధ్య ఒప్పందం కుదిరిస్తే, అందులో ఏమాత్రం దోషం లేదు. అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూను. | فَمَنْ خَافَ مِنْ مُّوْصٍ جَنَفًا اَوْ اِثْمًا فَاَصْلَحَ بَيْنَهُمْ فَلَآ اِثْمَ عَلَيْهِ ۭ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿182﴾ ع 22 6 6 |

సున్నత్ – బిద్అత్‌కు, సత్యానికి – అసత్యానికి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోలేకపోతున్నారు. ఎందుకంటే వారు బుద్ధిహీనులు గనుక.

173. ఈ ఆయత్‌లో నిషిద్ధ (హరామ్) వస్తువుల గురించి ప్రస్తావిస్తూ ఇవి నిషిద్ధ వస్తువులని, వాటిని తినకూడదని వివరించబడింది. కాని ఆకలితో అలమటిస్తున్న వ్యక్తి హలాల్ వస్తువు లభించకపోతే దానివల్ల మరణం సంభవించే భయం ఉంటే ఇలాంటి సమయంలో నిషిద్ధ వస్తువును అల్ప పరిమాణంలో తినటానికి ఉపయోగింపవచ్చును. అల్లాహ్‌ను కాదని ఇతరుల పేర్లపై గల ఆహారాన్ని తినటం అనేది చనిపోయిన జంతువు, జంతువు రక్తం మరియు పందిమాంసం కన్నా అసహ్యకరమైనది. అందువల్ల ఇతరుల పేర్లపై ఆహారాన్ని తినకండి. అది అన్నింటికంటే నిషిద్ధమైనది.

177. బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి ప్రార్థించేవారే రుజుమార్గంపై ఉన్నారని, బైతుల్ మఖ్దిస్‌ను వదలి కాబతుల్లాహ్ వైపు తిరిగి ప్రార్థన చేస్తున్న ముస్లిములు తప్పు చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం పుణ్యం లేదని, యూదులు క్రైస్తవులు భావించేవారని వెనుకటి ఆయత్‌లలో వివరించబడింది.

ఈ ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా పుణ్యం అనేది తూర్పు పడమరల వైపు తిరగడంలో లేదని, కేవలం అల్లాహ్ విధేయతలో, ఇంకా ఆయన ఆజ్ఞలపై అమలు చేయటంలో పుణ్యం ఉందని బోధించాడు.

| | |
|---|---|
| (183) విశ్వసించిన ప్రజలారా! సౌమ్ (ఉపవాసం) మీ కొరకు విధిగా నిర్ణయించబడింది. ఏవిధంగా మీకు పూర్వం వారికి కూడ విధించబడిందో. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది. | يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿183﴾ |
| (184) ఈ రోజా (ఉపవాసం) లెక్కించదగిన కొన్ని దినములు మాత్రమే. కాని మీలో ఎవరైనా వ్యాధిగ్రస్తులైనా లేక ప్రయాణంలో ఉన్నా, వేరే దినాలలో ఆ ఉపవాస దినాలను పూర్తిచెయ్యాలి. ఉపవాసం ఉండే శక్తి కలవారు (ఒకవేళ దానిని పాటించకపోతే) పరిహారం చెల్లించాలి. ఒక ఉపవాస దినానికి పరిహారం ఒక పేదవానికి భోజనం పెట్టడం. కాని ఎవరైనా ఇంకా ఎక్కువ పుణ్యం చేస్తే, అది వారికే మేలు. గ్రహించగలిగితే ఉపవాసం ఉండటమే మీకు ఉత్తమం. | اَيَّامًا مَّعْدُوْدٰتٍ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ وَعَلَى الَّذِيْنَ يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ طَعَامُ مِسْكِيْنٍ ؕ فَمَنْ تَطَوَّعَ خَيْرًا فَهُوَ خَيْرٌ لَّهٗ ؕ وَاَنْ تَصُوْمُوْا خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿184﴾ |

ఇప్పుడు అల్లాహ్‌తఆలా కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజ్ చేయమని ఆజ్ఞాపించాడు. కనుక కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజ్ చేయటం పుణ్యకార్యం. (దీని వివరణ 177వ వాక్యంలో ఉంది).

178. ఖిసాస్ అంటే సరిసమానంగా శిక్షించుట. అంటే కంటికి బదులు కన్ను, పంటికి బదులు పన్ను, చెవికి బదులు చెవి, చేయికి బదులు చేయి, మనిషికి బదులు మనిషి, స్త్రీకి బదులు స్త్రీ. అజ్ఞాన కాలంలో ఎలాంటి చట్టం కాని, నిబంధన కాని ఉండేది కాదు. అందువల్ల శక్తిమంతమైన వర్గం బలహీనమైన వర్గంపైన తన ఇష్టం వచ్చినట్లు అత్యాచారం చేసేది.

ఎప్పుడైనా బలమైన వర్గానికి చెందిన ఒక వ్యక్తి హత్య చేయబడితే దానికి బదులుగా అనేకమంది వ్యక్తులు హత్య చేయబడేవారు. కొన్ని సందర్భాలలో మొత్తం వర్గాన్నే చంపేవారు. స్త్రీ హత్య చేయబడితే ఇతర వర్గానికి చెందిన మనిషిని హత్య చేసేవారు. ఇదంతా హింస మరియు అత్యాచారం.

హత్యకు బదులు హంతకుడ్ని హత్య చేయాలి. స్త్రీకి బదులు స్త్రీని హత్య చేయాలి. హంతకుడు బానిస అయినా, బానిసను హత్య చేయాలి. ఇదే న్యాయం మరియు సత్యం. రసూలుల్లాహ్ ముస్లిములందరి రక్తం (వ్యక్తి లేదా స్త్రీ) సమానమేనని బోధించారు. (అబూదావూద్)

హంతకుడ్ని క్షమించడానికి రెండు పద్ధతులు ఉన్నాయి : మృతుని బంధువులు అల్లాహ్ ప్రీతి కొరకు అతడ్ని విడిచిపెట్టాలి లేదా మృతుని బంధువులు రక్తశుల్కం స్వీకరించి హంతకుడ్ని విడిచిపెట్టగలరు. ఈ విషయంలో హంతకుడు మంచితనంతో, సంతోషంతో విధించబడిన రక్తశుల్కం చెల్లించాలి.

179. ప్రతీకార న్యాయంలో మనుగడ ఉందని (ఖిసాస్) అల్లాహ్ బోధించాడు. ప్రజలకు ఈ విషయం తెలిసిన తరువాత అంటే మనం ఇంకొకరిని హత్య చేస్తే దానికి బదులుగా మనల్ని హత్య చేయడం జరుగుతుంది అని తెలిసినప్పుడు జాగ్రత్తగా మసలుకుంటారు. ఈ విధంగా మనసుల్లో భయం ఉంటుంది. ప్రజలు పరస్పరం అత్యాచారానికి ధైర్యం చూపరు. ఈవిధంగా సమాజంలో అందరి ప్రాణాలు భద్రంగా ఉంటాయి. అందరు సుఖశాంతులతో జీవితం గడుపుతారు. ఈ చట్టం అమలులో అన్న సౌదీ అరబ్‌లో ఇలాంటి సమాజాన్ని మనం చూడగలం.

شَهۡرُ رَمَضَانَ الَّذِیۡۤ اُنۡزِلَ فِیۡهِ الۡقُرۡاٰنُ هُدًی لِّلنَّاسِ وَبَیِّنٰتٍ مِّنَ الۡهُدٰی وَالۡفُرۡقَانِ‌ۚ فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ فَلۡیَصُمۡهُ‌ؕ وَمَنۡ کَانَ مَرِیۡضًا اَوۡ عَلٰی سَفَرٍ فَعِدَّةٌ مِّنۡ اَیَّامٍ اُخَرَ‌ؕ یُرِیۡدُ اللّٰهُ بِکُمُ الۡیُسۡرَ وَلَا یُرِیۡدُ بِکُمُ الۡعُسۡرَ وَلِتُکۡمِلُوا الۡعِدَّةَ وَلِتُکَبِّرُوا اللّٰهَ عَلٰی مَا هَدٰٮكُمۡ وَلَعَلَّکُمۡ تَشۡکُرُوۡنَ ﴿185﴾

(185) ఖుర్‌ఆన్ రమజాన్ నెలలో అవతరించబడింది. అది మానవులందరికీ మార్గ దర్శకం. రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి. కనుక ఇక నుండి రమజాను నెలను పొందే వారు ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి. కాని వ్యాధిగ్రస్తులైనవారు లేదా ప్రయాణంలో ఉన్నవారు, ఆ ఉపవాస దినాలను వేరే దినాలలో పూర్తిచెయ్యాలి. అల్లాహ్ మీకు సౌలభ్యం కలుగజెయ్యాలనే అభిలషిస్తాడు. మిమ్మల్ని కష్టపెట్టాలనే ఆలోచన ఆయనకు లేదు. కనుక మీరు ఉపవాస దినముల సంఖ్యను పూర్తిచెయ్యగలగటానికీ, అల్లాహ్ మీకు ప్రసాదించిన మహాభాగ్యానికి మీరు అల్లాహ్ ఔన్నత్యాన్ని కొనియాడటానికీ, ఆయనకు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి ఈ పద్ధతి తెలుపబడుతోంది.

وَاِذَا سَاَلَكَ عِبَادِیۡ عَنِّیۡ فَاِنِّیۡ قَرِیۡبٌ‌ؕ اُجِیۡبُ دَعۡوَةَ الدَّاعِ اِذَا دَعَانِ‌ۙ فَلۡیَسۡتَجِیۡبُوۡا لِیۡ وَلۡیُؤۡمِنُوۡا بِیۡ لَعَلَّهُمۡ یَرۡشُدُوۡنَ ﴿186﴾

(186) నా దాసులు నన్ను గురించి నిన్ను అడిగితే, నేను వారికి అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును వింటాను, సమాధానం ఇస్తాననీ, (వారికి చెప్పు) కనుక వారు నా సందేశం విని దానిని స్వీకరించాలి. నన్ను విశ్వసించాలి. వారు రుజుమార్గం పొందే అవకాశం ఉంది (అని ఓ ప్రవక్తా వారికి తెలుపుము).

సూర బఖర మొదలు 176 ఆయత్‌ల వరకు విశ్వాసాలు, నమ్మకాలు, ఇస్లాం ధర్మాలు ఇంకా యూదుల చెడు కార్యాలు, అవిధేయత, కృతఘ్నత గురించి వివరించబడింది. 177వ వాక్యం నుండి ఇస్లాం ధర్మాలు నియమాలు మరియు ఇతర ఆజ్ఞలు ప్రస్తావించబడ్డాయి. వెనుకటి ఆయతుల్లో ఖిసాస్ గురించి ప్రస్తావించబడింది. ఈ ఆయతుల్లో ఉపవాసం గురించి వివరించబడింది. ఉపవాసము ఇస్లాం విధులలో ఒక ప్రధానమైన విధి.

“సౌమ్” అంటే తన్ను తాను ఆపుకొనుట, అన్న పానీయాల నుండి ఆపుకొనుట, లైంగిక వాంఛల నుండి, దైవతిరస్కారం నుండి, అసత్యం నుండి, కలహాల నుండి తన్ను తాను ఆపుకొనుట మొదలైనవి.

أُحِلَّ لَكُمْ لَيْلَةَ الصِّيَامِ الرَّفَثُ إِلَىٰ نِسَآئِكُمْ ۚ هُنَّ لِبَاسٌ لَّكُمْ وَأَنتُمْ لِبَاسٌ لَّهُنَّ ۗ عَلِمَ اللَّهُ أَنَّكُمْ كُنتُمْ تَخْتَانُونَ أَنفُسَكُمْ فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنكُمْ ۖ فَالْـَٔـٰنَ بَـٰشِرُوهُنَّ وَابْتَغُوا مَا كَتَبَ اللَّهُ لَكُمْ ۚ وَكُلُوا وَاشْرَبُوا حَتَّىٰ يَتَبَيَّنَ لَكُمُ الْخَيْطُ الْأَبْيَضُ مِنَ الْخَيْطِ الْأَسْوَدِ مِنَ الْفَجْرِ ۖ ثُمَّ أَتِمُّوا الصِّيَامَ إِلَى اللَّيْلِ ۚ وَلَا تُبَـٰشِرُوهُنَّ وَأَنتُمْ عَـٰكِفُونَ فِي الْمَسَـٰجِدِ ۗ تِلْكَ حُدُودُ اللَّهِ فَلَا تَقْرَبُوهَا ۗ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ ءَايَـٰتِهِۦ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَّقُونَ ﴿187﴾

(187) ఉపవాసకాలంలో రాత్రి సమయాలలో మీరు మీ భార్యల వద్దకు పోవడం మీ కొరకు ధర్మసమ్మతం చెయ్యబడింది. వారు మీకు దుస్తులు, మీరు వారికి దుస్తులు, మీరు రహస్యంగా ఆత్మద్రోహానికి పాల్పడుతున్నారన్న విషయం అల్లాహ్‌కు తెలిసిపోయింది. అయినప్పటికీ ఆయన మీ అపరాధాన్ని మన్నించాడు. మిమ్మల్ని క్షమించాడు. ఇకనుండి మీరు మీ భార్యలతో సంభోగం చేయవచ్చు. అల్లాహ్ మీ కొరకు ధర్మసమ్మతం చేసిన సుఖాన్ని పొందండి. ఇంకా రాత్రి నలుపు రేఖ నుండి ఉషోదయపు ధవళ రేఖ ప్రస్ఫుటమయ్యేవరకు, మీరు తినండి, త్రాగండి. ఆ తరువాత చీకటి పడేవరకు మీ ఉపవాసం పూర్తి చెయ్యండి. కాని మసీదులలో 'ఏతెకాఫ్' పాటించేటప్పుడు మీరు మీ భార్యలతో సంభోగించకండి. ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు. వీటి దరిదాపులకు కూడ పోకండి. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టం చేస్తున్నాడు. తద్వారా వారు తమను తాము రక్షించుకుంటారని ఆశించబడుతోంది.

**ఉపవాసాల ఉద్దేశం, వాటి ఆదేశాలు :**

ఉపవాసాల వలన దైవభీతి కలవారు (ముత్తఖీలు)గా మారవచ్చు. ముత్తఖీ అంటే అల్లాహ్‌కు భయపడేవాడు. పాపకార్యాలకు దూరంగా ఉండేవాడు. అల్లాహ్‌కు విధేయుడై ఉండేవాడు, దైవ తిరస్కారానికి దూరంగా ఉండేవాడు. మనం ఉపవాసాల ఉద్దేశాన్ని సరిగా అర్థం చేసుకోలేదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఉపవాసం ఉంటాడు. అన్నపానీయాలకు దూరంగా ఉంటాడు. కాని, చెడుకు దూరంగా ఉండడు. ప్రయోజనమేమిటి? అందువల్ల ఉపవాసం ఉండేవారు అన్న పానీయాలతో పాటు, చెడుకు కూడా దూరంగా ఉండాలి. ఇదే ఉపవాసాల అసలు ఉద్దేశం. ఒకవేళ మనం చెడును విసర్జించక చెడుకు దూరంగా ఉండే ఆలోచన కూడ మనలో లేదంటే మనం రమజాన్‌లో ఆకలి దప్పులతో ఉన్నాం కాని అసలు ఉపవాసాల్ని మనం పాటించలేదు.

ఖాల "లిమన్-లమ్" యదఅ ఖౌలజ్జురీ వల్ అమలి బిహీ ఫలైస లిల్లాహి హాజతున్ ఫీ అయ్యదఅ తఆమహు వషరాబహు.

మహాప్రవక్త (స) ఉపదేశం : "ఎవరైతే (రోజా పాటిస్తున్నప్పటికీ) అసత్యం పలకడం, అసత్యాన్ని ఆచరించడం మానడో అటువంటి వాడు ఆకలి దప్పులతో పడుండటం పట్ల అల్లాహ్‌కు ఏమాత్రం ఆసక్తి లేదు." (సహీహ్ బుఖారీ - హ.నెం.1770)

ఖాల అస్సియాము జున్నతున్, ఫఇజాకాన యౌమ సౌమి అహదికుమ్ ఫలాయర్‌ఫసు వలా యస్‌ఖబు ఫఇన్ సాబ్బహు అహదున్ అవ్ ఖాతలహు ఫల్‌యఖుల్ ఇన్నీ ఇమ్‌రఉన్ సాయిమున్. (సహీహ్ బుఖారీ – హ.నెం.1771)

మహాప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "రోజా డాలు వంటిది. మీలో ఎవరైనా రోజా పాటిస్తున్నట్లయితే ఆ దినాన నోటితో అశ్లీలమయిన పలుకులు పలుకరాదు. అల్లరి పనులు చెయ్యరాదు. ఇతరులెవరైనా తిట్టినా, జగడానికి దిగినా, 'నేను రోజా పాటిస్తున్నాను' అని పలకాలి.

రమజాన్ చంద్రుడు చూసిన తరువాత ముస్లిమ్ స్త్రీ పురుషులపై ఉపవాసాలు విధించబడ్డాయి.

కాని, అధిక వయస్సు గలవారు, వృద్ధులు లేదా వ్యాధిగ్రస్తులు, ఒక ఉపవాసానికి బదులు ఒక నిరుపేదవానికి భోజనం పెట్టాలి. ప్రయాణీకుడు, రోగి ఉపవాసం వదలగలరు. కాని తరువాత ఖజా ఉపవాసాలు పాటించాలి. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్నపానీయాలు, భార్యతో సంపర్కం మొదలైన వాటికి దూరంగా ఉండాలి. ఖుర్ఆన్ రమజాన్ నెలలో, లైలతుల్ ఖద్ర్‌లో అవతరించింది. రమజాన్ నెల లైలతుల్ ఖద్ర్‌లో "లౌహెమహ్‌ఫూజ్" నుండి భూలోక ఆకాశంపై అవతరించబడింది మరియు అక్కడ "బైతుల్ ఇజ్జహ్"లో ఉంచబడింది. అక్కడి నుండి కొంచెం, కొంచెం చేసి 23 సంవత్సరాలలో సంపూర్ణంగా అవతరించబడింది. (ఇబ్నె కసీర్)

రమజాన్‌లోని లైలతుల్ ఖద్ర్‌లో లేదా లైలతుల్ ముబారకహ్‌లో అవతరించబడిందన్నా ఒకటే అర్థం. ఎందుకంటే లౌహెమహ్‌ఫూజ్ నుండి భూలోక ఆకాశంపై రమజాన్‌లోనే అవతరించబడింది. మహాప్రవక్త (స) ఈ శుభాల నెలలో జిబ్రీల్ ద్వారా ఖుర్ఆన్ పఠించేవారు. ఆయన (స) మరణించే సంవత్సరం రమజాన్‌లో జిబ్రయీల్ ద్వారా రెండుసార్లు ఖుర్ఆన్ పఠించారు. అంటే మహాప్రవక్త జిబ్రీల్‌కు ఖుర్ఆన్ వినిపించారు.

మహాప్రవక్త (స) రమజాన్‌లో మూడు రాత్రులు 23, 25, 27లో సహాబాలతో జమాఅత్‌గా ఖియాముల్లైల్ చేశారు. అంటే తరావీహ్ నమాజ్ చేశారు. (సుననె అబూదావూద్ – హ.నెం.1166) 8 రకాత్‌లు తరావీహ్ మరియు విత్ర్ కలిపి 11 రకాత్‌లు అవుతాయి. వివరణ జాబిర్ ఉల్లేఖనంలో ఉంది. (తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్)

అన్ ఆయిషత ఖాలత్ కానన్నబియ్యు (స) యుసల్లీ ఫీమా బైన అయ్యఫ్ రుగమిన్ సలాతిల్ ఇషాయి ఇలల్ ఫజ్‌రి ఇహ్‌దా అషరత రకాతిన్ యుసల్లిము మిన్‌కుల్లి రకాతైని వ యూతిరు బివాహిదతిన్. (సహీహ్ ముస్లిం – హ.నెం.1216)

ఆయిషహ్ (ర.అన్‌హా) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "మహాప్రవక్త (స) ఇషా మరియు ఫజ్ర్‌ల మధ్య 11 రకాత్‌ల నమాజ్ చేసేవారు. తర్వాత ప్రతి రెండు రకాత్‌ల తర్వాత సలామ్ చేసేవారు. తరువాత నమాజునంతటినీ ఒక రకఅత్‌గా – వితర్ రూపంలో చేసేవారు.

ఇది ప్రామాణిక హదీసు. ఈ హదీస్ ద్వారా తెలిసేదేమిటంటే, మహాప్రవక్త (స) తరావీహ్ మరియు విత్ర్ కలిపి 11 రకాత్‌లు చేసేవారు. అందువల్ల 20 రకాత్‌ల తరావీహ్ అన్నది బలహీన ఉల్లేఖనం.

అబు సల్మ బిన్ అబ్దుర్రహ్మాన్ (ర) ఆయిషహ్ (ర.అన్‌హా)తో ఇలా ప్రశ్నించారు : "రమజాన్‌లో మహాప్రవక్త (స) గారి రాత్రి నమాజ్ ఎలా ఉండేది?" దానికి ఆయిషహ్ (ర) ఇలా సమాధానమిచ్చారు, "మహాప్రవక్త (స) రమజాన్‌లోనూ, ఇతర దినాల్లోనూ 11 రకాత్‌లే చేసేవారు. నాలుగు రకాతులు చేసేవారు. అవి దీర్ఘంగా భక్తి శ్రద్ధలతో నిండి ఉండేవి. మరల నాలుగు రకాతులు చేసేవారు. అవి కూడా దీర్ఘంగా భక్తి శ్రద్ధలతో నిండి ఉండేవి. తరువాత మూడు రకాతులు విత్ర్ నమాజ్ చేసేవారు." (బుఖారీ – హ.నెం.1079)

ఈ హదీస్ బుఖారీ లోనిది. మరియు ప్రామాణికమైనది. ఈ హదీస్ ద్వారా మహాప్రవక్త (స) తరావీహ్, విత్ర్ కలిపి కేవలం 11 రకాత్‌లు చేసేవారు.

అందువల్ల 20 రకాత్‌ల తరావీహ్ దైవప్రవక్త (స) ద్వారా రూఢీ కావటం లేదు. సున్నతె రసూల్ కేవలం 8 రకాత్‌లే.

وَلَا تَأْكُلُوْٓا اَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ وَتُدْلُوْا
بِهَآ اِلَى الْحُكَّامِ لِتَاْكُلُوْا فَرِيْقًا مِّنْ اَمْوَالِ
ع 23 6 7 النَّاسِ بِالْاِثْمِ وَاَنْتُمْ تَعْلَمُوْنَ ﴿188﴾

(188) మీరు పరస్పరం ఒకరి ధనాన్ని మరొకరు అన్యాయంగా కబళించకండి. బుద్ధిపూర్వకంగా, అక్రమమైన రీతిలో ఇతరుల ఆస్తిలో కొంత భాగం కాజేసే దురుద్దేశ్యంతో దానిని న్యాయనిర్ణేతల వద్దకు తీసుకొనిపోకండి.

يَسْـَٔلُوْنَكَ عَنِ الْاَهِلَّةِ ؕ قُلْ هِىَ مَوَاقِيْتُ
لِلنَّاسِ وَالْحَجِّ ؕ وَلَيْسَ الْبِرُّ بِاَنْ تَاْتُوا الْبُيُوْتَ
مِنْ ظُهُوْرِهَا وَلٰكِنَّ الْبِرَّ مَنِ اتَّقٰى ۚ وَاْتُوا
الْبُيُوْتَ مِنْ اَبْوَابِهَا ۠ وَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ
تُفْلِحُوْنَ ﴿189﴾

(189) ప్రవక్తా! తరిగే పెరిగే చంద్రుని గురించి ప్రజలు నిన్ను ప్రశ్నిస్తున్నారు. నీవు వారికి ఇలా తెలుపు : "తేదీల లెక్కకూ, హజ్ కాల నిర్ణయానికీ అవి చిహ్నాలు." ఇంకా వారికి ఇలా చెప్పు : "మీరు మీ ఇళ్ళల్లోకి వాటి వెనుక భాగం నుండి ప్రవేశించటం సత్కార్యం ఎంతమాత్రం కాదు. దైవాగ్రహానికి దూరంగా ఉండటమే అసలు నిజమైన సత్కార్యం. కనుక మీరు వాకిళ్ళ నుండే ఇళ్ళల్లోకి ప్రవేశించండి. అయితే అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. బహుశా మీకు వాస్తవమైన సాఫల్యభాగ్యం కలుగవచ్చు."

وَقَاتِلُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يُقَاتِلُوْنَكُمْ وَلَا
تَعْتَدُوْا ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ﴿190﴾

(190) మీతో పోరాడేవారితో మీరూ అల్లాహ్ మార్గంలో పోరాడండి. కాని హద్దులు మీరకండి. హద్దులు అతిక్రమించే వారిని అల్లాహ్ ప్రేమించదు.

وَاقْتُلُوْهُمْ حَيْثُ ثَقِفْتُمُوْهُمْ وَاَخْرِجُوْهُمْ
مِّنْ حَيْثُ اَخْرَجُوْكُمْ وَالْفِتْنَةُ اَشَدُّ مِنَ
الْقَتْلِ ۚ وَلَا تُقٰتِلُوْهُمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ
حَتّٰى يُقٰتِلُوْكُمْ فِيْهِ ۚ فَاِنْ قٰتَلُوْكُمْ
فَاقْتُلُوْهُمْ ؕ كَذٰلِكَ جَزَآءُ الْكٰفِرِيْنَ ﴿191﴾

(191) మీకు వారు ఎక్కడ ఎదురైనా, మీరు వారితో పోరాడండి. మిమ్మల్ని వారు ఎక్కడనుండి పారద్రోలారో, మీరూ వారిని అక్కడి నుండి పారద్రోలండి. 'ఫిత్నా' (పీడన) చంపటం కంటే చెడ్డది. 'మస్జిదె హరామ్' వద్ద వారు మీతో యుద్ధం చెయ్యనంత వరకు, మీరూ వారితో యుద్ధం చెయ్యకండి. కాని వారే అక్కడ కయ్యానికి కాలుదువ్వితే, మీరు వారిని చంపటానికి వెనుకాడకండి. అవిశ్వాసులకు ఇదే తగిన శిక్ష.

వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా ఉపవాసాల గురించి ఆదేశించాడు. ఇంకా వాటిని వివరించాడు. అంతేకాక రమజాన్ రాత్రులలో తినుట, త్రాగుట గురించి అనుమతించాడు, ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఇతరుల

| | |
|---|---|
| (192) వారు యుద్ధం చేయడం మానుకుంటే అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు అనే విషయం తెలుసుకోండి. | فَإِنِ انْتَهَوْا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿192﴾ |
| (193) పీడన (ఫిత్నా) అంతమయ్యేవరకు, దైవధర్మం స్థాపించబడేవరకు మీరు వారితో యుద్ధం చేస్తూనే ఉండండి. ఒకవేళ వారు దానిని మానుకుంటే, దౌర్జన్యపరులను తప్ప మరెవ్వరినీ శిక్షించకూడదు. | وَقَاتِلُوهُمْ حَتَّىٰ لَا تَكُونَ فِتْنَةٌ وَيَكُونَ الدِّينُ لِلَّهِ ۖ فَإِنِ انْتَهَوْا فَلَا عُدْوَانَ إِلَّا عَلَى الظَّالِمِينَ ﴿193﴾ |
| (194) నిషిద్ధ మాసానికి బదులు నిషిద్ధమాసమే. నిషేధాలన్నింటినీ అందరూ సమానంగా గౌరవించవలసినదే. కనుక మీపై ఎవరన్నా దాడిచేస్తే, మీరూ వారిపై అదేవిధంగా దాడిచెయ్యండి. అయితే అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. దైవభీతి గలవారితోనే అల్లాహ్ ఉంటాడు అనే విషయం తెలుసుకోండి. | الشَّهْرُ الْحَرَامُ بِالشَّهْرِ الْحَرَامِ وَالْحُرُمَاتُ قِصَاصٌ ۚ فَمَنِ اعْتَدَىٰ عَلَيْكُمْ فَاعْتَدُوا عَلَيْهِ بِمِثْلِ مَا اعْتَدَىٰ عَلَيْكُمْ ۚ وَاتَّقُوا اللَّهَ وَاعْلَمُوا أَنَّ اللَّهَ مَعَ الْمُتَّقِينَ ﴿194﴾ |
| (195) అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టండి. చేతులారా మిమ్మల్ని మీరు వినాశంపాలు చేసుకోకండి. మేలు చెయ్యండి. నిస్సందేహంగా మేలు చేసేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు. | وَأَنْفِقُوا فِي سَبِيلِ اللَّهِ وَلَا تُلْقُوا بِأَيْدِيكُمْ إِلَى التَّهْلُكَةِ ۛ وَأَحْسِنُوا ۛ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿195﴾ |

సంపదను అధర్మంగా అనుభవించుట హరామ్ (నిషిద్ధం) అని, హరామ్ ధనం పగలైనా, రాత్రయినా ఎప్పుడూ అనుభవించకూడదని వివరించబడింది. రమజాన్ సంబంధం నెలవంకను చూడటంపై ఉంది. అందువల్ల చంద్రుని గురించి ప్రస్తావిస్తూ చంద్రుని వల్ల ఉపవాసాల సమయముల్లోను, పండుగలలోను, హజ్ సమయాలు తెలుసుకోవడానికి అనేక లాభాలు ఉన్నాయని వివరించబడింది.

**జిహాద్**

జిహాద్ అంటే శక్తి వంచన లేకుండా చేసే ప్రయత్నం, కృషి, సాధన అని అర్థం. అల్లాహ్‌తఆలా ఖుర్‌ఆన్ ద్వారా, జిహాద్ చేసే ఆదేశాన్నిచ్చాడు. అంటే ఖుర్‌ఆన్ సందేశాలను ప్రచారం చేయటంలోను, వ్యాపింపజేయటంలోను, పూర్తి కృషి చేయండి. మహాప్రవక్త (స) పగలు, రాత్రి, ఎల్లప్పుడూ ఖుర్‌ఆన్ సందేశాన్ని వ్యాపింపజేసేవారు. ఇళ్ళల్లో, వీధుల్లో, బజారుల్లో ఖుర్‌ఆన్ సందేశాన్ని వినిపించేవారు. అవిశ్వాసులు బహుదైవారాధకులు మహాప్రవక్తనూ, ముస్లింలను మక్కా నగరంలో అనేక రకాలుగా హింసించారు, బాధించారు. అప్పుడు మహాప్రవక్త (స), ముస్లింలు నిస్సహాయులై మదీనాకు హిజ్రత్ చేసారు (వలసపోయారు). మదీనాలో ముస్లింలు ప్రశాంతంగా జీవితం గడుపుతుండేవారు. ఆ వెంటనే అవిశ్వాసులు బహుదైవారాధకులు యూదులు ముస్లిముల జీవనం దుర్భరం చేసారు. ముస్లిముల ధన, మాన, ప్రాణాలకు ప్రమాదం వాటిల్లింది. ఇంకా ఇస్లామ్ వ్యాప్తిని నిరోధించడానికి, ఇస్లామ్ విడిచిపెట్టడానికి ప్రయత్నాలు

وَاَتِمُّوا الْحَجَّ وَالْعُمْرَةَ لِلّٰهِ ؕ فَاِنْ اُحْصِرْتُمْ فَمَا
اسْتَيْسَرَ مِنَ الْهَدْيِ ۚ وَلَا تَحْلِقُوْا رُءُوْسَكُمْ
حَتّٰى يَبْلُغَ الْهَدْيُ مَحِلَّهٗ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ
مَّرِيْضًا اَوْ بِهٖۤ اَذًى مِّنْ رَّاْسِهٖ فَفِدْيَةٌ مِّنْ صِيَامٍ
اَوْ صَدَقَةٍ اَوْ نُسُكٍ ۚ فَاِذَاۤ اَمِنْتُمْ ٜ فَمَنْ تَمَتَّعَ
بِالْعُمْرَةِ اِلَى الْحَجِّ فَمَا اسْتَيْسَرَ مِنَ الْهَدْيِ ۚ
فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ ثَلٰثَةِ اَيَّامٍ فِى الْحَجِّ
وَسَبْعَةٍ اِذَا رَجَعْتُمْ ؕ تِلْكَ عَشَرَةٌ كَامِلَةٌ ؕ
ذٰلِكَ لِمَنْ لَّمْ يَكُنْ اَهْلُهٗ حَاضِرِى الْمَسْجِدِ
الْحَرَامِ ؕ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْۤا اَنَّ اللّٰهَ شَدِيْدُ
الْعِقَابِ ۧ ﴿196﴾ ع 24 8 8

(196) 'హజ్'ను, 'ఉమ్రహ్'ను అల్లాహ్ సంతోషం కోసం చెయ్యాలని నిశ్చయించుకుంటే, దానిని నెరవేర్చండి. మార్గమధ్యంలో చిక్కుకుంటే మీరు ఇవ్వగలిగిన ఖుర్బానీని అల్లాహ్‌కు సమర్పించండి. ఖుర్బానీ తన స్థానం చేరనంతవరకు మీరు శిరోముండనం చేయించుకోకండి. కాని మీలో ఎవరైనా వ్యాధిగ్రస్తులై లేదా తల బాధకులోనై (ఖుర్బానీ తన స్థానానికి చేరక మునుపే) శిరోముండనం చేయించుకుంటే దానికి పరిహారంగా ఉపవాసం ఉండాలి లేక దానధర్మాలు చెయ్యాలి లేక ఖుర్బానీ ఇవ్వాలి. తరువాత శాంతిభద్రతలు నెలకొన్నట్లయితే (మీరు హజ్‌కు ముందే మక్కా చేరుకున్నట్లయితే) ఈ అవకాశం వినియోగించు కుంటూ హజ్ కాలం వచ్చేవరకు మీలో ఎవరైనా 'ఉమ్రహ్' చేసినట్లయితే, వారు తమ శక్తికి తగినవిధంగా 'ఖుర్బానీ' ఇవ్వాలి. ఖుర్బానీ ఇవ్వలేకపోతే, హజ్ కాలంలో మూడు ఉపవాసాలు, ఇంటికి తిరిగి వచ్చిన పిదప ఏడు ఉపవాసాలు, ఈ విధంగా మొత్తం పది ఉపవాసాలు ఉండాలి. 'మస్జిదె హరామ్'కు సమీపంలో ఇల్లు లేని వారికే ఈ సౌకర్యం వర్తిస్తుంది. అల్లాహ్ ఇచ్చే ఈ ఆజ్ఞలను మీరు ఉల్లంఘించకండి. అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడని మీరు స్పష్టంగా తెలుసుకోండి.

చేయబడ్డాయి. అప్పుడు అల్లాహ్‌తఆలా ముస్లిమ్‌లను కరవాలం ద్వారా జిహాద్ చేసే అనుమతి ఇచ్చాడు ఆ కాలంలో.

ముస్లింలు తాము నమ్మిన ధర్మం కొరకు, తమ ధన మాన ప్రాణాల రక్షణ కొరకు జిహాద్ చేసారు. ఏ ప్రజాస్వామిక దేశంలోనూ జిహాద్ లేదు. ఎందుకంటే ప్రజాస్వామిక దేశంలో ప్రజలకు తమ మతాన్ని అనుసరించే హక్కు ఉంటుంది. నమాజ్ చదవడానికి, రోజా ఉండటానికి, హజ్ చేయటానికి హక్కు ఉంటుంది. మస్జిద్‌లు నిర్మించే హక్కు ఉంది. ఇస్లామ్ సందేశం ప్రచారం చేసే హక్కు ఉంది. అందువల్ల ప్రజాస్వామిక దేశంలో జిహాద్ లేదు.

195. ఒకవేళ మీరు ధర్మ సందేశ ప్రచారంలో తమ ధనం ఖర్చు చేయకపోతే మన రాబోయే తరం ఇస్లాం అంటే ఏమిటో తెలియక అల్లాహ్‌కు సాటి కల్పిస్తుంది. బిద్అత్‌లకు గురవుతుంది. అందువల్ల మనం సత్య ధర్మ సందేశ ప్రచారంలో ధనాన్ని ఖర్చు చేయాలి. ఇదేవిధంగా జాతి అభివృద్ధికి, సాఫల్యానికి, జాతి యొక్క విద్యా సమస్యలను పరిష్కరించటం తప్పనిసరి. దానికొరకు ధనం ఖర్చు చేయాలి. ఉదాహరణకు మద్రాస్‌లోని ఒక ప్రాంతంలో

| | |
|---|---|
| (197) హజ్ మాసాలు నిర్ధారితమై ఉన్నాయి. ఈ నిర్ణీత మాసాలలో హజ్ చేసే సంకల్పం ఉన్న వ్యక్తి అప్రమత్తుడై మెలగాలి. హజ్ సమయంలో అతడు కామచేష్టలకు, దుష్కార్యాలకూ, ఘర్షణలకూ దూరంగా ఉండాలి. మీరు చేసే ఏ పుణ్య కార్యమైనా అది అల్లాహ్‌కు తెలుస్తుంది. హజ్ యాత్రకు ప్రయాణ సామగ్రిని తీసుకెళ్ళండి. భయభక్తులు అన్నిటికంటే ఉత్తమమైన సామగ్రి. కనుక వివేకవంతులారా! నా ఆజ్ఞల్ని ఉల్లంఘించే విషయంలో భయపడండి. | اَلْحَجُّ اَشْهُرٌ مَّعْلُوْمٰتٌ ۚ فَمَنْ فَرَضَ فِيْهِنَّ الْحَجَّ فَلَا رَفَثَ وَلَا فُسُوْقَ ۙ وَلَا جِدَالَ فِى الْحَجِّ ؕ وَمَا تَفْعَلُوْا مِنْ خَيْرٍ يَّعْلَمْهُ اللّٰهُ ؕ وَتَزَوَّدُوْا فَاِنَّ خَيْرَ الزَّادِ التَّقْوٰى ۚ وَاتَّقُوْنِ يٰٓاُولِى الْاَلْبَابِ ﴿197﴾ |
| (198) హజ్ యాత్రతో పాటు మీరు మీ ప్రభువు అనుగ్రహం అన్వేషిస్తే అందులో దోషం లేదు. 'అరఫాత్' నుండి బయలుదేరి, 'మష్అరె హరామ్' (ముజ్‌దలిఫా) వద్ద ఆగి అల్లాహ్‌ను స్మరించండి. అల్లాహ్ మీకు బోధించిన విధంగా ఆయనను స్మరించండి. వాస్తవానికి మీరు పూర్వం మార్గం తప్పి నడిచేవారు. | لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ اَنْ تَبْتَغُوْا فَضْلًا مِّنْ رَّبِّكُمْ ؕ فَاِذَآ اَفَضْتُمْ مِّنْ عَرَفٰتٍ فَاذْكُرُوا اللّٰهَ عِنْدَ الْمَشْعَرِ الْحَرَامِ ۖ وَاذْكُرُوْهُ كَمَا هَدٰٮكُمْ ۚ وَاِنْ كُنْتُمْ مِّنْ قَبْلِهٖ لَمِنَ الضَّآلِّيْنَ ﴿198﴾ |

ముస్లిమేతరుల ఒక స్కూలులో 500 మంది ముస్లిం విద్యార్థులు విద్య అభ్యసిస్తూ ఉండేవారు. ఆ స్కూలు వారు ముస్లిం విద్యార్థులను తమ స్కూలు నుండి తీసేసారు. దీనివల్ల అక్కడి ముస్లింలు "ఇప్పుడు మన పిల్లల భవిష్యత్ ఏమిటి?" అని ఆందోళనకు గురయ్యారు. మన ముస్లింల స్కూలు లేదే అని విచారించారు. ఆ ప్రాంతానికి చెందిన ముస్లింలందరూ కలిసి ఒక ముస్లిం ధనవంతుని వద్దకు వెళ్ళారు. అతని పేరు సి. అబ్దుల్ హకీమ్. జరిగినదంతా అతనికి వినిపించారు. ఒక స్కూలు ఆవశ్యకత చాలా ఉందని విజ్ఞప్తి చేశారు.. స్కూలు లేకపోతే ముస్లింలు చాలా నష్టపోతారని చెప్పారు. వెంటనే ఆయన ఒక ఫంక్షన్ హాల్ కొని దాన్ని స్కూల్‌గా మార్చారు. దానికి ముస్లిం హైస్కూలు అని పేరు పెట్టారు. ఈ స్కూలు సుమారు 60 లేదా 70 సంవత్సరాల నుండి నడుస్తోంది. ఇప్పుడు ఈ స్కూలులో 2000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సి. అబ్దుల్ హకీమ్ గారు తన ధనాన్ని ముస్లిం జాతి అభ్యున్నతికి ఖర్చు చేసారు. అల్‌హందులిల్లాహ్ అప్పటి నుండి ఇప్పటి వరకు లక్షకన్నా ఎక్కువమంది విద్యార్థులకు దీనివల్ల లాభం కలిగింది.

196. వలిల్లాహి అలన్నాసి హిజ్జుల్ బైతి మనిస్తతాఅ ఇలైహి సబీలా (ఆలి ఇమ్రాన్ : 97) ఎవరైతే కాబతుల్లాహ్ వరకు వెళ్ళగలరో వారిపై హజ్ విధించబడింది. ఖాల అల్‌హజ్జుమర్రతన్ ఫమన్ జాద ఫహువ తతవ్వుఉన్. హజ్ కేవలం ఒకేసారి విధించబడింది. ఒకటికి మించి ఎక్కువసార్లు చేస్తే అది నఫిల్ ప్రార్థన అవుతుంది. (అబూదావూద్ – హ.నెం. 1514)

ఖాల మన్ హజ్జ లిల్లాహి ఫలమ్‌యర్‌ఫస్ వలమ్ యఫ్‌సుఖ్ రజ అక యౌమిన్ వలదత్‌హు ఉమ్ముహు. (సహీహ్ బుఖారీ – హ.నెం.1424)

ثُمَّ اَفِيۡضُوۡا مِنۡ حَيۡثُ اَفَاضَ النَّاسُ
وَاسۡتَغۡفِرُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿199﴾

(199) తరువాత ప్రజలంతా ఏ స్థలం నుండి వెనుకకు మరలుతారో, అదే స్థలం నుండి మీరూ మరలండి. క్షమించమని అల్లాహ్‌ను వేడుకోండి. నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించే వాడూను.

فَاِذَا قَضَيۡتُمۡ مَّنَاسِكَكُمۡ فَاذۡكُرُوا اللّٰهَ
كَذِكۡرِكُمۡ اٰبَآءَكُمۡ اَوۡ اَشَدَّ ذِكۡرًا ؕ فَمِنَ النَّاسِ
مَنۡ يَّقُوۡلُ رَبَّنَآ اٰتِنَا فِى الدُّنۡيَا وَمَا لَهٗ فِى
الۡاٰخِرَةِ مِنۡ خَلَاقٍ ﴿200﴾

(200) మీ హజ్ విధులను ముగించిన తరువాత, మీరు మీ తాత ముత్తాతలను పూర్వం స్మరించే విధంగా, దానికంటే అధికంగా అల్లాహ్‌ను స్మరించండి. (కాని అల్లాహ్‌ను స్మరించేవారిలో కూడా ఎంతో వ్యత్యాసం ఉంది). వారిలో కొందరు, "మా ప్రభూ! మాకు ఈ లోకంలోనే అన్నీ ప్రసాదించు" అని ప్రార్థిస్తారు. అలాంటివారికి పరలోకంలో ఏ భాగమూ లేదు.

وَمِنۡهُمۡ مَّنۡ يَّقُوۡلُ رَبَّنَآ اٰتِنَا فِى الدُّنۡيَا حَسَنَةً
وَّفِى الۡاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ ﴿201﴾

(201) మరికొందరు ఈవిధంగా ప్రార్థిస్తారు : "మా ప్రభూ! ఇహలోకంలోనూ, పరలోకంలోనూ మాకు మంచిని ప్రసాదించు. మమ్మల్ని నరకబాధ నుండి కాపాడు."

اُولٰٓـئِكَ لَهُمۡ نَصِيۡبٌ مِّمَّا كَسَبُوۡا ؕ وَاللّٰهُ سَرِيۡعُ
الۡحِسَابِ ﴿202﴾

(202) ఇలాంటి వారు తమ సంపాదనకు అనుగుణంగా (ఉభయ లోకాలలో) తమ వాటాను పొందుతారు. లెక్క తేల్చటానికి అల్లాహ్‌కు ఎంతోసేపు పట్టదు.

وَاذۡكُرُوا اللّٰهَ فِىۡۤ اَيَّامٍ مَّعۡدُوۡدٰتٍ ؕ فَمَنۡ تَعَجَّلَ فِىۡ
يَوۡمَيۡنِ فَلَاۤ اِثۡمَ عَلَيۡهِ ۚ وَمَنۡ تَاَخَّرَ فَلَاۤ اِثۡمَ
عَلَيۡهِ ۙ لِمَنِ اتَّقٰى ؕ وَاتَّقُوا اللّٰهَ وَاعۡلَمُوۡۤا اَنَّكُمۡ
اِلَيۡهِ تُحۡشَرُوۡنَ ﴿203﴾

(203) మీరు అల్లాహ్ నామ స్మరణలో గడుపవలసిన రోజులు లెక్కకు కొన్ని మాత్రమే. త్వరగా రెండు రోజులలోనే ఇక్కడ నుండి తిరిగి వెళ్ళితే, అది ఏమాత్రం దోషం కాదు. ఎవరైనా ఇంకా కొంతకాలం ఉండి తిరిగివెళ్ళినా తప్పులేదు. అయితే ఆ దినాలను అతడు భయభక్తులతో గడపాలి. అల్లాహ్‌పట్ల అవిధేయతకు దూరంగా ఉండండి. ఒకరోజు మీరంతా ఆయన సన్నిధిలో సమావేశపరచ బడతారని బాగా తెలుసుకోండి.

ఎవరు కామ చేష్టలకు, దుష్కార్యాలకు దూరంగా ఉండి, హజ్ చేస్తాడో అతని పాపాలన్నీ ప్రక్షాళనమై తల్లి గర్భం నుండి జన్మించినప్పటి వాని వలె తిరిగి వస్తాడు.

ఖాల అల్‌హజ్జుల్ మబ్‌రూర్ లైస లహు జజా ఉన్ ఇల్లల్ జన్నహ్. (సహీహ్ బుఖారీ – హ.నెం.1650) మహాప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "హజ్జె మబ్‌రూర్‌కు బదులు స్వర్గం తప్ప మరొకటి కాదు." (హజ్ మబ్‌రూర్ అంటే భక్తిశ్రద్ధలతో మహాప్రవక్త సున్నత్ ప్రకారం చేయబడిన హజ్ అని అర్థం).

రసూలుల్లాహ్ (స) ఇలా ఆదేశించారు : "హజ్ చేద్దామని నిర్ణయించుకున్న వ్యక్తి హజ్ చేయడంలో త్వరపడాలి. ఎందుకంటే అతని ఆరోగ్యం చెడిపోవచ్చు. వాహనం అందుబాటులో ఉండకపోవచ్చు. మార్గం కష్టతరం అయిపోవచ్చు. ప్రస్తుతం ఉన్న ధనం ఉండకపోవచ్చు. ఇతర ఏ కారణమైనా కావచ్చు. (ఇబ్నెమాజ)

నోట్ : పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పలేము. బైతుల్లాహ్ హజ్ చేసే సౌభాగ్యం చేజారిపోవచ్చు. అందువల్ల హజ్ చేయడంలో త్వరపడండి.

హజ్రత్ హసన్ ఇలా ప్రవచించారు : ఉమర్ (ర) ఇలా అన్నారు. నగరాలలో గూఢచారులను పంపిద్దామనుకుంటున్నాను. ఎవరు ధనం ఉండి కూడా, హజ్ వారిపై విధి అయిన తరువాత కూడా వారు హజ్ చేయటం లేదో వారిపై పన్ను విధించాలని అనుకుంటున్నాను. పన్ను అనేది ముస్లిమేతరులపై విధిస్తారు. వీరు ముస్లిములే అయితే వారు హజ్ చేయాలి. వీరు హజ్ చేయడం లేదు. అంటే వీరు ముస్లింలు కారు. ఎవరు మక్కా వెళ్ళగలరో అతనిపై హజ్ విధించబడింది. ఈనాడు చాలామంది ముస్లింలు మక్కా వెళ్ళే శక్తి కలిగి యున్నారు. వారు తప్పక హజ్ చేయాలి. ఓ ధనవంతులారా! లక్షల ఆస్తి అమ్మి, అప్పుచేసి వ్యాపారం చేస్తారు. కాని హజ్ చేద్దామని ఏనాడూ ఆలోచించరు. కొందరి నెలసరి ఆదాయం లక్షల్లో ఉంది. వాళ్ళు దాన్ని ఖర్చు చేస్తారు. ఆస్తిపాస్తులు కొంటారు. కాని హజ్ గురించి ఆలోచించరు. కొందరు తమ పిల్లల పెళ్ళిళ్ళు ముందు జరగాలని, తరువాత హజ్ చేద్దామని అనుకుంటారు. మరికొందరు హజ్ గురించి ఇప్పుడే తొందరెందుకు? వెంట్రుకలు తెల్లబడిన తరువాత చేద్దామని అనుకుంటారు. ఇవన్నీ అనవసరమైన ఆలోచనలు. హజ్ విధిని నిర్వహించడం చాలా గొప్ప ఆరాధన.

హజ్ చేయడం వల్ల పాపాలన్నీ క్షమించబడతాయి. ఇంకా హజ్‌కి ప్రతిఫలం స్వర్గమే.

ఉమ్‌రహ్ హజ్ ఇంకోవిధంగా కూడా ఉంది. దాన్ని హజ్జె అస్‌గర్ అని కూడా అంటారు. హజ్ మరియు ఉమ్‌రహ్‌లో భేదం ఉంది. హజ్ అనేది జిల్‌హజ్జహ్ 8 – 13 తేదీల మధ్య చేయబడుతుంది. కాని ఉమ్‌రహ్ ఇతర రోజుల్లో ఎప్పుడైనా చేయవచ్చు. అయితే ఉమ్‌రహ్‌కు కూడా ఇదేవిధంగా ఇహ్‌రామ్ ధరించాలి. అదేవిధంగా సఫామర్వాల సయీ చేయబడుతుంది. ఇంకా అదేవిధంగా తవాఫ్ చేయబడుతుంది. హజ్‌లో ఖుర్‌బానీ మరియు వుఖుఫె అరఫహ్ ఉంది. కాని ఉమ్‌రాహ్‌లో లేదు. హజ్ ఒక సామూహిక ప్రార్థన. కాని ఉమ్‌రహ్ వ్యక్తిగత ప్రార్థన. రసూలుల్లాహ్ హిజ్రీ 7వ సంవత్సరంలో ఉమ్‌రహ్ చేసారు.

197. ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అన్నారు : ఒకసారి యమన్ వాళ్ళు హజ్ కొరకు వచ్చారు. వారు తమతో పాటు ప్రయాణ సామగ్రి తేలేదు. ఇంకా మేం అల్లాహ్‌పై భారం వేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా అల్లాహ్ ఈ ఆయత్ అవతరింపజేసాడు. (బుఖారీ–హ.నెం.1426)

అల్లాహ్‌పై భారంవేసే ఈ పద్ధతి సరైనది కాదు. హజ్‌కి బయలుదేరినప్పుడు ప్రయాణ ఏర్పాట్లన్ని చేసుకోండి. ఆ తరువాత అల్లాహ్‌పై భారం వేయండి. మీ వంతు బాధ్యత నిర్వర్తించండి. ఆపై అల్లాహ్‌ను నమ్మండి.

198. ఇబ్నె అబ్బాస్ (ర) ఇలా అన్నారు : ఉకాజ్, మజ్‌న – ఈ రెండు అజ్ఞాన కాలపు ప్రముఖ మార్కెట్లు. ప్రజలు హజ్ కాలంలో వ్యాపారం చేయడాన్ని పాపంగా పరిగణించేవారు. దీన్ని గురించి సహాబా రసూలుల్లాహ్(స)ను ప్రశ్నించారు. ఆ వెంటనే హజ్ సందర్భంగా వ్యాపారం చేయటంలో ఎలాంటి పాపం లేదని ఈ ఆయత్ అవతరించింది. (సహీహ్ బుఖారీ – హ.నెం.1909, 1956)

(204) మానవుల్లోని కొందరి మాటలు ఇహలోక జీవితంలో నిన్ను ఎంతో రంజింపచేస్తాయి. తన మనసులో ఉన్నదాన్ని గురించి అతడు అల్లాహ్‌ను మాటిమాటికి సాక్షిగా నిలబెడతాడు. వాస్తవానికి అతడు జగడాలమారి.

وَمِنَ النَّاسِ مَنۡ يُّعۡجِبُكَ قَوۡلُهٗ فِى الۡحَيٰوةِ الدُّنۡيَا وَيُشۡهِدُ اللّٰهَ عَلٰى مَا فِىۡ قَلۡبِهٖ ۙ وَهُوَ اَلَدُّ الۡخِصَامِ ﴿204﴾

(205) అతడికి అధికారం లభించినప్పుడు అతడు లోకంలో కల్లోల వ్యాప్తికి, పంట పొలాల విధ్వం సానికీ, మానవ జాతి వినాశానికీ నిత్యం పాల్పడ తాడు. అల్లాహ్ కల్లోలాన్ని ఏమాత్రం సహించడు.

وَاِذَا تَوَلّٰى سَعٰى فِى الۡاَرۡضِ لِيُفۡسِدَ فِيۡهَا وَيُهۡلِكَ الۡحَرۡثَ وَالنَّسۡلَ ؕ وَاللّٰهُ لَا يُحِبُّ الۡفَسَادَ ﴿205﴾

(206) "అల్లాహ్‌కు భయపడు" అని అతనితో అన్నప్పుడు, అహంభావం అతడిని పాప కార్యం వైపునకు పోయేలా చేస్తుంది. అలాంటి వారికి తగిన స్థలం నరకమే. అది మహా చెడ్డ నివాసం.

وَاِذَا قِيۡلَ لَهُ اتَّقِ اللّٰهَ اَخَذَتۡهُ الۡعِزَّةُ بِالۡاِثۡمِ فَحَسۡبُهٗ جَهَنَّمُ ؕ وَلَبِئۡسَ الۡمِهَادُ ﴿206﴾

(207) మరో వైపు మానవుల్లోనే మరికొందరు అల్లాహ్ సంతోషం పొందటానికే తన పూర్తి జీవితాన్ని అంకితం చేస్తారు. అల్లాహ్ అటువంటి తన దాసుల పట్ల అమిత వాత్సల్యం గలవాడు.

وَمِنَ النَّاسِ مَنۡ يَّشۡرِىۡ نَفۡسَهُ ابۡتِغَآءَ مَرۡضَاتِ اللّٰهِ ؕ وَاللّٰهُ رَءُوۡفٌ ۢ بِالۡعِبَادِ ﴿207﴾

(208) విశ్వాసులారా! మీరు పూర్తిగా ఇస్లామ్‌లో ప్రవేశించండి. షైతాను అడుగుజాడలు త్రొక్కకండి. వాడు బద్ధశత్రువు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا ادۡخُلُوۡا فِى السِّلۡمِ كَآفَّةً ۖ وَّلَا تَتَّبِعُوۡا خُطُوٰتِ الشَّيۡطٰنِ ؕ اِنَّهٗ لَكُمۡ عَدُوٌّ مُّبِيۡنٌ ﴿208﴾

(209) స్పష్టమైన హితోపదేశాలు మీ వద్దకు వచ్చిన తరువాత కూడా మళ్ళీ తప్పటడుగువేస్తే, అల్లాహ్ సర్వశక్తిమంతుడూ, వివేక సంపన్నుడన్న విషయం బాగా తెలుసుకోండి.

فَاِنۡ زَلَلۡتُمۡ مِّنۡۢ بَعۡدِ مَا جَآءَتۡكُمُ الۡبَيِّنٰتُ فَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ عَزِيۡزٌ حَكِيۡمٌ ﴿209﴾

(210) మేఘాల నీడలలో దూతలు తమ వద్దకు రావాలనీ, అల్లాహ్ వారి ముందు స్వయంగా ప్రత్యక్షమై వారిని గురించి తీర్పు చెప్పే సమయం కోసం వారు వేచి ఉన్నారని దాని అర్థమా? చివరకు అన్ని వ్యవహారాలూ అల్లాహ్ వైపునకే మరలుతాయి.

هَلۡ يَنۡظُرُوۡنَ اِلَّاۤ اَنۡ يَّاۡتِيَهُمُ اللّٰهُ فِىۡ ظُلَلٍ مِّنَ الۡغَمَامِ وَالۡمَلٰٓـئِكَةُ وَقُضِىَ الۡاَمۡرُ ؕ وَاِلَى اللّٰهِ تُرۡجَعُ الۡاُمُوۡرُ ﴿210﴾ ع 25 14 9

| | |
|---|---|
| (211) మేము ఎన్ని స్పష్టమైన సూచనలు వారికి చూపించామో ఇస్రాయీలు వంశీయులను అడగండి. ఇంకా, అల్లాహ్ అనుగ్రహ భాగ్యం కలిగిన తరువాత దాన్ని దౌర్భాగ్యంగా మార్చుకునే వారిని అల్లాహ్ ఎంత కఠినంగా శిక్షిస్తాడో కూడా వారిని అడగండి. | سَلْ بَنِيٓ اِسْرَآءِيْلَ كَمْ اٰتَيْنٰهُمْ مِّنْ اٰيَةٍۢ بَيِّنَةٍ ؕ وَمَنْ يُّبَدِّلْ نِعْمَةَ اللّٰهِ مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُ فَاِنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ﴿211﴾ |
| (212) అవిశ్వాస వైఖరిని అవలంబించిన వారికి ఇహలోక జీవితం అందమైనదిగా కనిపించేలా చేయబడింది. వారు విశ్వాస వైఖరి అవలంబించిన వారిని పరిహసిస్తారు. కాని తీర్పుదినం నాడు భయభక్తులు కలవారే వారి కంటే ఉన్నత స్థానంలో ఉంటారు. ఇక ఐహిక సంపదనైతే, తాను కోరిన వారికి లెక్కలేకుండా అల్లాహ్ ప్రసాదిస్తాడు. | زُيِّنَ لِلَّذِيْنَ كَفَرُوا الْحَيٰوةُ الدُّنْيَا وَيَسْخَرُوْنَ مِنَ الَّذِيْنَ اٰمَنُوْا ۘ وَالَّذِيْنَ اتَّقَوْا فَوْقَهُمْ يَوْمَ الْقِيٰمَةِ ؕ وَاللّٰهُ يَرْزُقُ مَنْ يَّشَآءُ بِغَيْرِ حِسَابٍ ﴿212﴾ |

వెనుకటి ఆయత్‌లలో రోజా, సదఖా మరియు హజ్ గురించి వివరించబడింది. వాటి ద్వారా మానవుని విశ్వాసం, నైతికత వృద్ధిచెందుతాయి. ఈ ఆయత్‌లలో మోమిన్ మరియు మునాఫిక్‌ల గురించి ప్రస్తావించబడింది. (205 – 206). కపటాచారులను మునాఫిక్‌లు అంటారు. వీరు మంచిని ప్రదర్శిస్తారు. కాని వారు చెడ్డవారై ఉంటారు. ఇస్లామ్‌ని ప్రదర్శిస్తారు. కాని వారు అవిశ్వాసులయి ఉంటారు.

207. ఒక మునాఫిక్ గురించి పై ఆయత్‌లలో వివరించబడింది. ఈ ఆయత్‌లలో మోమిన్ గురించి అల్లాహ్ కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసేవారే సత్యమైన మోమిన్ మరియు ముస్లిమ్. ఇస్లామ్ కొరకు తమ ధనాన్ని ఖర్చు చేసేవారు. తమ ప్రాణాల్ని త్యాగం చేసేవారు – వీరే ముస్లిములు. ఈ ఆయత్ సుహైబ్ రూమీ అనే సహాబి గురించి అవతరించబడింది. ఆయన మక్కా నుండి హిజ్రత్ చేసి మదీనా వెళ్తున్నప్పుడు అవిశ్వాసులు, ముష్రికులు ఆయన్ని అడ్డగించారు. అప్పుడు సుహైబ్ రూమీ (రజి) వాహనంపై నుండి దిగి విల్లమ్ములను తన చేతిలోకి తీసుకొని ఇలా అన్నారు –

“ఓ అవిశ్వాసులారా! మీకు తెలుసు, నా బాణం గురి తప్పదని. నా వద్ద ఈ బాణాలు ఉన్నంతవరకు నన్ను మీరు ఏం చేయలేరు. నా వద్ద బాణాలు అయిపోయినా నా వద్ద ఖడ్గం ఉంది. ఈ ఖడ్గం నా చేతిలో ఉన్నంత వరకు మీరు నా దగ్గరకు రాలేరు.” అప్పుడు అవిశ్వాసులు ఇలా అన్నారు – నీవు ఇక్కడికి వచ్చినప్పుడు పేదవాడవు. ఇప్పుడు నీవు ధనవంతుడవు. నీవు ఇక్కడ సంపాదించిన ధనం అంతా మాకు ఇచ్చి వెళ్ళు. సుహైబ్ రూమీ (రజి) తన సంపాదనంతా వారికి ఇచ్చివేసి మదీనా వెళ్లిపోయారు. అప్పుడు రసూలుల్లాహ్ (స) ఇలా అన్నారు, “సుహైబ్ చేసిన వ్యాపారం చాలా లాభసాటి వ్యాపారం.” అంటే అల్లాహ్ మార్గంలో తన సంపదనంతా త్యాగం చేసి మదీనా వచ్చారని భావం.

208, 209. ఇస్లాంను పూర్తిగా ఆచరించమని విశ్వాసులకు బోధించబడుతుంది. మీకు ఇష్టం వచ్చిన వాటిపై అమలు చేయడం, ఇష్టం లేని వాటిని వదిలేయడం, లాభం ఉన్న వాటిని అమలుచేయడం, నష్టం ఉన్న

كَانَ النَّاسُ اُمَّةً وَّاحِدَةً ۗ فَبَعَثَ اللّٰهُ النَّبِيّٖنَ مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ ۖ وَاَنْزَلَ مَعَهُمُ الْكِتٰبَ بِالْحَقِّ لِيَحْكُمَ بَيْنَ النَّاسِ فِيْمَا اخْتَلَفُوْا فِيْهِ ؕ وَمَا اخْتَلَفَ فِيْهِ اِلَّا الَّذِيْنَ اُوْتُوْهُ مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُمُ الْبَيِّنٰتُ بَغْيًۢا بَيْنَهُمْ ۚ فَهَدَى اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا لِمَا اخْتَلَفُوْا فِيْهِ مِنَ الْحَقِّ بِاِذْنِهٖ ؕ وَاللّٰهُ يَهْدِىْ مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿213﴾

(213) ప్రారంభంలో మానవులంతా ఒకే మార్గం అనుసరించారు. (కాని తరువాత అభిప్రాయభేదాలు ఉత్పన్నమయ్యాయి). అప్పుడు అల్లాహ్ ప్రవక్తలను పంపాడు. వారు సత్యమార్గంలో నడిచేవారికి శుభవార్తలు తెలిపేవారు. వక్రమార్గం అనుసరిస్తే దుష్ఫలితాలు కలుగుతాయని హెచ్చరిక చేసేవారు. వారితో పాటు సత్యమైన గ్రంథాన్ని కూడ పంపాడు. సత్యం గురించి ప్రజలలో ఉత్పన్నమైన విభేదాలు పరిష్కరించటానికి, ఈ విభేదాలను సృష్టించిన వారు సత్యజ్ఞానం ప్రసాదింపబడినవారే. స్పష్టమైన హితోపదేశాలు పొందిన తరువాత కూడ వారు కేవలం పరస్పరం అన్యాయం చేసుకునే ఉద్దేశ్యంతో అసలు సత్యాన్ని వదలి విభిన్న పద్ధతులను సృష్టించు కున్నారు. అయితే ప్రవక్తలను విశ్వసించిన వారికి అల్లాహ్ తన అనుమతితో ప్రజలు వివాదపడిన సత్యాన్ని పొందేమార్గం చూపాడు. అల్లాహ్ తాను కోరిన వారికి రుజుమార్గం చూపుతాడు.

వాటిని వదిలేయడం అనేది ఈమాన్ మరియు ఇస్లాం కానే కాదు. ఇస్లామ్ అంటే అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆజ్ఞలను పూర్తిగా పాలించడం మాత్రమే. దేన్ని గురించి అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆజ్ఞాపిస్తారో దాన్ని చేయాలి. వేటినుండి వారిస్తారో వాటికి దూరంగా ఉండాలి. అందులో మన లాభ నష్టాలను చూడకూడదు. అల్లాహ్ మరియు ప్రవక్త యొక్క తీర్పును శిరసావహించాలి – మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా సరే. కొందరు ఇస్లామ్ అంటే మస్జిద్‌లో నమాజ్ చేయటం, ఉపవాసాలు ఉంచటం వరకే సరిపెట్టుకున్నారు. వ్యాపారంలో ఇస్లాం లేదని, తమకు ఇష్టం వచ్చినట్లు మోసం చేయవచ్చుని, కొలతలలో, తూనికలలో మోసం చేయవచ్చని, వివాహాల్లో ఇస్లాం అవసరం లేదని, వివాహాల్లో తమ ఇష్టం వచ్చినట్లు ఆచారాలను సృష్టించవచ్చుని, పెళ్ళికొడుకు కట్నం తీసుకోవచ్చుని, పూల హారాలు, మూఢాచారాలు, ధనం ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేయవచ్చునీ, వివాహాల్లో పాటలు, డాన్స్, బ్యాండ్‌లు మొదలైనవి తప్పకుండా ఉండాలని, వివాహంలో మహర్ అప్పుగా, కట్నం నగదుగా ఉండవచ్చుని వివాహ విషయాలు అల్లాహ్ మరియు ప్రవక్తకు ఇష్టం ఉన్నా లేకున్నా మనకు ఇష్టంగా ఉండాలనీ కొందరు భావిస్తున్నారు. ఇలాంటి ఇస్లాం ఇస్లామ్ కాదు. కుఫ్ర్ అవుతుంది. ఇలాంటి ఆలోచన కూడా పాపమే. ముస్లిమ్ యొక్క పూర్తి జీవితం ఇస్లాం పరిధిలో ఉండాలి. ఒక ముస్లిమ్ జీవితాంతం ఇస్లామ్‌కు అనుగుణంగా లేకపోతే అది షైతాన్‌ను అనుసరించటమే అవుతుంది. మౌలానా ఆజాద్ దీన్ని గురించి ఇలా అంటున్నారు : ఈమాన్ యొక్క శుభాలు, సాఫల్యాలు పొందాలంటే కేవలం ఇస్లాం స్వీకరిస్తే చాలదు. దాన్ని పూర్తి విశ్వాసంతో పాటు పూర్తి ఆచరణకు సిద్ధపడాలి.

اَمۡ حَسِبۡتُمۡ اَنۡ تَدۡخُلُوا الۡجَنَّةَ وَلَمَّا يَاۡتِكُمۡ
مَّثَلُ الَّذِيۡنَ خَلَوۡا مِنۡ قَبۡلِكُمۡ ؕ مَسَّتۡهُمُ
الۡبَاۡسَآءُ وَالضَّرَّآءُ وَزُلۡزِلُوۡا حَتّٰى يَقُوۡلَ الرَّسُوۡلُ
وَالَّذِيۡنَ اٰمَنُوۡا مَعَهٗ مَتٰى نَصۡرُ اللّٰهِ ؕ اَلَاۤ اِنَّ نَصۡرَ
اللّٰهِ قَرِيۡبٌ ﴿214﴾

(214) స్వర్గ ప్రవేశం అంత సులభంగా లభిస్తుందని మీరు భ్రమపడుతున్నారా? మీకు పూర్వం విశ్వాసులకు సంభవించినవన్నీ ఇంకా మీకు సంభవించనేలేదే! వారిపై ఆపదలు, ఎనలేని వ్యధలు విరుచుకుపడ్డాయి, వారు కుదిపివేయబడ్డారు. చివరకు అప్పటి ప్రవక్త, విశ్వాసులైన అతని అనుచరులు "అల్లాహ్ సహాయం ఇంకా ఎప్పుడొ స్తుంది" అని ఆక్రోశించారు. అప్పుడు, "అదిగో, అల్లాహ్ సహాయం సమీపంలోనే ఉంది" అని వారిని ఓదార్చటం జరిగింది.

يَسۡـئَلُوۡنَكَ مَاذَا يُنۡفِقُوۡنَ ؕ قُلۡ مَاۤ اَنۡفَقۡتُمۡ مِّنۡ
خَيۡرٍ فَلِلۡوَالِدَيۡنِ وَالۡاَقۡرَبِيۡنَ وَالۡيَتٰمٰى
وَالۡمَسٰكِيۡنِ وَابۡنِ السَّبِيۡلِ ؕ وَمَا تَفۡعَلُوۡا مِنۡ
خَيۡرٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيۡمٌ ﴿215﴾

(215) "మేము ఏమి ఖర్చు చెయ్యాలి" అని జనులు అడుగుతున్నారు. "మీరు ఏమి ఖర్చుచేసినా దానిని మీ తల్లిదండ్రుల కొరకూ, బంధువుల కొరకూ, అనాధలు, నిరుపేదలు, బాటసారుల కొరకూ ఖర్చు చెయ్యండి. మీరు ఏ మేలు చేసినా, అది అల్లాహ్‌కు తెలుస్తుంది" అని వారికి చెప్పండి.

كُتِبَ عَلَيۡكُمُ الۡقِتَالُ وَهُوَ كُرۡهٌ لَّكُمۡ ۚ وَعَسٰۤى
اَنۡ تَكۡرَهُوۡا شَيۡـئًا وَّهُوَ خَيۡرٌ لَّكُمۡ ۚ وَعَسٰۤى اَنۡ
تُحِبُّوۡا شَيۡـئًا وَّهُوَ شَرٌّ لَّكُمۡ ؕ وَاللّٰهُ يَعۡلَمُ وَاَنۡتُمۡ
لَا تَعۡلَمُوۡنَ ﴿216﴾ ع 26 6 10

(216) యుద్ధం చెయ్యండి అని మీకు ఆజ్ఞాపించబడింది. అయితే అది మీకు ఇష్టంగా లేదు. మీకు నచ్చని విషయమే మీకు లాభకరం కావచ్చు; మీకు నచ్చే విషయమే మీకు నష్టకరం కావచ్చు. ఈ వాస్తవం అల్లాహ్‌కు తెలుసు. మీకు తెలియదు.

**213. సిరాతె ముస్తఖీమ్ అంటే ఐకమత్యం అని అర్థం**

ఏ జాతి అయినా సిరాతె ముస్తఖీమ్ (రుజుమార్గం) పైన నడిస్తే తన గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఈ ఆయత్‌లో సిరాతె ముస్తఖీమ్ అంటే ఐకమత్యం అని అర్థం. ముస్లింలంతా ఐకమత్యంగా ఉంటేనే గెలుస్తారు. ఈనాడు ముస్లిముల ఈ దురవస్థకు చాలా వరకు వారి విభేదాలే కారణం. ముస్లిములు తమ విభేదాన్ని వీడితే ఏకం కాగలరు. ఐకమత్యంలో గౌరవం, గెలుపు, అభివృద్ధి మరియు మంచి ఉన్నాయి.

ఈ ఆయత్‌లో భేదాభిప్రాయాల్ని తొలగించటానికే అల్లాహ్ ఖుర్‌ఆన్‌ని అవతరింపజేసాడు. మరియు ప్రవక్తని పంపాడు అని అల్లాహ్‌తఆలా తెలిపాడు. ముస్లిములు తమ దృష్టిని అల్లాహ్ గ్రంథమైన ఖుర్‌ఆన్ వైపు మరియు ప్రవక్త ఆదేశాలు అయిన ప్రామాణిక హదీసుల వైపు మళ్ళిస్తే భేదాభిప్రాయాలన్నీ తొలగిపోతాయి.

يَسْـَٔلُوْنَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ قِتَالٍ فِيْهِ ؕ قُلْ قِتَالٌ فِيْهِ كَبِيْرٌ ؕ وَصَدٌّ عَنْ سَبِيْلِ اللّٰهِ وَكُفْرٌۢ بِهٖ وَالْمَسْجِدِ الْحَرَامِ ۗ وَاِخْرَاجُ اَهْلِهٖ مِنْهُ اَكْبَرُ عِنْدَ اللّٰهِ ۚ وَالْفِتْنَةُ اَكْبَرُ مِنَ الْقَتْلِ ؕ وَلَا يَزَالُوْنَ يُقَاتِلُوْنَكُمْ حَتّٰى يَرُدُّوْكُمْ عَنْ دِيْنِكُمْ اِنِ اسْتَطَاعُوْا ؕ وَمَنْ يَّرْتَدِدْ مِنْكُمْ عَنْ دِيْنِهٖ فَيَمُتْ وَهُوَ كَافِرٌ فَاُولٰٓئِكَ حَبِطَتْ اَعْمَالُهُمْ فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ وَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿217﴾

(217) నిషిద్ధ మాసంలో యుద్ధం చెయ్యటాన్ని గురించి ప్రజలు నిన్ను అడుగుతున్నారు. వారికి ఇలా సమాధానం చెప్పు : "ఆ మాసంలో యుద్ధం చెయ్యటం మహా నేరమే. కాని అల్లాహ్ మార్గంలో అవరోధాలు కల్పించటం, అల్లాహ్‌ను తిరస్కరించటం, అల్లాహ్ ఆరాధకులను 'మస్జిదె హరామ్'ను దర్శించకుండా ఆటంకపరచటం, అందులో ఉండే వారిని బయటికి గెంటివెయ్యటం అల్లాహ్ దృష్టిలో అంతకంటే గొప్ప నేరం. ఇంకా, హింస ద్వారా పరధర్మాన్ని అణచటం రక్తపాతం కంటే అత్యంత తీవ్రమైన నేరం." మిమ్మల్ని మీ ధర్మాన్నుండి మళ్ళించగలగటం వారికి సాధ్యపడితే, వారు అంతవరకు మీతో యుద్ధం చేస్తూనే పోతారు. మీలో ఎవరైనా తన ధర్మాన్ని పరిత్యజించి, అవిశ్వాసస్థితిలో మరణిస్తే, అతడు చేసిన సత్కార్యాలన్నీ ఇహపర లోకాలలో వృధా అవుతాయి. అటువంటి వారంతా నరకవాసులు. నరకంలో వారు శాశ్వతంగా ఉంటారు.

ఉదాహరణకు ముహర్రమ్ నెల శుభాలు కలదా? అశుభం కలదా? దీన్ని గురించి మనం ఖుర్ఆన్ మరియు హదీసులపై దృష్టి సారిస్తే వాటిలో ముహర్రమ్ నెల శుభాల నెల అని ఉంది. ఈ నెలలో వివాహాలు మొదలైన శుభకార్యాలు చేయడం మంచిదని ఉపదేశించబడింది. కాని చాలామంది ముస్లిములు ఈ ముహర్రమ్ నెలని అశుభం కల నెలని అంటారు. అందువల్ల ఈ నెలలో వివాహాలు జరగవు. "దీన్ని గురించి ఇలా ఎవరన్నారు?" అని వారిని అడిగితే వారు "మా పిన్ని చెప్పింది. ఈ నెల అశుభం కలది" అని, మా మామయ్యలన్నారు అని అంటారు.

మనం ముస్లింలం, మన వద్ద ఖుర్ఆన్, హదీసులు ఉన్నాయి. ఎప్పుడైనా మన మధ్య భేదాభిప్రాయాలు తలెత్తితే పరిష్కారం కోసం ఖుర్ఆన్, హదీసులలో వెదకాలి. మన సమస్యలు, భేదాభిప్రాయాలు అన్ని తొలగిపోతాయి. భేదాభిప్రాయాల్ని తొలగించటానికే ఖుర్ఆన్ హదీసులు ఉన్నాయి. మనం "మేము మా తాత ముత్తాతల మార్గాన్నే అవలంబిస్తామని, మేము పీర్ ముర్షద్‌ల పద్ధతులనే ఆచరిస్తామనే మొండిపట్టు వీడాలి. దీనికి బదులు మేము ఖుర్ఆన్, హదీసుల మార్గాన్నే అవలంబిస్తామని అనాలి. ఇదే సరైన రుజుమార్గం. దీనిలోనే ఐకమత్యం ఉంది.

214. మౌలానా ఆజాద్ (రహ్మలై) ఇలా అంటున్నారు : "మోమిన్ కావడానికి కేవలం నోటితో ఉచ్ఛరించి స్వర్గంలో ప్రవేశిద్దాం" అనే ఆశ మాత్రమే చాలదు. దీనికి తోడు ఎదురయ్యే కష్టాలను, పరీక్షలను, ఆపదలను ధైర్యంగా ఎదుర్కోవాలి. మీకన్నా ముందు కూడా విశ్వాసులకు ఇలాంటి కష్టాలు వచ్చాయి. మీకూ వస్తాయి.

215. ఈ ఆయత్‌లో దానధర్మాలు చేయమని ఆదేశించబడింది. ఇంకా దాని గురించి వివరిస్తూ, దానధర్మాలు

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَاجَرُوا وَجَاهَدُوا فِي
سَبِيلِ اللَّهِ أُولَٰئِكَ يَرْجُونَ رَحْمَتَ اللَّهِ ۚ وَاللَّهُ
غَفُورٌ رَّحِيمٌ ﴿218﴾

(218) ఎవరైతే విశ్వసించి, అల్లాహ్ మార్గంలో తమ ఇల్లూ వాకిలీ సహితం విడిచి జిహాద్ చేసేవారో దైవకారుణ్యం ఆశించటానికి వారే అర్హులు. అల్లాహ్ వారి తప్పులను క్షమించి వారిని కరుణిస్తాడు.

يَسْأَلُونَكَ عَنِ الْخَمْرِ وَالْمَيْسِرِ ۖ قُلْ فِيهِمَا
إِثْمٌ كَبِيرٌ وَمَنَافِعُ لِلنَّاسِ وَإِثْمُهُمَا أَكْبَرُ
مِن نَّفْعِهِمَا ۗ وَيَسْأَلُونَكَ مَاذَا يُنفِقُونَ قُلِ
الْعَفْوَ ۗ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمُ الْآيَاتِ لَعَلَّكُمْ
تَتَفَكَّرُونَ ﴿219﴾

(219) మద్యపానము గురించీ, జూదము గురించి ప్రజలు నిన్ను ప్రశ్నిస్తున్నారు. నీవు వారికి ఇలా ఉపదేశించు : "ఈ రెంటిలోనూ కీడు ఉన్నది. వాటిలో ప్రజలకు కొన్ని లాభాలు ఉన్నా, లాభాలకంటే కలిగే కీడే ఎక్కువ." "మేము అల్లాహ్ మార్గంలో ఏమి ఖర్చుచేయాలి?" అని వారు అడుగుతారు. "మీ నిత్యావసరాలకు పోగా మిగిలినది" అని నీవు వారికి చెప్పు. ఇహపరాల చింతన మీలో కలిగేందుకుగాను అల్లాహ్ ఈ విధంగా తన ఆజ్ఞలను విశదీకరి స్తున్నాడు.

అంటే ఇతరులకు ఇవ్వడమే కాదని, ముందు బంధువులకు ఇవ్వాలని, ఒకవేళ బంధువుల్లో బీదవారు, అగత్యపరులు ఉంటే వారికి ముందు ఇవ్వాలని బోధించబడింది.

216. యుద్ధం చేయటం మంచి పని కాదు. కాని ఎప్పుడు దుర్మార్గులు శక్తిమంతులై మానవులపై అత్యాచారాలు మొదలెడ్తారో, ఇంకా సత్య సందేశ ప్రచారానికి అవరోధం కలిగిస్తారో ఇలాంటి పరిస్థితుల్లో దుర్మార్గుల్ని ఓడించడానికి, వాళ్ళను బలహీనులు చేయటానికి యుద్ధం చేయడం అనివార్యం అవుతుంది. మరియు ఇది గొప్ప పుణ్యకార్యం. దీన్నే 'జిహాద్' అంటారు. ఖుర్ఆన్ యుద్ధం గురించి ఆదేశించలేదు. ఎందుకంటే ఖుర్ఆన్ శాంతి వైపు పిలిచే దైవ గ్రంథం. కాని దానిపై దాడి జరిగితే ఏనాడూ వెన్ను చూపలేదు.

217. నిషిద్ధ (పవిత్ర) మాసాలలో అసలు దాడికి దిగరాదు. ఒకవేళ అవిశ్వాసులు దాడిచేస్తే దానికి జవాబుగా దాడి చేయవచ్చు. మౌలానా ఆజాద్ ఇలా అంటున్నారు : మత ధర్మం, నమ్మకాల విషయాలలో ఏ విధమైన బలవంతం కాని, దౌర్జన్యం గానీ మంచిది కాదు. ధర్మం అనేది మనసు యొక్క నమ్మకం నుండి ఉద్భవిస్తుంది. అయితే మనసును ధర్మం వైపు మళ్ళించడానికి ఆధారాలు, నిదర్శనాలు, వివేకం తప్పనిసరి. మక్కా ఖురైషీల ఫిత్నా (పీడన) ఏమిటంటే వాళ్ళు బలవంతంగా మతం గురించి నిర్ణయం తీసుకునేవారు. ముస్లిములపై ఇలా అత్యాచారాలు చేస్తే వాళ్ళు ఇస్లాం మతాన్ని విడిచి అవిశ్వాస మార్గాన్ని అవలంబిస్తారని భ్రమపడేవారు. కాని ఇది సరైన పద్ధతి కాదు. కొందరు ఇస్లాం బలవంతంగా, కరవాలం ద్వారా వ్యాప్తి చెందింది అని అంటారు. వారి ఈ అభిప్రాయం సరైనది కాదు. ఇస్లామ్ ప్రేమ మరియు వివేకం వల్ల వ్యాప్తి చెందింది. ఇస్లాం ముస్లిముల సద్గుణాల వల్ల, ఇస్లాం ఆధారాల, ప్రబల నిదర్శనాల ద్వారా వ్యాపించింది. కాని షిర్క్ మరియు కుఫ్ర్‌ల వద్ద ఎటువంటి ఆధారాలు లేవు. వెనుకటి ఆయత్‌లలో జిహాద్ గురించి వివరించబడింది. జిహాద్ వల్ల సత్యధర్మానికి సహాయం, కుఫ్ర్‌ను బలహీనపర్చటం అని వివరించబడింది. ఈ ఆయత్‌లలో ముస్లిములు తమ అంతర్గత వ్యవహారాలు బలపరచుకోవాలని అంటే ముస్లిములు సద్వర్తనులుగా,

| | |
|---|---|
| (220) అనాథలను గురించి వారు నిన్ను అడుగుతున్నారు. నీవు వారికి ఇలా బోధించు : "ఏవిధంగా వ్యవహరిస్తే వారికి మేలు కలుగుతుందో, ఆ విధంగా వ్యవహరించటం ఉత్తమం. ఒకవేళ మీరూ వారూ కలసివుంటూ, ఉభయుల ఖర్చులను ఉమ్మడిగా భరిస్తే, అందులో అభ్యంతరం లేదు. వారు మీకు సోదరతుల్యులే కదా. కీడు చేసే వారెవరో, మేలు చేసేవారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు. అల్లాహ్ కోరితే, ఈ విషయంలో మీతో కఠినంగా వ్యవహరించి ఉండేవాడు. ఆయన సర్వాధికారియే కాదు, వివేక వంతుడు కూడా. | فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَيَسْـَٔلُوْنَكَ عَنِ الْيَتٰمٰى ؕ قُلْ اِصْلَاحٌ لَّهُمْ خَيْرٌ ؕ وَاِنْ تُخَالِطُوْهُمْ فَاِخْوَانُكُمْ ؕ وَاللّٰهُ يَعْلَمُ الْمُفْسِدَ مِنَ الْمُصْلِحِ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ لَاَعْنَتَكُمْ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿220﴾ |

సద్గుణవంతులుగా మారాలని వివరించబడింది. ఉదాహరణకి జూదం మరియు మద్యానికి దూరంగా ఉండాలని ప్రస్తావించబడింది. ఉమర్ ఫారూఖ్ సమేతంగా అన్సారుల ఒక జమాఅత్ రసూలుల్లాహ్ (స) వద్దకు వచ్చింది. వారు జూదం మరియు మద్యం గురించి ప్రశ్నించారు. అప్పుడు అల్లాహ్‌తఆలా ఈ ఆయత్‌లు అవతరింపజేసాడు. మద్యనిషేధాన్ని గురించి ఈ ఆయత్ అవతరించినపుడు ఉమర్ (ర) ఇలా అన్నారు : ఆ వెంటనే సూరె బఖరాలోని ఆయత్ అవతరించింది (బఖర : 219). ఉమర్ (ర) గారిని పిలిపించి వారికి ఈ ఆయత్ చదివి వినిపించబడింది. కాని మళ్ళీ ఉమర్ (రజి) దుఆ చేసారు. ఆ వెంటనే సూరె నిసా ఆయత్ అవతరించింది. (నిసా : 43)

ఉమర్ (ర) గారిని మళ్ళీ పిలిపించారు, వారికి ఈ ఆయత్ చదివి వినిపించబడింది. కాని మళ్ళీ ఉమర్ (ర) దుఆ చేసారు. ఆ వెంటనే (మాయిదా 90,91 ఆయత్‌లు) అవతరించాయి.

షైతాన్ జూదం మరియు మద్యం ద్వారా మీ మధ్య శత్రుత్వాన్ని సృష్టించడానికి, మిమ్మల్ని అల్లాహ్ ధ్యానం నుండి దూరం చేయాలని ప్రయత్నిస్తున్నాడు. మరల ఉమర్ (ర)ని పిలిపించి ఈ ఆయత్ వినిపించబడింది. అప్పుడు ఉమర్ (ర) ఇన్‌తహైనా, ఇన్‌తహైనా అని అనసాగారు. (అంటే మేము వీటిని త్యజించాము). (ముస్నద్ అహ్మద్, అబూదావూద్, తిర్మిజి, నసాయి). మొదట జూదం మరియు మద్యపానం గురించి వాటిలో లాభానికి బదులు నష్టం అధికంగా ఉందనే ఆయత్ అవతరించబడింది. ఎందుకంటే ముందు ముస్లిములను మానసికంగా మద్య నిషేధానికి సన్నద్ధం చేయాలి. ఆ తరువాత మద్యం, జూదం మరియు అలాంటి కోవకు చెందిన పదార్థాలన్నిటినీ నిషేధించటం జరిగింది. మౌలానా అబ్దుల్ మాజిద్ దర్యాబాదీ ఇలా అన్నారు : "మద్యం మరియు జూదం ఆంగ్లేయులకు ఆమోదయోగ్యమైనదే గాక, వారి సంస్కృతిలో ఒక భాగంగా పరిగణించబడుతుంది. ఇదేవిధంగా పూర్వం అరబ్‌లో కూడా మద్యం వారి సంస్కృతిలో అది ఒక భాగంగా ఉండేది. జూదం మరియు మద్యం సర్వసామాన్యంగా ఉండేవి. గౌరవ దృష్టితో చూడబడేవి. ఈజిప్టు మరియు రోము సంస్కృతులలో కూడా ఇదేవిధంగా ఉండేది. ఇస్లామ్ వచ్చి మద్యం మరియు జూదాన్ని నిషేధించింది. ముస్లిములందరూ వాటిని త్యజించారు. మద్యం నేరాలన్నింటికీ మూలం. అంటే నేరాలన్నింటికీ చెడులన్నింటికీ మద్యమే కారణం. దాన్ని సేవించిన తరువాత మనిషి ఎలాంటి నేరమైనా చేస్తాడు. నసాయిలోని ఒక ఉల్లేఖనంలో ఉస్మాన్ (రజి) ఇలా అన్నారు : మద్యానికి దూరంగా ఉండండి. ఎందుకంటే అది నేరాలన్నింటికీ మూలం.

(221) ముష్రిక్కు మహిళలు విశ్వసించనంతవరకు మీరు వారిని వివాహమాడరాదు. ముష్రిక్కు స్త్రీ మీకు ఎంత నచ్చినా, ఆమె కంటే విశ్వాసురాలైన ఒక బానిస స్త్రీ ఎంతో మేలు. (ఇదే విధంగా) ముష్రిక్ పురుషులు విశ్వాసులు కానంతవరకు మీరు మీ మహిళలను వారికిచ్చి వివాహం చెయ్యకూడదు. ముష్రిక్ కులీనుడు మీకు ఎంత నచ్చినా, అతడికంటె విశ్వాసి అయిన ఒక బానిస ఎంతో మేలు. ఈ ముష్రిక్‌లు మిమ్మల్ని నరకం వైపునకు ఆహ్వానిస్తారు. కాని అల్లాహ్ తన అనుజ్ఞతో మిమ్మల్ని స్వర్గం వైపునకూ, క్షమాభిక్ష వైపునకూ రమ్మని పిలుస్తాడు. హితబోధను స్వీకరిస్తారని ప్రజలకు అల్లాహ్ తన ఆజ్ఞలను స్పష్టంగా తెలుపుతాడు.

(222) రుతుస్రావాన్ని గురించి వారు నిన్ను అడుగుతున్నారు. నీవు వారికి ఇలా తెలుపు : "అదొక అపరిశుద్ధావస్థ. కనుక రుతుకాలంలో భార్యలకు దూరంగా ఉండండి. వారు పరిశుద్ధులు కానంత వరకు వారివద్దకు పోకండి. వారు పరిశుద్ధులు అయిన తరువాత, అల్లాహ్ ఆదేశించిన విధంగా మీరు వారి వద్దకు పోవచ్చు. చెడుకు దూరంగా ఉండేవారిని, పరిశుద్ధతను పాటించేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు.

(223) మీ స్త్రీలు మీ యొక్క పొలం వంటివారు. మీ పొలాలలో మీరు కోరినవిధంగా పోవటానికి మీకు అధికారం ఉంది. మీరు మీ భవిష్యత్తును గురించి తగు జాగ్రత్త వహించండి. అల్లాహ్ ఆగ్రహానికి దూరంగా ఉండండి. ఒకరోజున ఆయనను కలుసుకోవలసి వుందని తెలుసుకోండి. ప్రవక్తా! నీ ఉపదేశాలను స్వీకరించిన వారికి శుభవార్త వినిపించు.

وَلَا تَنْكِحُوا الْمُشْرِكٰتِ حَتّٰى يُؤْمِنَّ ؕ وَلَاَمَةٌ
مُّؤْمِنَةٌ خَيْرٌ مِّنْ مُّشْرِكَةٍ وَّلَوْ اَعْجَبَتْكُمْ ۚ وَلَا
تُنْكِحُوا الْمُشْرِكِيْنَ حَتّٰى يُؤْمِنُوْا ؕ وَلَعَبْدٌ
مُّؤْمِنٌ خَيْرٌ مِّنْ مُّشْرِكٍ وَّلَوْ اَعْجَبَكُمْ ؕ اُولٰٓئِكَ
يَدْعُوْنَ اِلَى النَّارِ ۖۚ وَاللّٰهُ يَدْعُوْٓا اِلَى الْجَنَّةِ
وَالْمَغْفِرَةِ بِاِذْنِهٖ ۚ وَيُبَيِّنُ اٰيٰتِهٖ لِلنَّاسِ
لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ۧ ﴿221﴾ ع 27 5 11

وَيَسْـَٔلُوْنَكَ عَنِ الْمَحِيْضِ ؕ قُلْ هُوَ اَذًى ۙ
فَاعْتَزِلُوا النِّسَآءَ فِي الْمَحِيْضِ ۙ وَلَا تَقْرَبُوْهُنَّ
حَتّٰى يَطْهُرْنَ ۚ فَاِذَا تَطَهَّرْنَ فَاْتُوْهُنَّ مِنْ حَيْثُ
اَمَرَكُمُ اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ التَّوَّابِيْنَ وَيُحِبُّ
الْمُتَطَهِّرِيْنَ ﴿222﴾

نِسَآؤُكُمْ حَرْثٌ لَّكُمْ ۪ فَاْتُوْا حَرْثَكُمْ اَنّٰى
شِئْتُمْ ۫ وَقَدِّمُوْا لِاَنْفُسِكُمْ ؕ وَاتَّقُوا اللّٰهَ
وَاعْلَمُوْٓا اَنَّكُمْ مُّلٰقُوْهُ ؕ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ﴿223﴾

| | |
|---|---|
| (224) సత్కార్యాలకూ, భయభక్తులకూ, ప్రజల సంక్షేమానికి దూరంగా ఉండే ఉద్దేశ్యంతో మీరు చేసే ప్రమాణాలకు అల్లాహ్ నామాన్ని ఉపయోగించకండి. అల్లాహ్ మీ మాటలన్నింటినీ వింటున్నాడు. ఆయనకు అంతా తెలుసు. | وَلَا تَجْعَلُوا اللّٰهَ عُرْضَةً لِّاَيْمَانِكُمْ اَنْ تَبَرُّوْا وَتَتَّقُوْا وَتُصْلِحُوْا بَيْنَ النَّاسِ ۭ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿224﴾ |
| (225) అనాలోచితంగా మీరు చేసే వ్యర్థ ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని హృదయపూర్వకంగా మీరు చేసే ప్రమాణాలను గురించి ఆయన తప్పకుండా ప్రశ్నిస్తాడు. అల్లాహ్ మన్నించేవాడు, సహనశీలుడూను. | لَا يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيْٓ اَيْمَانِكُمْ وَلٰكِنْ يُّؤَاخِذُكُمْ بِمَا كَسَبَتْ قُلُوْبُكُمْ ۭ وَاللّٰهُ غَفُوْرٌ حَلِيْمٌ ﴿225﴾ |
| (226) ఎవరు తమ భార్యలను కలవకూడదని ప్రమాణం చేసుకుంటారో, వారికి నాలుగు నెలల వ్యవధి కలదు. కాని వారు తమ దాంపత్య జీవితాన్ని మళ్ళీ ప్రారంభిస్తే అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను. | لِلَّذِيْنَ يُؤْلُوْنَ مِنْ نِّسَاۗىِٕهِمْ تَرَبُّصُ اَرْبَعَةِ اَشْهُرٍ ۚ فَاِنْ فَاۗءُوْ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿226﴾ |

పూర్వం ఒక భక్తుడు ఉండేవాడు. ఒక వేశ్య స్త్రీ అతన్ని పిలిచి, ఇలా అన్నది : "మీరు సాక్ష్యం ఇవ్వాలి, మా ఇంటికి రండి" ఆ వ్యక్తి ఆమె ఇంట్లో ప్రవేశించిన వెంటనే తలుపులు మూసివేసింది. ఇంకా ఆమె ఇలా అంది, "సాక్ష్యం ఇవ్వడానికి కాదు, వ్యభిచరించడానికి పిలువబడ్డావు." అతను 'నేను అలా చేయను' అని అన్నాడు. అప్పుడు ఆమె "ఈ బానిసనైనా హత్య చేయి" అని చెప్పింది. దానికీ అతను అంగీకరించలేదు. మళ్ళీ ఆ స్త్రీ ఇలా అంది, "కనీసం మద్యం అయినా సేవించు లేదా నిన్ను వదలను." ఆ భక్తుడు గత్యంతరంలేక మద్యం సేవించాడు. బాగా మద్యం సేవించిన తరువాత ఆ స్త్రీతో వ్యభిచరించాడు. ఇంకా ఆ బానిసను కూడా హత్య చేసాడు. ఈ విధంగా మద్యం సేవించిన తరువాత ఒక వ్యక్తి వ్యభిచారానికి, హత్యకూ పాల్పడతాడు. అందువల్ల మద్యం నేరాలన్నింటికీ మూలం. అందువల్ల ముస్లిములు మద్యానికి దూరంగా ఉండాలి.

హ్రజత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అన్నారు : ఈ ఆయత్‌లు అంటే (నిసా : 10, అన్ ఆమ్ : 153) అవతరించినపుడు ఎవరి ఇంట్లో అనాధలు ఉన్నారో ఆ సహాబీలు అందరూ తమ భోజనాలను వారి నుండి వేరు చేసేసారు. అనాధలకు వేరుగా ఆహారం పెట్టేవారు. మిగిలితే దాన్ని పాపభీతితో తీసుకునేవారు కాదు. ఈ విషయాన్ని గురించి వాళ్ళు చాలా ఆందోళనలో పడ్డారు. అప్పుడు సహాబాలు దీన్ని గురించి రసూలుల్లాహ్(స)ను ప్రశ్నించారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది.

కలసి తిన్నాగాని, వేరుగా తిన్నాగాని కావలసింది అనాధలకు మంచి జరగడమే. అనాధ పట్ల అతని ఆస్తి పట్ల మంచి ఉద్దేశమే ఉంటే అతని ఆహారం అతని ధనం మీ ఆహారం, ధనంతో కలిసినా ఏం అభ్యంతరం లేదు. అతను కూడా మీ సోదరుడే. ఎవరు మంచివారో, ఎవరు చెడ్డవారో అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَاِنْ عَزَمُوا الطَّلَاقَ فَاِنَّ اللّٰهَ سَمِيْعٌ
عَلِيْمٌ ﴿227﴾
وَالْمُطَلَّقٰتُ يَتَرَبَّصْنَ بِاَنْفُسِهِنَّ ثَلٰثَةَ قُرُوْٓءٍ ؕ
وَلَا يَحِلُّ لَهُنَّ اَنْ يَّكْتُمْنَ مَا خَلَقَ اللّٰهُ فِيْٓ
اَرْحَامِهِنَّ اِنْ كُنَّ يُؤْمِنَّ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ؕ
وَبُعُوْلَتُهُنَّ اَحَقُّ بِرَدِّهِنَّ فِيْ ذٰلِكَ اِنْ اَرَادُوْٓا
اِصْلَاحًا ؕ وَلَهُنَّ مِثْلُ الَّذِيْ عَلَيْهِنَّ
بِالْمَعْرُوْفِ ۪ وَلِلرِّجَالِ عَلَيْهِنَّ دَرَجَةٌ ؕ وَاللّٰهُ
عَزِيْزٌ حَكِيْمٌ ۧ ﴿228﴾ ع 28 7 12

(227) కాని వారు విడాకుల కొరకే నిర్ణయం తీసుకుంటే, అల్లాహ్ అంతా వింటాడు, ఆయనకు అన్నీ తెలుసు.

(228) విడాకులివ్వబడిన మహిళలు మూడు రుతువుల కాలం పూర్తి అయ్యేవరకు విధిగా వేచివుండాలి. వారి గర్భాలలో అల్లాహ్ సృష్టించిన దానిని దాచటం వారికి ధర్మం కాదు. అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ వారు నిజంగానే విశ్వసించే వారే అయితే, ఆ విధంగా చెయ్యటం ఎంతమాత్రం భావ్యం కాదు. వారి భర్తలు దాంపత్య సంబంధాలను సరిదిద్దుకొనుటకు సిద్ధంగా ఉంటే, ఈ నిరీక్షణా కాలంలో వారిని తమ భార్యలుగా తిరిగి స్వీకరించే హక్కు వారికి ఉంది. పురుషులకు స్త్రీలపై ఉన్నటువంటి హక్కులే ధర్మం ప్రకారం స్త్రీలకు కూడా పురుషులపై ఉన్నాయి. కాని పురుషులకు స్త్రీలపై కొంచెం ఆధిక్యం ఉన్నది. అందరిపై అల్లాహ్‌కు ఆధిక్యం ఉన్నది. ఆయన సర్వాధికారి, సర్వజ్ఞాని, వివేచనాపరుడు.

వెనుకటి ఆయత్‌లలో కొన్ని సామాజిక సమస్యలు విశదీకరించబడ్డాయి. వాటి వల్ల ఉమ్మత్ బలహీనపడుతుంది. మద్యం, జూదం వల్ల ఆరోగ్యం చెడుతుంది. ధన నష్టం జరుగుతుంది. నైతిక విలువలు అంతరిస్తాయి. వీటన్నింటికంటే మద్యం, జూదం వల్ల పరస్పరం పోట్లాటలు, జగడాలు ఉత్పన్నమవుతాయి. పరస్పరం శత్రుత్వం ఉద్భవిస్తుంది. అందువల్ల మద్యాన్ని, జూదాన్ని నిషేధించటం జరిగింది. రెండవ విషయం ఏమిటంటే ఒక జాతి బలంగా తయారవాలంటే ఒక కుటుంబం బలంగా ఉండాలి. అల్లాహ్‌తఆలా స్త్రీ పురుషుని వివాహ బంధంలో ధర్మానికి ప్రాముఖ్యత ఇవ్వమని బోధించాడు. ఉదాహరణకు ఒక ముస్లిమ్ ఒక అవిశ్వాస స్త్రీతో వివాహం చేయకూడదు. ఆ స్త్రీ ఎంత అందంగా ఉన్నా లేదా ధనవంతురాలైనా సరే, ఆమెకు బదులు ఒక విశ్వాసురాలైన స్త్రీ అందం లేకపోయినా, పేదదైనా ఆ స్త్రీతో వివాహం చేయాలి. ఎందుకంటే అవిశ్వాస స్త్రీ నరకం వైపు తీసుకువెళ్తుంది. కాని ముస్లిం స్త్రీ స్వర్గం వైపు తీసుకెళ్తుంది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఖులా మరియు తలాఖ్‌ల గురించి ప్రస్తావించబడింది.

**ఇస్లాంలో తలాఖె రజ్‌యీ ఉంది**

ఇమామ్ రాజీ ఇలా అంటున్నారు : ఇస్లాంలో తలాఖె రజ్‌యి ఉంది. దీని అర్థం ఏమిటంటే ఒక వ్యక్తి తన భార్యకు తలాఖ్ ఇచ్చిన తరువాత మరల కలవవచ్చు. ఎందుకంటే ఒక వ్యక్తి తన భార్యతో జీవితం గడిపితే జీవితం సుఖంగా గడిచిపోతుంది. సౌకర్యాలన్నీ చేకూరుతాయి. అతనికి భార్యతో విడిపోయి ఒంటరిగా జీవించే అనుభవం ఉండదు. తలాఖ్ ఇచ్చిన తరువాత ఒంటరితనం వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. అప్పుడతను మళ్ళీ తన

| | |
|---|---|
| (229) విడాకులు రెండుసార్లు ఇవ్వాలి. తరువాత భార్యను సక్రమంగా తమ వద్ద ఉండనివ్వాలి లేదా ఆమెను సహృదయంతో సాగనంపాలి. మీరు వారికి పూర్వం ఇచ్చిన వాటినుండి దేన్నయినా తిరిగి తీసుకోవటం ధర్మసమ్మతం కాదు. అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేమనే భయం దంపతులకు కలిగిన పక్షంలో ఒక మినహాయింపు ఉంది. ఇలాంటి సందర్భంలో దంపతులిద్దరూ అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేరనే భయం మీకు కలిగితే, స్త్రీ తన భర్తకు ఏదైనా పరిహారం ఇచ్చి వేరు కావటానికి వారిద్దరూ అంగీకరిస్తే, అందులో ఏమాత్రం దోషం లేదు. ఇవి అల్లాహ్ విధించిన హద్దులు. వీటిని అతిక్రమించకండి. అల్లాహ్ విధించిన హద్దులను అతిక్రమించే వారే దుర్మార్గులు. | اَلطَّلَاقُ مَرَّتٰنِ ۪ فَاِمۡسَاكٌ ۢ بِمَعۡرُوۡفٍ اَوۡ تَسۡرِيۡحٌ ۢ بِاِحۡسَانٍ ؕ وَلَا يَحِلُّ لَـكُمۡ اَنۡ تَاۡخُذُوۡا مِمَّآ اٰتَيۡتُمُوۡهُنَّ شَيۡـئًا اِلَّاۤ اَنۡ يَّخَافَآ اَلَّا يُقِيۡمَا حُدُوۡدَ اللّٰهِ ؕ فَاِنۡ خِفۡتُمۡ اَلَّا يُقِيۡمَا حُدُوۡدَ اللّٰهِ ۙ فَلَا جُنَاحَ عَلَيۡهِمَا فِيۡمَا افۡتَدَتۡ بِهٖ ؕ تِلۡكَ حُدُوۡدُ اللّٰهِ فَلَا تَعۡتَدُوۡهَا ۚ وَمَنۡ يَّتَعَدَّ حُدُوۡدَ اللّٰهِ فَاُولٰٓـئِكَ هُمُ الظّٰلِمُوۡنَ ﴿229﴾ |
| (230) రెండుసార్లు విడాకులిచ్చిన పిదప భర్త భార్యకు మూడవసారి విడాకులిస్తే, ఇక ఆ స్త్రీ అతనికి హలాల్ (ధర్మసమ్మతం) కాదు. ఆమె వివాహం వేరే పురుషునితో జరిగి, అతడు ఆమెకు విడాకులిస్తే అప్పుడు మొదటి భర్త, ఈ స్త్రీ ఉభయులూ తాము అల్లాహ్ హద్దులకు లోబడి ఉండగలమని భావిస్తే, వారు పునర్వివాహం చేసుకోవటంలో దోషం లేదు. ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు. జ్ఞానంగల వారికి మార్గదర్శకంగా ఉండటానికి వాటిని ఆయన విశదపరుస్తున్నాడు. | فَاِنۡ طَلَّقَهَا فَلَا تَحِلُّ لَهٗ مِنۡۢ بَعۡدُ حَتّٰى تَنۡكِحَ زَوۡجًا غَيۡرَهٗ ؕ فَاِنۡ طَلَّقَهَا فَلَا جُنَاحَ عَلَيۡهِمَاۤ اَنۡ يَّتَرَاجَعَآ اِنۡ ظَنَّآ اَنۡ يُّقِيۡمَا حُدُوۡدَ اللّٰهِ ؕ وَتِلۡكَ حُدُوۡدُ اللّٰهِ يُبَيِّنُهَا لِقَوۡمٍ يَّعۡلَمُوۡنَ ﴿230﴾ |

భార్యతో కలుద్దామని అనుకుంటాడు. మానవుడు తొందరపాటు వల్ల తలాఖ్ ఇస్తాడని అల్లాహ్‌కు తెలుసు. అందుకే తలాఖె రజ్‌యి అనే ఈ అవకాశం ఏర్పాటు చేస్తాడు.

ఒక వ్యక్తి కోపంలో ఉద్రేకంలో తొందరపాటువల్ల ఒకే సమయంలో మూడుసార్లు తలాఖ్ ఇస్తే అది ఒకటిగానే పరిగణించబడుతుంది. దాని తరువాత భార్య భర్తతో కలవగలదు. భార్య అతనికై నిషిద్ధమవదు. కొందరు ఒకే సమయంలో మూడుసార్లు ఇచ్చిన తలాఖ్‌లు మూడుగా పరిగణించబడతాయి అని అంటారు. కాని వారి ఈ మాట

సరైనది కాదు. ఎందుకంటే అది ఖుర్ఆన్ మరియు హదీస్‌లకు వ్యతిరేకంగా ఉంది. ఇమామ్ రాజీ ఇలా అంటున్నారు – మొదటి నెలలో తలాఖె రజ్యి అవుతుంది. భర్తకు భార్య లేని లోటు తెలుస్తుంది. అతడు వెంటనే తన భార్యను కలుసుకుంటాడు. ఎంత కఠిన హృదయుడైనా ఒక నెల ఓర్పు వహించగలడు. రెండు నెలలు భరించలేడు. రెండవ నెల తన భార్యతో కలుస్తాడు. ఈ విషయం కూడా అల్లాహ్‌కు బాగా తెలుసు. అందువల్ల రెండవ తలాఖె రజ్యీ ఏర్పాటు చేసాడు. అంటే భర్త తన భార్యతో కలవగలడు. పూర్తి రెండు నెలలు గడిచిన తరువాత భర్త మూడవ తలాఖ్ ఇస్తే దాని తరువాత భర్త భార్యతో మళ్ళీ కలువలేడు. అతని భార్య అతని కొరకు నిషిద్ధమైపోయింది.

**రసూలుల్లాహ్ (స) కాలంలో తలాఖ్ (విడాకులు)**

ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : తలాఖ్ రసూలుల్లాహ్ కాలంలోనూ, అబూబకర్ కాలంలోనూ, ఉమర్ కాలంలోనూ రెండు సంవత్సరాల వరకు కూడా ఎవరైనా వ్యక్తి ఒకేసారి మూడు తలాఖ్‌లు ఇస్తే దానిని ఒకే తలాఖుగా పరిగణించేవారు.

దీన్ని గురించి ఉమర్ (ర) ఇలా అన్నారు, ఏ విషయంలోనైతే ప్రజలకు సౌకర్యం లభించిందో అందులో వారు తొందరపడుతున్నారు. ఒకవేళ మనం వారిపై దాన్ని విధించి ఉంటే ఎంత బాగుండు? ఆ తరువాత దాన్ని ప్రజలపై విధించారు. (సహీహ్ ముస్లిం – హ.నెం.2689)

**వ్యాఖ్యానం :**

ఉమర్ (ర) గారు ప్రత్యేక పరిస్థితుల్లో దీన్ని నియమించారు. చరిత్రలో ఒక కాలం ఎలా ఉండేదంటే ఇరాఖ్ మరియు సిరియా నుండి పట్టుబడ్డ స్త్రీ ఖైదీల సంఖ్య అధికంగా ఉండేది. ఈ స్త్రీలు చాలా అందంగా ఉండేవారు. అరబ్‌కు చెందిన మగవారు వారి వ్యామోహంలో పడి తమ భార్యలకు ఒకేసారి మూడు తలాఖ్‌లు ఇవ్వడం మొదలుపెట్టారు. వీరే కాదు, అరబ్‌కు చెందిన స్త్రీలు కూడా చాలా అందంగా ఉండేవారు. అయితే వారిని వివాహం చేసుకోవాలంటే ఒక షరతు ఉండేది. అదేమిటంటే తమ భార్యలకు మూడు తలాఖ్‌లు ఇచ్చివేయాలి. ఇలా చేయడం వల్ల దాంపత్యంలో తాము తప్ప ఇతరులెవ్వరూ ఉండరని నమ్మేవారు. అయితే ఈ స్త్రీలకు సమస్యల దూరదృష్టి ఉండేది కాదు. వారు ఇష్టపడి వివాహం చేసుకొనేవారు. అయితే వారికి ఆ వ్యక్తి తలాఖ్ నుండి రుజూ చేసుకుంటాడని మాత్రం తెలిసి ఉండేది కాదు. ఆ వ్యక్తి తన భార్యల నుండి రుజు చేసుకుంటే తగాదాలు కలహాలు ఏర్పడేవి. పరస్పరం శత్రుత్వం పెరిగి జీవితం అంతా అశాంతిగా దుర్భరంగా ఉండేది. అరబ్బులు తమ పాత భార్యలను వదిలే స్థితిలో కూడా ఉండేవారు కారు. వాళ్ళు కొన్ని నెలల తరువాత రక్షణ నిమిత్తం భార్యలను తిరిగి ఇంటికి తెచ్చుకునేవారు. ఉమర్ (ర) పరిస్థితులను చక్కదిద్దడానికి ఎవరైనా ఒకేసారి మూడు తలాఖ్‌లు ఇస్తే దాన్ని మూడు తలాఖ్‌లుగా పరిగణించేవారు. దానివల్ల అరబ్బులు తమ భార్యలకు తలాఖ్ ఇవ్వరని భావించేవారు. ఉమర్ (ర) ప్రత్యేక పరిస్థితుల్లో మగవాళ్ల తిక్క వదలాలని దీన్ని విధించారు. ఖలీఫాకు ప్రత్యేక పరిస్థితుల్లో ప్రత్యేక చట్టాలు, తాత్కాలికంగా విధించే హక్కు ఉండేది. ఖలీఫాల కాలంలో ఇతర విషయాల గురించి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ఉమర్ (ర) గారు ఒకసారి కరువు పరిస్థితి ఏర్పడినప్పుడు దొంగతనానికి పడే శిక్షను కొన్ని రోజుల పాటు ఎత్తివేసారు. ఉమర్ (ర) తన తీర్పును పర్మినెంట్ చట్టంగా చేయలేదు. ఆ తరువాత చాలా విచారించారు కూడా. (కలామె నుబువ్వత్ – 3/95, 96)

ఒక వ్యక్తి స్త్రీకి పరిశుద్ధ కాలంలో తలాఖ్ ఇవ్వాలి. ఇది తలాఖె రజ్యి అవుతుంది. అంటే ఆ వ్యక్తి తన భార్యను కలవాలనుకుంటే కలవగలడు. ఒకవేళ కలిసే ఆలోచన లేకపోతే రెండవ పరిశుద్ధ కాలంలో రెండవ తలాఖ్ ఇవ్వాలి. ఈసారి కూడా వ్యక్తి తన భార్యతో కలవాలనుకుంటే కలవగలడు. కలిసే ఆలోచన లేకపోతే మూడవ

పరిశుద్ధ కాలంలో మూడవ తలాఖ్ ఇవ్వాలి. దాని తరువాత అతడు తన భార్యతో కలవలేదు. ఆమె అతనికి నిషిద్ధమౌతుంది.

సారాంశమేమంటే, ఒక నెలకు ఒక 'తలాఖ్' మాత్రమే అవుతుంది. రెండవ నెలలో రెండవ తలాఖ్, మూడవ నెలలో మూడవ తలాఖ్ అవుతుంది. అలాగాకుండా ఎవరయినా ఒకే రోజో, ఒకే సిట్టింగ్‌లో మూడుసార్లు 'తలాఖ్‌లు' ఇచ్చేసినా నిజానికి అది 'ఒక తలాఖ్'గా భావించబడుతుంది. మిగిలిన రెండూ వీగిపోతాయి.

అజ్ఞాన కాలంలో తలాఖ్ మరియు రుజువర్తనలకు అవధులు ఉండేవి కావు. దీని మూలంగా స్త్రీలు, హింస వేధింపులకు గురిఅయ్యేవారు. ఒకవ్యక్తి అనేకసార్లు తలాఖ్ ఇచ్చేవాడు. ఇంకా అనేకసార్లు (రుజు) స్వీకరించేవాడు. తన వద్ద ఉండనిచ్చేవాడూ కాదు. విడిచిపెట్టేవాడూ కాదు. డోలాయమాన స్థితి ఉండేది. ఒకవేళ మొదటి తలాఖ్‌తోనే విడిపోయే ఆదేశం ఇస్తే సమాజం అనేక సమస్యలకు గురిఅయ్యేది. గమనించవలసిన విషయం ఏమిటంటే అల్లాహ్ "తల్లాఖతాని" అంటే రెండు తలాఖ్‌లు అని అనలేదు. "అత్తలాఖు మర్రతాని" 'తలాఖ్ రెండుసార్లు' అని అన్నాడు. అంటే ఒకే సమయంలో రెండుసార్లు తలాఖ్, తలాఖ్ అని పలికి వాటిని రెండు తలాఖులుగా పరిగణించకూడదని బోధించబడింది. ఒక వ్యక్తి ఒకసారి తలాఖ్ ఇచ్చిన తరువాత తన చర్యపై భవిష్యత్తు గురించి ఆలోచించే, తన తప్పును సరిదిద్దుకునే సమయాన్ని దేవుడు ప్రసాదించాడు. ఈ అవకాశం ఒక సమయంలో ఒకేసారి తలాఖ్ ఇవ్వడంలోనే ఉంది. ముహద్దిసీన్‌లు, ధర్మవేత్తలు దీన్నే సమర్థిస్తున్నారు. మూడవ తలాఖ్ తరువాత ఆమెను స్వీకరించనూ లేదు, నికాహ్ చేసుకోనూలేదు. కాని ఆ స్త్రీ ఇంకో వ్యక్తిని నికాహ్ చేసుకొని ఆ వ్యక్తి ఇష్టపడి ఆమెకు తలాఖ్ ఇస్తే, లేదా చనిపోతే అప్పుడు మొదటి వ్యక్తి ఆమెను వివాహం చేసుకోగలడు. కాని దీనికోసం నేడు మన దేశంలో ఉన్న హలాల పద్ధతి మహా పాపకార్యం. రసూలుల్లాహ్ (స) హలాలా చేసే వానిని, చేయబడేవానిని ఇద్దరినీ శపించారు. (అబూదావూద్ – హ.నెం. 1811). "హలాలా" ద్వారా చేయబడిన నికాహ్, నికాహ్ అవదు, వ్యభిచారం అవుతుంది. ఈ నికాహ్ వల్ల స్త్రీ మొదటి వ్యక్తి కొరకు హలాల్ అవదు, నేడు కొందరు పండితులు, విద్వాంసులు ఈ ఆయత్ ద్వారా శపించబడిన హలాలా పద్ధతిని సమర్థించుకుంటున్నారు. అల్లాహ్ మనల్ని ఈ పాపం నుండి రక్షించుగాక! "అత్తలాఖు మర్రతాని" లో రెండు తలాఖుల వరకు తిరిగి స్వీకరించే హక్కు ఉంటుంది. అయితే ఈ ఆయతులో రుజువు గడువు (ఇద్దత్) లోపు జరగాలని ఆదేశించబడింది. గడువు పూర్తి అయిన తరువాత కాదు.

## ఖులా

అన్ అబీ అబ్బాస్ అన్న ఇమ్‌రఅతన్ సాబిత్ ఇబ్నె ఖైస్ అతదిన్నబియ్య సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఫఖాలత్ యా రసూలల్లాహ్ సాబిత్ ఇబ్నిఖైస్ మా ఆతబ అలైహి ఫీ ఖల్‌ఖిన్ వలా దీనిన్ వలాకిన్నీ అక్‌రహల్ కుఫ్‌ర ఫిల్ ఇస్లామి. ఫఖాల రసూలుల్లాహి అతరుద్దీన అలైహి హదీఖతహు, ఖాలత్ నఅమ్ ఖాల రసూలుల్లాహ్ అఖ్‌బిలిల్ హదీఖత వ తల్లిఖ్‌హా తత్‌లీఖతన్.

అనువాదం : అబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : సాబిత్ బిన్ ఖైస్ భార్య రసూలుల్లాహ్ (స) వద్దకు వచ్చింది. ఆమె ఇలా అన్నది: "సాబిత్ యొక్క గుణగణాల వల్లగాని, లేదా అతని ధర్మం విషయంలో లోపం వల్ల గాని నేను అతనిపై కోపంగా లేను. కాని నేను ఇస్లాంలో ఉండి కుఫ్ర్‌కు ఒడిగట్టలేను." రసూలుల్లాహ్ (స) ఇలా అన్నారు : "అతని తోట అతనికి తిరిగి ఇస్తావా?" దానికి ఆమె 'అవును' అని సమాధానమిచ్చింది. రసూలుల్లాహ్ (స) సాబిత్‌తో ఇలా అన్నారు, "నువ్వు నీ తోట తీసుకో, ఆమెకు తలాఖ్ ఇచ్చేయి." బుఖారిలోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, "వలాకిన్నీ అతీఖహు" (కాని నేను అతనితో ఉండలేను). దీని అర్థం ఏమిటంటే నేను నా భర్త నుండి విడాకులు కోరుకుంటున్నాను. దీనికి కారణం ఆయన గుణగణాలు కాని, ధర్మం విషయం కాని కాదు. ఆయనంటే అసలు నాకు బొత్తిగా ఇష్టం లేదు. అతను నా భర్త కావడం వల్ల నేను సమాజ బాధ్యతలు, విధులు నిర్వర్తించలేనేమో

وَاِذَا طَلَّقۡتُمُ النِّسَآءَ فَبَلَغۡنَ اَجَلَهُنَّ
فَاَمۡسِكُوۡهُنَّ بِمَعۡرُوۡفٍ اَوۡ سَرِّحُوۡهُنَّ
بِمَعۡرُوۡفٍ ۪ وَلَا تُمۡسِكُوۡهُنَّ ضِرَارًا لِّتَعۡتَدُوۡا ۚ
وَمَنۡ يَّفۡعَلۡ ذٰلِكَ فَقَدۡ ظَلَمَ نَفۡسَهٗ ؕ وَلَا
تَتَّخِذُوۡٓا اٰيٰتِ اللّٰهِ هُزُوًا ۫ وَّاذۡكُرُوۡا نِعۡمَتَ اللّٰهِ
عَلَيۡكُمۡ وَمَآ اَنۡزَلَ عَلَيۡكُمۡ مِّنَ الۡكِتٰبِ
وَالۡحِكۡمَةِ يَعِظُكُمۡ بِهٖ ؕ وَاتَّقُوا اللّٰهَ وَاعۡلَمُوۡٓا اَنَّ
اللّٰهَ بِكُلِّ شَىۡءٍ عَلِيۡمٌ ۚ ﴿231﴾ ع 29 2 11

(231) మీరు మీ స్త్రీలకు విడాకులిచ్చినప్పుడు, వారి కొరకు నిర్ణయింపబడిన గడువు (ఇద్దత్) పూర్తవుతుండగా, వారిని సహృదయంతో మీ వద్ద ఉంచుకోవాలి లేదా మంచితనంతో సాగనంపాలి. కేవలం హింసించే ఉద్దేశ్యంతో వారిని మీతో ఉంచు కోవటం అన్యాయం. ఆ విధంగా చేసేవాడు వాస్తవానికి తనకు తానే అన్యాయం చేసుకుం టున్నాడు. అల్లాహ్ వాక్యాలతో చెలగాటం ఆడకండి. అల్లాహ్ మీకు గొప్ప కానుకను ప్రసాదించిన విషయాన్ని మరువకండి. తాను మీపై అవతరిం పజేసిన గ్రంథాన్నీ, దివ్య జ్ఞానాన్నీ గౌరవించండి అని అల్లాహ్ మీకు బోధిస్తున్నాడు. అల్లాహ్‌కు భయపడండి. అంతా ఆయనకు తెలుసు అనే విషయం మీరు తెలుసుకోండి.

وَاِذَا طَلَّقۡتُمُ النِّسَآءَ فَبَلَغۡنَ اَجَلَهُنَّ فَلَا
تَعۡضُلُوۡهُنَّ اَنۡ يَّنۡكِحۡنَ اَزۡوَاجَهُنَّ اِذَا تَرَاضَوۡا
بَيۡنَهُمۡ بِالۡمَعۡرُوۡفِ ؕ ذٰلِكَ يُوۡعَظُ بِهٖ مَنۡ كَانَ
مِنۡكُمۡ يُؤۡمِنُ بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ ؕ ذٰلِكُمۡ
اَزۡكٰى لَـكُمۡ وَاَطۡهَرُ ؕ وَاللّٰهُ يَعۡلَمُ وَاَنۡتُمۡ لَا
تَعۡلَمُوۡنَ ﴿232﴾

(232) మీరు మీ స్త్రీలకు విడాకులిచ్చిన పిదప వారు తమ నిరీక్షణా వ్యవధి (ఇద్దత్)ని పూర్తిచేసి, తమ నిశ్చిత భర్తలను ధర్మసమ్మతంగా పరస్పరం ఇష్టపడి వివాహం చేసుకోదలిస్తే, మీరు వారిని ఆటంకపరచకూడదు. మీరు నిజంగా అల్లాహ్‌ను అంతిమదినాన్ని విశ్వసించినవారే అయితే, అలా ఎంతమాత్రం చెయ్యకూడదని మీకు బోధించ బడుతోంది. మీకోసం సంస్కారవంతమూ పవిత్రమూ అయిన పద్ధతి ఏమిటంటే మీరు దానికి దూరంగా ఉండటమే. అల్లాహ్‌కు అన్నీ తెలుసు, మీకు తెలియదు.

అని, నా వల్ల పొరపాట్లు జరుగుతాయేమో అని, వీటి వల్ల అల్లాహ్ సన్నిధిలో పాపాత్మురాలుగా ఎక్కడ నిలబడవలసి వస్తుందోనని భయపడుతున్నాను. సాబిత్ చూడ్డానికి అందవికారంగా ఉండేవారు. ఆయన భార్య మాత్రం చాలా అందంగా ఉండేది. ఇద్దరి ఈడూ జోడూ సరైనది కాదు. సాబిత్ భార్య ఆయన్ని ఇష్టపడేది కాదు. అందువల్ల "నాకు నా భర్త నుండి విడాకులు కావాలి" అని విన్నవించుకుంది. దీనిపై తన భార్యకు విడాకులు ఇవ్వమని ఇంకా తోటను తిరిగి తీసుకోమని సాబిత్‌ని ఆదేశించారు. షరీఅత్ ఎలాగైతే భర్తకు విడాకులు ఇచ్చే హక్కు ఇచ్చిందో, అలాగే భార్యకు కూడా 'ఖులా' హక్కు ఇచ్చింది. ఒకవేళ భార్యకు భర్తతో సంసారం చేయడం ఇష్టం లేకపోతే కొంత మొత్తాన్ని ఇచ్చి లేదా అతని మహర్ తిరిగి ఇచ్చివేసి ఖులా పొందవచ్చు.

وَالۡوَالِدٰتُ يُرۡضِعۡنَ اَوۡلَادَهُنَّ حَوۡلَيۡنِ كَامِلَيۡنِ
لِمَنۡ اَرَادَ اَنۡ يُّتِمَّ الرَّضَاعَةَ ؕ وَعَلَى الۡمَوۡلُوۡدِ
لَهٗ رِزۡقُهُنَّ وَكِسۡوَتُهُنَّ بِالۡمَعۡرُوۡفِ ؕ لَا تُكَلَّفُ
نَفۡسٌ اِلَّا وُسۡعَهَا ۚ لَا تُضَآرَّ وَالِدَةٌ ۢ بِوَلَدِهَا
وَلَا مَوۡلُوۡدٌ لَّهٗ بِوَلَدِهٖ ۚ وَعَلَى الۡوَارِثِ مِثۡلُ
ذٰلِكَ ۚ فَاِنۡ اَرَادَا فِصَالًا عَنۡ تَرَاضٍ مِّنۡهُمَا
وَتَشَاوُرٍ فَلَا جُنَاحَ عَلَيۡهِمَا ؕ وَاِنۡ اَرَدۡتُّمۡ اَنۡ
تَسۡتَرۡضِعُوۡۤا اَوۡلَادَكُمۡ فَلَا جُنَاحَ عَلَيۡكُمۡ اِذَا
سَلَّمۡتُمۡ مَّآ اٰتَيۡتُمۡ بِالۡمَعۡرُوۡفِ ؕ وَاتَّقُوا اللّٰهَ
وَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ بِمَا تَعۡمَلُوۡنَ بَصِيۡرٌ ﴿233﴾

(233) తమ సంతానం యొక్క పాల గడువు పూర్తికావాలని తండ్రులు కోరినపక్షంలో తల్లులు తమ బిడ్డలకు పూర్తిగా రెండు సంవత్సరాలు పాలుపట్టాలి. అప్పుడు ఆమెకు పిల్లల తండ్రి తగువిధంగా భోజన వస్త్రాలను ఇచ్చి పోషించవలసి ఉంటుంది. కాని శక్తికి మించిన భారం ఎవరిమీదా మోపబడదు. (అంటే) బిడ్డను కన్న కారణంగా తల్లిమీద ఎక్కువ భారం మోపటం భావ్యం కాదు. బిడ్డకు తండ్రి కనుక తండ్రిని ఇరకాటంలో పెట్టటం కూడ సమంజసం కాదు. పాలిచ్చే తల్లిని పోషించే బాధ్యత తండ్రిపై ఉన్నవిధంగానే తండ్రి వారసులపై కూడా ఉంటుంది. కాని ఇరుపక్షాలవారు సంప్రదించుకుని పరస్పర అంగీకారంతో బిడ్డచే పాలు విడిపిస్తే అందులో దోషం లేదు. ఇంకా మీరు మీ సంతానానికి వేరే స్త్రీ ద్వారా పాలు ఇప్పించే ఏర్పాటు చెయ్యదలిస్తే, అదీ ఆక్షేపణీయం కాదు. కాని మీరు ఆమెకు ఇవ్వవలసిన దానిని ధర్మసమ్మతంగా చెల్లించాలి. అల్లాహ్‌కు భయపడండి. మీరు చేస్తున్న దంతా అల్లాహ్ దృష్టిలో ఉంది అనే విషయం తెలుసు కోండి.

وَالَّذِيۡنَ يُتَوَفَّوۡنَ مِنۡكُمۡ وَيَذَرُوۡنَ اَزۡوَاجًا
يَّتَرَبَّصۡنَ بِاَنۡفُسِهِنَّ اَرۡبَعَةَ اَشۡهُرٍ وَّعَشۡرًا ۚ فَاِذَا
بَلَغۡنَ اَجَلَهُنَّ فَلَا جُنَاحَ عَلَيۡكُمۡ فِيۡمَا فَعَلۡنَ فِىۡۤ
اَنۡفُسِهِنَّ بِالۡمَعۡرُوۡفِ ؕ وَاللّٰهُ بِمَا تَعۡمَلُوۡنَ
خَبِيۡرٌ ﴿234﴾

(234) మీలో ఎవరైనా మరణించి, వారి భార్యలు సజీవంగా ఉంటే, వారు నాలుగు నెలల పదిరోజుల వరకు తమను తాము నిగ్రహించుకోవాలి. ఈ గడువు (ఇద్దత్) పూర్తి అయిన పిదప, వారు తమ కొరకు ఏది ఉచితమో దానిని యుక్తమైన రీతిలో చేసుకోవటానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారు. దానికి మీరు బాధ్యులు కారు. మీరు చేసే పనులన్నీ అల్లాహ్‌కు తెలుసు.

వెనుకటి ఆయత్‌లలో తలాఖ్ గురించి, ఇంకా భార్యాభర్తలు విడిపోవడం గురించి వివరించబడింది. ఇంకా కుటుంబంలో విభేదాలు, సమస్యల గురించి వివరించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో నమాజ్ గురించి వివరించబడింది. ఎందుకంటే నమాజ్ వ్యక్తి నుండి చెడును దూరం చేస్తుంది. వ్యక్తిలో ఉన్న విద్వేషాన్ని, కోపాన్ని,

وَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْمَا عَرَّضْتُمْ بِهٖ مِنْ خِطْبَةِ
النِّسَآءِ اَوْ اَكْنَنْتُمْ فِيْٓ اَنْفُسِكُمْ ؕ عَلِمَ اللّٰهُ
اَنَّكُمْ سَتَذْكُرُوْنَهُنَّ وَلٰكِنْ لَّا تُوَاعِدُوْهُنَّ
سِرًّا اِلَّآ اَنْ تَقُوْلُوْا قَوْلًا مَّعْرُوْفًا ؕ۬ وَلَا تَعْزِمُوْا
عُقْدَةَ النِّكَاحِ حَتّٰى يَبْلُغَ الْكِتٰبُ اَجَلَهٗ ؕ
وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا فِيْٓ اَنْفُسِكُمْ
فَاحْذَرُوْهُ ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ غَفُوْرٌ حَلِيْمٌ ﴿235﴾ ع 30 4 14

(235) ఈ వితంతువులను వివాహం చేసుకోవాలనే మీ సంకల్పాన్ని మీరు వారి నిరీక్షణాకాలం (ఇద్దత్)లో పరోక్షంగా తెలిపినా లేక దానిని మీ మనస్సులలో గోప్యంగా ఉంచినా అది దోషం కాదు. వారిని గురించిన ఆలోచన సహజంగానే మీకు కలుగుతుందని అల్లాహ్‌కు తెలుసు. కాని రహస్యంగా ఎలాంటి ఒప్పందం చేసుకోరాదు. అయితే మీరేమన్నా మాట్లాడదలిస్తే గౌరవమైన రీతిలో మాట్లాడండి. నిరీక్షణా వ్యవధి (ఇద్దత్) పూర్తి కానంతవరకు వివాహ నిర్ణయం తీసుకోకూడదు. మీ మనస్సులలో ఉన్న విషయం సహితం అల్లాహ్‌కు తెలుసు అని తెలుసుకోండి. కనుక ఆయనకు భయపడండి. ఇంకా ఆయన అత్యంత సహన శీలుడని, మన్నిస్తాడని కూడా తెలుసుకోండి.

لَا جُنَاحَ عَلَيْكُمْ اِنْ طَلَّقْتُمُ النِّسَآءَ مَا لَمْ
تَمَسُّوْهُنَّ اَوْ تَفْرِضُوْا لَهُنَّ فَرِيْضَةً ۖۚ وَّمَتِّعُوْهُنَّ
ۚ عَلَى الْمُوْسِعِ قَدَرُهٗ وَعَلَى الْمُقْتِرِ قَدَرُهٗ ۚ
مَتَاعًا بِالْمَعْرُوْفِ ۚ حَقًّا عَلَى الْمُحْسِنِيْنَ ﴿236﴾

(236) మీరు మీ స్త్రీలను ముట్టుకోకముందే లేక మహర్ (స్త్రీ ధనం) నిర్ణయం కాకపూర్వమే మీరు వారికి విడాకులిస్తే, అది పాపం కాదు. అప్పుడు మీరు వారికి కొంత తప్పకుండా ఇవ్వాలి. ధనవంతుడైన వ్యక్తి తన శక్తికొలదీ, పేదవాడైన మనిషి తన స్థితినిబట్టి ధర్మసమ్మతమైన విధంగా చెల్లించాలి. ఇది సజ్జనులైన వారి విధి.

وَاِنْ طَلَّقْتُمُوْهُنَّ مِنْ قَبْلِ اَنْ تَمَسُّوْهُنَّ وَقَدْ
فَرَضْتُمْ لَهُنَّ فَرِيْضَةً فَنِصْفُ مَا فَرَضْتُمْ اِلَّآ
اَنْ يَّعْفُوْنَ اَوْ يَعْفُوَا الَّذِيْ بِيَدِهٖ عُقْدَةُ
النِّكَاحِ ؕ وَاَنْ تَعْفُوْٓا اَقْرَبُ لِلتَّقْوٰى ؕ وَلَا
تَنْسَوُا الْفَضْلَ بَيْنَكُمْ ؕ اِنَّ اللّٰهَ بِمَا تَعْمَلُوْنَ
بَصِيْرٌ ﴿237﴾

(237) మీరు తాకక ముందే మీ స్త్రీలకు విడాకులిస్తే, ఒకవేళ అప్పటికే వారి మహర్ నిర్ణయింపబడి ఉన్నట్లయితే అప్పుడు సగం మహర్‌ను చెల్లించవలసి ఉంటుంది. కాని స్త్రీ గనక ఉదార బుద్ధితో వ్యవహరించి (మహర్‌ను క్షమించి విడిచిపెట్టి) నట్లయితే లేక నికాహ్ బంధం తన చేతిలో ఉన్న పురుషుడు ఔదార్యంతో (పూర్తి మహర్) చెల్లించినట్లయితే అదీ అభ్యంతరకరం కాదు. మీరు (పురుషులు) ఉదార స్వభావంతో వ్యవహరిస్తే, అది భయభక్తులకు సన్నిహితమైనది. పరస్పర వ్యవహారాలలో ఔదార్యం చూపటం మరువకండి. మీరు చేసే పనులను అల్లాహ్ చూస్తున్నాడు.

| | |
|---|---|
| (238) మీరు మీ నమాజులను సంరక్షించుకోండి. ముఖ్యంగా మధ్యమ నమాజును. అల్లాహ్ సన్నిధానంలో విధేయులై నిలబడండి. | حٰفِظُوْا عَلَى الصَّلَوٰتِ وَالصَّلٰوةِ الْوُسْطٰى ۗ وَقُوْمُوْا لِلّٰهِ قٰنِتِيْنَ ﴿238﴾ |
| (239) పరిస్థితులు ప్రమాదకరంగా ఉంటే, నడుస్తూవున్నా లేక వాహనంపై వున్నా, ఎలా సాధ్యమయితే అలా నమాజు చెయ్యండి. శాంతి భద్రతలు నెలకొన్న తరువాత, అల్లాహ్ మీకు నేర్పిన పద్ధతి ప్రకారం ఆయనను స్మరించండి. ఈ పద్ధతి పూర్వం మీకు తెలియదు. | فَاِنْ خِفْتُمْ فَرِجَالًا اَوْ رُكْبَانًا ۚ فَاِذَآ اَمِنْتُمْ فَاذْكُرُوا اللّٰهَ كَمَا عَلَّمَكُمْ مَّا لَمْ تَكُوْنُوْا تَعْلَمُوْنَ ﴿239﴾ |
| (240) మీలోని వారెవరైనా మరణించి, వారి భార్యలు సజీవంగా వుంటే, వారు తమ భార్యలకు ఒక సంవత్సరం వరకు భరణపు ఖర్చులు ఇవ్వాలనీ వారిని ఇంటి నుండి బహిష్కరించరాదనీ ఒక వీలునామా వ్రాయాలి. కాని వారు తమంతట తామే వెళ్ళిపోయి, తమ విషయంలో ధర్మసమ్మతంగా ఏమి చేసినా దానికి మీరు బాధ్యులు కారు. అల్లాహ్ సర్వాధికారి, సర్వమూ తెలిసినవాడు. | وَالَّذِيْنَ يُتَوَفَّوْنَ مِنْكُمْ وَيَذَرُوْنَ اَزْوَاجًا ۚۖ وَّصِيَّةً لِّاَزْوَاجِهِمْ مَّتَاعًا اِلَى الْحَوْلِ غَيْرَ اِخْرَاجٍ ۚ فَاِنْ خَرَجْنَ فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْ مَا فَعَلْنَ فِيْٓ اَنْفُسِهِنَّ مِنْ مَّعْرُوْفٍ ۗ وَاللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ﴿240﴾ |
| (241) ఇదేవిధంగా విడాకులివ్వబడిన స్త్రీలకు కూడా సముచిత రీతిన ఎంతో కొంత ఇచ్చి సాగనంపాలి. భయభక్తులు కలవారు దీనిని విధిగా పాటించాలి. | وَلِلْمُطَلَّقٰتِ مَتَاعٌۢ بِالْمَعْرُوْفِ ۗ حَقًّا عَلَى الْمُتَّقِيْنَ ﴿241﴾ |
| (242) ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను మీకు స్పష్టంగా తెలుపుతాడు. మీరు అర్థం చేసుకుని ప్రవర్తిస్తారని ఆశించబడుతోంది. | كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿242﴾ ع 31 7 15 |

శత్రుత్వాన్ని నమాజ్ దూరం చేస్తుంది. లేదా వాటిని అదుపులో ఉంచుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మనిషి అశాంతికి దూరం అవుతాడు. నమాజ్ అశాంతిని దూరం చేస్తుంది. రసూలుల్లాహ్ ఎప్పుడు వ్యాకులతకు గురయినా బిలాల్‌తో వుజూకు నీళ్ళు తెమ్మని అంటారు. ఇంకా రసూలుల్లాహ్ వుజూచేసి నమాజ్ చేసేవారు. ఆ వెంటనే ఆయన (స) కష్టం కాని, అశాంతి కాని దూరం అయ్యేది. మనశ్శాంతిని పొందేవారు. అందువల్ల మనం నమాజును తప్పనిసరిగా స్థాపించాలి. దీనివల్ల ప్రపంచంలోనూ, పరలోకంలోనూ కష్టాలు దూరమవుతాయి.

اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ خَرَجُوْا مِنْ دِيَارِهِمْ وَهُمْ اُلُوْفٌ حَذَرَ الْمَوْتِ ۪ فَقَالَ لَهُمُ اللّٰهُ مُوْتُوْا ۟ ثُمَّ اَحْيَاهُمْ ؕ اِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُوْنَ ﴿243﴾

(243) మరణభీతితో తమ ఇళ్ళూవాకిళ్ళను విడిచివెళ్ళినవారి ఉదంతాన్ని గురించి నీవు తలపోశావా? వారు వేల సంఖ్యలో ఉండేవారు. అల్లాహ్ వారితో "చావండి" అని అన్నాడు. మళ్ళీ ఆయన వారిని బ్రతికించాడు. వాస్తవం ఏమిటంటే, అల్లాహ్ మానవులపట్ల అత్యంత అనుగ్రహం కలవాడు. కాని చాలామంది కృతజ్ఞతలు చూపరు.

وَقَاتِلُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ﴿244﴾

(244) ముస్లిములారా! అల్లాహ్ మార్గంలో యుద్ధం చెయ్యండి. అల్లాహ్ అన్నీ వింటాడు, ఆయనకు అంతా తెలుసు అని మీరు బాగా తెలుసుకోండి.

مَنْ ذَا الَّذِيْ يُقْرِضُ اللّٰهَ قَرْضًا حَسَنًا فَيُضٰعِفَهٗ لَهٗٓ اَضْعَافًا كَثِيْرَةً ؕ وَاللّٰهُ يَقْبِضُ وَيَبْصُۜطُ ۪ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿245﴾

(245) అల్లాహ్‌కు మంచి రుణం ఇచ్చేవారు మీలో ఎవరైనా ఉన్నారా? దానిని ఆయన ఎన్నో రెట్లు అధికంచేసి తిరిగి ఇస్తాడు. (ఐశ్వర్యాన్ని) తగ్గించటం, అధికం చెయ్యటం – అంతా అల్లాహ్ చేతులలోనే ఉంది. ఆయన వైపునకే మీరంతా తిరిగి పోవలసివుంది.

اَلَمْ تَرَ اِلَى الْمَلَاِ مِنْۢ بَنِيْٓ اِسْرَآءِيْلَ مِنْۢ بَعْدِ مُوْسٰى ۘ اِذْ قَالُوْا لِنَبِيٍّ لَّهُمُ ابْعَثْ لَنَا مَلِكًا نُّقَاتِلْ فِيْ سَبِيْلِ اللّٰهِ ؕ قَالَ هَلْ عَسَيْتُمْ اِنْ كُتِبَ عَلَيْكُمُ الْقِتَالُ اَلَّا تُقَاتِلُوْا ؕ قَالُوْا وَمَا لَنَآ اَلَّا نُقَاتِلَ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَدْ اُخْرِجْنَا مِنْ دِيَارِنَا وَاَبْنَآئِنَا ؕ فَلَمَّا كُتِبَ عَلَيْهِمُ الْقِتَالُ تَوَلَّوْا اِلَّا قَلِيْلًا مِّنْهُمْ ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ﴿246﴾

(246) మూసా (నిర్యాణం) తరువాత ఇస్రాయీలీయుల నాయకులకు ఎదురైన పరిస్థితులను గురించి నీవు ఆలోచించావా? వారు తమ ప్రవక్తను ఇలా అడిగారు : "మేము అల్లాహ్ మార్గంలో యుద్ధం చెయ్యటానికి నీవు మాకొరకు ఒక రాజును నియమించు." అప్పుడు ప్రవక్త వారిని ఇలా అడిగాడు : "తీరా మిమ్మల్ని యుద్ధం చెయ్యండి అని ఆదేశిస్తే, అప్పుడు మీరు నిరాకరించరుకదా?" వారు ఇలా అన్నారు : "మేము మా ఇళ్ళనుండి గెంటివేయబడ్డాము. మా పిల్లలు మాకు దూరం చెయ్యబడ్డారు. అలాంటప్పుడు మేము అల్లాహ్ మార్గంలో యుద్ధం చెయ్యకుండా ఉండటమనేది ఎలా సాధ్యం?" కాని, యుద్ధం చేయండి అని ఆజ్ఞాపించినపుడు వారిలో కొందరు తప్ప అందరూ వెన్ను చూపారు. ఈ దుర్మార్గులలో ప్రతి ఒక్కడూ అల్లాహ్‌కు తెలుసు.

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اللّٰهَ قَدْ بَعَثَ لَكُمْ طَالُوْتَ مَلِكًا ؕ قَالُوْۤا اَنّٰى يَكُوْنُ لَهُ الْمُلْكُ عَلَيْنَا وَنَحْنُ اَحَقُّ بِالْمُلْكِ مِنْهُ وَلَمْ يُؤْتَ سَعَةً مِّنَ الْمَالِ ؕ قَالَ اِنَّ اللّٰهَ اصْطَفٰىهُ عَلَيْكُمْ وَزَادَهٗ بَسْطَةً فِى الْعِلْمِ وَالْجِسْمِ ؕ وَاللّٰهُ يُؤْتِىْ مُلْكَهٗ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿247﴾

(247) వారి ప్రవక్త వారితో ఇలా అన్నాడు : "మీకు ఏలికగా అల్లాహ్ తాలూత్‌ను నియమించాడు." ఇది విని వారు ఇలా అన్నారు: "మాపై రాజ్యం చేసే హక్కు అతనికెలా సంక్రమిస్తుంది? రాజ్యం చేసే హక్కూ, అర్హతలూ అతనికంటే మాకే ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే, అతడు శ్రీమంతుడు కాదు." దానికి సమాధానంగా ప్రవక్త వారితో ఇలా అన్నాడు : "మీకు బదులుగా అల్లాహ్ అతనినే ఎన్నిక చేశాడు. అల్లాహ్ అతనికి బుద్ధిబలాన్నీ, కండబలాన్నీ సమృద్ధిగా ప్రసాదించాడు. తాను కోరిన వారికి తన రాజ్యం ప్రసాదించే అధికారం అల్లాహ్‌కు ఉంది. అల్లాహ్ అంతా వ్యాపించి ఉన్నాడు, సర్వమూ తెలిసినవాడు."

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اٰيَةَ مُلْكِهٖۤ اَنْ يَّاْتِيَكُمُ التَّابُوْتُ فِيْهِ سَكِيْنَةٌ مِّنْ رَّبِّكُمْ وَبَقِيَّةٌ مِّمَّا تَرَكَ اٰلُ مُوْسٰى وَاٰلُ هٰرُوْنَ تَحْمِلُهُ الْمَلٰٓئِكَةُ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۧ ﴿248﴾ ع 32 6 16

(248) వారి ప్రవక్త వారితో ఇంకా ఈ విధంగా అన్నాడు : "అల్లాహ్ అతనిని మీపై రాజుగా నియమించాడు. అతని ప్రభుత్వ కాలంలో మీ పెట్టె (ఆర్క్) మీకు తిరిగి లభిస్తుంది. మీ ప్రభువు నుండి మీ కొరకు మనశ్శాంతి సామగ్రి అందులో ఉంది. ఇంకా అందులో మూసా కుటుంబం, హారూను కుటుంబం వదలి వెళ్ళిన పవిత్ర అవశేషాలు ఉన్నాయి. దానిని ప్రస్తుతం దూతలు కాపాడు తున్నారు. మీరు విశ్వసించినవారే అయితే, ఇది నిశ్చయంగా మీకొక మహత్తరమైన చిహ్నం."

వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా కుటుంబాన్ని మంచిగా, పటిష్ఠపరచమని బోధించాడు. కుటుంబం సరిగ్గా ఉంటే సమాజం, జాతి సరిగ్గా ఉంటుంది. ఈ ఆయతుల్లో జిహాద్ గురించి ఆజ్ఞాపించబడింది. దీనివల్ల జాతి యొక్క సంస్కృతి విశ్వాసాలు భద్రపరచబడతాయి. ఒక వర్గం సత్యాన్ని సమర్థించనంత వరకు సత్యరక్షణ జరగదు. ఈ విషయంలో అల్లాహ్‌తఆలా గతించిన ముస్లిం జాతుల గురించి ప్రస్తావించాడు. వాళ్ళు చూడ్డానికి కొంతమందే ఉండేవారు. కాని సత్య సమర్థన కోసం నడుంకట్టి నిలబడిపోయారు. సత్య స్థాపన కోసం మిథ్యావాదులతో జిహాద్ చేసారు. అల్లాహ్ దయవల్ల గెలిచారు. సత్యవంతులు జిహాద్ చేయకపోతే వారు గెలిచేవారు కాదు. మూసా (అ) తరువాత కొంతకాలం వరకు బనీ ఇస్రాయీలు రుజుమార్గాన్ని అవలంబించారు. కాని ఆ తరువాత వారిలో మార్గవిహీనతతో పాటు బలహీనతలు ఉత్పన్నమయ్యాయి. ఈ పతన కాలంలో బనీ ఇస్రాయీల్‌లో ప్రవక్తలే వారి నాయకులుగా ఉండేవారు. వీరే ఆజ్ఞలు, తీర్పులూ ఇచ్చేవారు. బనీ ఇస్రాయీల్ ఇతర పెద్ద పెద్ద రాజుల వల్ల

فَلَمَّا فَصَلَ طَالُوتُ بِالْجُنُودِ ۙ قَالَ إِنَّ اللَّهَ
مُبْتَلِيكُمْ بِنَهَرٍ ۚ فَمَنْ شَرِبَ مِنْهُ فَلَيْسَ
مِنِّي ۚ وَمَنْ لَمْ يَطْعَمْهُ فَإِنَّهُ مِنِّي إِلَّا مَنِ
اغْتَرَفَ غُرْفَةً بِيَدِهِ ۚ فَشَرِبُوا مِنْهُ إِلَّا قَلِيلًا
مِنْهُمْ ۚ فَلَمَّا جَاوَزَهُ هُوَ وَالَّذِينَ آمَنُوا مَعَهُ ۙ
قَالُوا لَا طَاقَةَ لَنَا الْيَوْمَ بِجَالُوتَ وَجُنُودِهِ ۚ
قَالَ الَّذِينَ يَظُنُّونَ أَنَّهُمْ مُلَاقُو اللَّهِ ۙ كَمْ مِنْ
فِئَةٍ قَلِيلَةٍ غَلَبَتْ فِئَةً كَثِيرَةً بِإِذْنِ اللَّهِ ۗ وَاللَّهُ
مَعَ الصَّابِرِينَ ﴿249﴾

(249) తరువాత యుద్ధానికి సైన్యంతో బయలు దేరుతూ తాలూత్ ఇలా ప్రకటించాడు : "ఒక నదీ తీరాన అల్లాహ్ మిమ్మల్ని పరీక్షించబోతున్నాడు. దానిలో నీళ్ళు త్రాగేవాడు నా సహచరుడు కాడు. దాని నీళ్ళతో తన దాహం తీర్చుకోనివాడే నా సహచరుడు. కాని చేతితో ఒక గుక్కెడు త్రాగితే ఫర్వాలేదు." అయితే కొందరు తప్ప అందరూ ఆ నదీజలాన్ని కడుపునిండా త్రాగారు. తాలూత్, అతని సహచరులు ఆ నదిని దాటి ముందుకుపోయినప్పుడు వారు తాలూత్‌తో ఇలా అన్నారు : "జాలూత్‌ను, అతని సైన్యాలను ఎదుర్కొనే శక్తి ఈ రోజు మాలో లేదు." కాని ఒక రోజున అల్లాహ్‌ను కలవటం తప్పదు అని విశ్వసించినవారు ఈ విధంగా ప్రకటించారు : "ఒక చిన్న వర్గం ఒక పెద్ద వర్గాన్ని అల్లాహ్ అనుమతితో జయించటం ఎన్నోసార్లు జరిగింది. అల్లాహ్ సహచర్యం, స్థైర్యం కలవారికే లభిస్తుంది."

وَلَمَّا بَرَزُوا لِجَالُوتَ وَجُنُودِهِ قَالُوا رَبَّنَا أَفْرِغْ
عَلَيْنَا صَبْرًا وَثَبِّتْ أَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى
الْقَوْمِ الْكَافِرِينَ ۗ ﴿250﴾

(250) జాలూత్‌తో, అతని సైన్యంతో పోరాడటానికి బయలుదేరుతూ వారు ఇలా ప్రార్థించారు : "మా ప్రభూ! మాకు ధైర్యస్థైర్యాలు ప్రసాదించు. మా కాళ్ళకు నిలకడను చేకూర్చు. అవిశ్వాసులపై మాకు విజయం అనుగ్రహించు."

స్పందించి తమ ప్రవక్త సమూయిల్‌ని తమ కోసం ఒక రాజును నియమించమని, అతని నాయకత్వంలో తాము జిహాద్ చేస్తామని కోరారు. మొదట జాలూత్ గ్రాండేల్ బలవంతునిగా, శక్తిమంతునిగా, సైన్యాధిపతిగా, ఉక్కు మనిషిలా ఉండేవాడు. బాహాటంగా సవాలు చేసేవాడు. ఎవరికీ అతనితో పోటీపడే ధైర్యం ఉండేది కాదు. దావూద్ (అ) గురిచూసి రాయి విసిరారు. అది అతని తలను చీల్చుతూ వెనుక భాగం వరకూ దూసుకువెళ్ళింది. దావూద్ (అ) కూడా అప్పుడు ప్రవక్తా, రాజు కాదు. అతను తాలూత్ సైన్యంలో ఒక సామాన్య సైనికునిగా చేరారు. అతని ద్వారా అల్లాహ్‌తఆలా జాలూత్‌ని అంతం చేసాడు. ఇంకా కొద్దిమంది గల విశ్వాసుల సమూహము ద్వారా అధిక సంఖ్యగల సమూహాన్ని ఓటమి పాలు చేసాడు.

ఆ తరువాత అల్లాహ్‌తఆలా దావూద్ (అ) ను రాజుగా, ప్రవక్తగా చేసాడు. "హిక్మత్" అనే పదానికి కొందరు ప్రవక్త పదవి అని, మరికొందరు పారిశ్రామిక వృత్తి అని, మరికొందరు రణతంత్రమని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే యుద్ధ సమయంలో అదే కీలక పాత్ర వహించింది.

| | |
|---|---|
| (251) చివరకు అల్లాహ్ అనుజ్ఞతో వారు అవిశ్వాసులను ఓడించి పారద్రోలారు. దావూద్ జాలూత్‌ను సంహరించాడు. అల్లాహ్ అతనికి రాజ్యాధికారాన్నీ, బుద్ధికౌశల్యాన్నీ ప్రసాదించాడు. ఇంకా తాను కోరిన విషయాల జ్ఞానాన్ని ఆయన అతనికి ప్రదానం చేశాడు. ఈ విధంగా అల్లాహ్ మానవుల ఒక వర్గాన్ని మరొక వర్గం ద్వారా తొలగించకపోతే, భూలోక వ్యవస్థ ఛిన్నాభిన్నమై ఉండేది. కాని లోకవాసులపై అల్లాహ్ ఎనలేని అనుగ్రహం కలవాడు. | فَهَزَمُوهُمْ بِإِذْنِ اللَّهِ ۙ وَقَتَلَ دَاوُدُ جَالُوتَ وَآتَاهُ اللَّهُ الْمُلْكَ وَالْحِكْمَةَ وَعَلَّمَهُ مِمَّا يَشَاءُ ۗ وَلَوْلَا دَفْعُ اللَّهِ النَّاسَ بَعْضَهُمْ بِبَعْضٍ لَفَسَدَتِ الْأَرْضُ وَلَٰكِنَّ اللَّهَ ذُو فَضْلٍ عَلَى الْعَالَمِينَ ﴿251﴾ |
| (252) ఇవన్నీ అల్లాహ్ వాక్యాలు. వాటిని మేము యథాతథంగా నీకు వినిపిస్తున్నాము. ఓ ముహమ్మద్! నిశ్చయంగా నీవు ఒక సందేశహరుడవు. | تِلْكَ آيَاتُ اللَّهِ نَتْلُوهَا عَلَيْكَ بِالْحَقِّ ۚ وَإِنَّكَ لَمِنَ الْمُرْسَلِينَ ﴿252﴾ |

## చట్టం

చట్టం దుష్టులను, హింసించేవారిని అంతం చేయడానికి ఉపయోగించే ఆయుధం. అల్లాహ్‌తఆలా అత్యాచారాన్ని సహించడు. అల్లాహ్‌తఆలా మానవులపై దయాగుణం కలవాడు. అందువల్ల హింసకు, అత్యాచారానికి గురయిన వారిని, బలహీనుల సహాయం కొరకు ధర్మమూర్తుల్ని ప్రభవింపజేస్తాడు. వీరు అత్యాచారులకు ఎదురుగా నిలబడి వారితో పోరాడి వారిని అంతం చేస్తారు. లేదా అల్లాహ్‌తఆలా తన వద్ద నుండి ఏదైనా శిక్షకు గురిచేసి వారిని అంతం చేస్తాడు. ఉదాహరణకు ఆద్ జాతిపై తీవ్రమైన గాలుల శిక్ష వచ్చింది. గాలుల ద్వారా వారిని నాశనం చేసాడు. ఇంకా ఫిరౌన్ జాతిని సముద్రంలో ముంచివేసాడు.

జాలూత్ వంటి దుర్మార్గుణ్ణి దావూద్ (అ) ద్వారా అంతం చేసాడు. మరియు అబూజహల్, అబూలహబ్‌లను రసూలుల్లాహ్ ద్వారా తుదముట్టించాడు. అల్లాహ్‌తఆలా అల్లకల్లోలాన్ని, పీడనను, అరాచకాన్ని సహించడు.

తప్పకుండా అల్లాహ్‌తఆలా బలహీనులైన ముస్లిములకు సహాయం చేస్తాడు ఇన్షాఅల్లాహ్.